ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

సోమవారం 13 జులై 2026 సంపుటి: 1 సంచిక: 26 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## విజయవాడ ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

**అగ్నికి ఆహుతైన ఏడు ప్రైవేట్ బస్సులు**

**మెకానిక్ షెడ్‌లో మొదలైన మంటలు**

నగరంలోని ఆటోనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మరమ్మతుల కోసం మెకానిక్ షెడ్‌లో నిలిపి ఉంచిన బస్సులకు మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది.

**- విజయవాడ, జులై 12 (సింగిడి)**





శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు

## బాంబు బెదిరింపు

హైదరాబాద్‌కు టేకాఫ్ అయిన ఓ అంతర్జాతీయ విమాన సర్వీస్‌ను గగనతలంలోనే పేల్చేస్తామని ఈ– మెయిల్ సందేశం వచ్చిన సంఘటన శంషాబాద్ విమానాశ్రయంలో ఆదివారం చోటు చేసుకుంది.

**- హైదరాబాద్, జులై 12 (సింగిడి)**

**ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన**

## జానకి అంత్యక్రియలు

**వేలాదిగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికిన అభిమానులు**

ప్రముఖ గాయని, 'గాన కోకిల' ఎస్. జానకి అంతిమ యాత్ర ముగిసింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు కర్ణాటక ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జరిగాయి. మైసూరు జిల్లా హెచ్‌డీ కోటె తాలూకాలోని ఆమె వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రునయనాల మధ్య తుది సంస్కారాలు నిర్వహించారు. జానకమ్మ మనవరాలు అప్సర వైద్యుల తుది కర్మలు జరిపించారు.

**- మైసూరు, జులై 12 (సింగిడి)**



## బీఆర్ఎస్ యాక్షన్.. కాంగ్రెస్ డైరెక్షన్!

**కాంగ్రెస్ సర్కార్‌పై సంజయ్ ఫైర్..**

కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైరయ్యారు. కాంగ్రెస్ డైరెక్షన్.. బీఆర్ఎస్ యాక్షన్ మూవీ.. రక్త కన్నీరు–2 అని ఆయన ఎద్దేవాచేశారు. తెలంగాణ ప్రజలకు రెండు పార్టీల నేతలు రక్తకన్నీరు సినిమా చూపిస్తున్నారని ఫైరయ్యారు. రక్త కన్నీరు నాగభూషణంను మించి నటనలో జీవిస్తున్నారని ఇరు పార్టీల నేతలపై బండి ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ కాళేశ్వరాన్ని కూల్చి రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని నీళ్ల పాల్జేసిందని విరుచుకుపడ్డారు. ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ సర్కార్ కాళేశ్వరాన్ని కోమాలోకి నెట్టిందని విమర్శించారు.

**- హైదరాబాద్, జులై 12 (సింగిడి)**







గల్ఫ్‌దేశాలు

## గడగడ!

### ఇరాన్‌పై అమెరికా దాడులు

**కువైట్..బహ్రెయిన్‌లపై ఇరాన్ ప్రతీకార దాడులు**

*పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. సైప్రస్ జెండాతో హర్మూజ్‌లో అనధికార మార్గంలో ప్రయాణిస్తున్న ఓ నౌకపై తమ సైన్యం కాల్పులు జరిపిందని.. ఈ జలసంధిని మరోసారి మూసివేస్తునట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ దాడి కారణంగా నౌకలోని ఒక సిబ్బంది మృతి చెందినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. ఇరాన్ ఓ తప్పుడు నిర్ణయం తీసుకుందని.. దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని అమెరికా రక్షణ మంత్రి హెగ్సెత్ హెచ్చరించారు. దీంతో టెహ్రాన్‌పై అమెరికా దాడులు కొనసాగించే అవకాశం ఉందని పశ్చిమాసియా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.*

**- టెహ్రాన్, సింగిడి**

### వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి..

**భారతీయుడి గల్లంతు**

ఒమన్ తీరం వద్ద హర్మూజ్ జలసంధిలోవాణిజ్య నౌక జీఎఫ్ఎస్ గెలాక్సీపై ఇరాన్ చేసిన దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. సైప్రస్ జెండాతో వెళ్తున్న ఈ నౌకలో మొత్తం 11 మంది భారతీయులు ఉండగా.. వారిలో 10 మందిని రక్షించారు. ఈ విషయాన్ని భారత దౌత్య కార్యాలయం ధ్రువీకరించింది.

## వియత్నాం... విధి ఆడిన

# ఓ వింతనాటకం

## ఆనందయాత్రను మింగిన అలల మృత్యువు



**గాలివాన బీభత్సం.. బోల్తాపడిన పడవ..**

**ప్రాణాల కోసం ఆర్తనాదాలు.. రాత్రంతా సహాయక చర్యలు..**

**డజన్ల కొద్దీ ప్రాణాలు జలసమాధి.. కన్నీరుమున్నీరైన కుటుంబాలు**

**భద్రతా లోపాలపై దర్యాప్తు.. ప్రపంచాన్ని కలిచివేసిన సముద్ర ప్రమాదం**

*ఒక్క క్షణం... కాలం రాసిన ఒక విషాద అధ్యాయం... సంతోషాన్ని వెతుక్కుంటూ సాగిన ప్రయాణం శోకసంద్రంలో ముగిసింది. కొన్ని కుటుంబాలకు అది చివరి కలయిక... కొన్ని చిన్నారులకు తల్లిదండ్రులతో చివరి జ్ఞాపకం... మరికొన్ని ఇళ్లకు ఎప్పటికీ పూడ్చలేని లోటు. "త్వరలో వస్తాం" అని చెప్పి బయలుదేరిన అడుగులు స్వగృహానికి తిరిగి రాలేకపోయాయి. మాట్లాడిన చివరి ఫోన్‌కాల్ జీవితాంతం చెరగని జ్ఞాపకంగా మిగిలిపోయింది. మనిషి ప్రణాళికలు ఒకవైపు... ప్రకృతి తీర్పు మరోవైపు. ఆ రెండూ ఢీకొంటే మిగిలేది విషాదమేనని వియత్నాం మరోసారి ప్రపంచానికి గుర్తు చేసింది.*

**- స్పెషల్ కరస్పాండెంట్ - సింగిడి**

**విహారయాత్ర కాస్తా విషాదయాత్రగా...**

వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆనందంగా విహారయాత్రకు బయలుదేరిన ప్రయాణికులు కొద్ది నిమిషాల్లోనే ప్రాణాలను కాపాడుకునే పోరాటంలో చిక్కుకున్నారు.

వాతావరణం ఒక్కసారిగా ప్రతికూలంగా మారడంతో బలమైన ఈదురుగాలులు, భారీ వర్షం, ఎగిసిపడిన అలల మధ్య పడవ నియంత్రణ కోల్పోయి బోల్తాపడింది. విహారంగా ప్రారంభమైన ఆ ప్రయాణం విషాదగాథగా మారిపోయింది.

**ప్రాణాల కోసం ఆర్తనాదాలు ....**

ప్రమాదం జరిగిన వెంటనే పడవలో ఉన్న వారంతా ప్రాణభయంతో సహాయం కోసం కేకలు వేశారు. కొందరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరేందుకు ప్రయత్నించగా, మరికొందరు ...మిగతా 2లో

## కరవు సమస్యను జఠిలం చేయొద్దు

**నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు : హరీశ్‌రావు**

**నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం**

**దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్**



*మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదికే ఆధారం అంటున్న ప్రభుత్వం దాని విశ్వాసనీయత ఏపాటిదో తెలుసుకోవాలని హితావు పలికారు. 31 నెలలుగా ముఖ్యమంత్రిగా పని చేసినా రేవంత్ రెడ్డికి ఇంకా విషయం పరిజ్ఞానం పెరగలేదన్నారు.*

మొన్నటి వరకు నిపుణులుగా భావించిన ఇంజనీర్లే నేడు కిలేడి వాళ్లుగా కనిపిస్తున్నారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. రైతుల కోసం నీళ్లు అడిగితే సీఎం తమ రక్తం అడుగుతున్నారని అయినా సరే తమ రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ కటిక నొక్కమంటే విపక్షాల కంఠం నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఉన్న శ్రద్ధ రైతుల పంటల మీద లేదన్నారు. మేడిగడ్డ మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలని విమర్శించారు.

**- హైదరాబాద్, జులై 12 (సింగిడి)**



కిరాతకుడు రాజ్‌కుమార్ ఆచూకీపై

## వీడని సస్పెన్స్!

**రైలెక్కి పారిపోయాడని నిర్ధారించిన పోలీసులు**

**నిందితుడి కోసం 12 ప్రత్యేక బృందాలతో ముమ్మర గాలింపు**

రంగారెడ్డి జిల్లా షాబాద్‌ను ఉలిక్కిపడేలా చేసిన ఆరుగురి వరుస హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. అతను ఆత్మహత్య చేసుకుని ఉంటాడన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ, పక్కా ప్రణాళికతోనే రైలెక్కి పారిపోయాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. నిందితుడిని పట్టుకునేందుకు సుమారు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి, గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఘోర హత్యాకాండకు పాల్పడిన తర్వాత రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి చనిపోతానని చెప్పడంతో అతను ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని మొదట భావించారు. అయితే, నందిగామ సమీపంలో నిందితుడి కారును, మొబైల్ సిగ్నల్‌ను పోలీసులు గుర్తించారు.

**- హైదరాబాద్, జులై 12 (సింగిడి)**

## ఇప్పుడు పార్టీ పేరు మార్చమంటే..ఎలా?


**105 నియోజకవర్గాల్లో జెండా ఎగరేశాం**

టీఆర్ఎస్ పార్టీకి గుర్తింపునివ్వండి: కవిత

ఎన్నికల సంఘానికి కవిత లేఖ

తెలంగాణ రక్షణ సేన పార్టీకి గుర్తింపునివ్వాలని ఆ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈనెల 7వ తేదీన ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు తాజాగా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కవిత రిప్లయ్ ఇచ్చారు. తెలంగాణ రక్షణ సేన ప్రధాన కార్యదర్శి హోదాలో అనిల్ కుమార్ ఆదివారం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌తో ఎన్నికల కమిషనర్‌లకు లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రక్షణ సేన పార్టీ పేరును తమకు కేటాయిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 28న లేఖ ద్వారా సమాచారం ఇచ్చిందని తెలిపారు.

**- హైదరాబాద్, జులై 12 (సింగిడి)**



మీ రక్తదాహం తీర్చుకోండి. కానీ..

## రైతులకు మాత్రం నీళ్లివ్వండి

**ఎన్‌కౌంటర్ల పేరుతో పిట్టల్లా కాల్చారు.. కేటీఆర్**

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్‌కౌంటర్ల పేరుతో తెలంగాణ పిల్లలని కాల్చి చంపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ బిడ్డల రక్తంతో కాంగ్రెస్ చేతులు తడిచాయన్నారు.

**- హైదరాబాద్, జులై 12 (సింగిడి)**



కాళేశ్వరం పునరుద్ధరణలో

## కాంగ్రెస్ విఫలం

**రాంచందర్ రావు**

కాళేశ్వరం మూడు బ్యారేజీల పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు.

**- హైదరాబాద్, జులై 12 (సింగిడి)**



## పవన్‌కు చంద్రబాబు పరామర్శ



ఏపీ సీఎం చంద్రబాబు ముంబయి వెళ్లారు. అక్కడ కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ను ఆయన పరామర్శించారు.

**–ముంబై (సింగిడి)**

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం

Singidi సోమవారం 13 జులై 2026

# ఇప్పుడు పార్టీ పేరు మార్చమంటే ఎలా?

కేంద్ర ఎన్నికల కమిషన్ తమకు తెలంగాణ రక్షణ సేన పార్టీ తమకు కేటాయించడంతో తెలంగాణ వ్యాప్తంగా 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించుకోవడంతో పాటు పార్టీ నిర్మాణ పరమైన ఇతర కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ జూన్ 23న తమకు లేఖ రాస్తూ తెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్‌పై సుమారు వెయ్యి అభ్యంతరాలు వచ్చాయని పేర్కొన్నారని వివరించారు. కానీ ఇంత వరకు ఆ అభ్యంతరాల్లో ఒక్కటి కూడా తమకు పంపలేదని తెలిపారు. అభ్యంతరాలు ఎవరు తెలిపారు?, ఆయా అభ్యంతరాల్లో ఏమి పేర్కొన్నారు?, అనే వివరాలు కూడా ఇవ్వలేదన్నారు. అసలు అభ్యంరాతలనే తమకు పంపకుంటే తాము సమాధానం ఎలా చెప్పగలమని అన్నారు.

**మాకు తీవ్ర నష్టం, అన్యాయం చేసినట్లే..**

తెలంగాణ రాష్ట్ర జనాభా మూడున్నర కోట్లు అని.. వెయ్యి అభ్యంతరాలు వచ్చాయనే సంఖ్యను చూపిస్తూ ఈసీ నిర్ణయం సరికాదన్నారు. అసలు అభ్యంతరాల వెనుక లీగల్ మెరిట్ ఏంటి అనేది పరిశీలించాలి? ఎవరైనా కావాలనే గ్రూపులుగా ఏర్పడి, ప్లాన్ ప్రకారం ఇదంతా చేయించారా? అనేది తమకు అబ్జెక్షన్ కాపీలు ఇస్తేనే తెలుస్తుంది. ఈసీ ఆమోదించిన పేరును నమ్ముకొని సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేసుకున్నామని.. ఇప్పుడు ఆ పేరును మార్చుకోవాలని అంటే అది తమకు తీవ్ర నష్టం, అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశించినట్టుగా తాము ఈసీ ఎదుట వ్యక్తిగత విచారణ హాజరవాడానికి ముందే తమ పార్టీపై వచ్చిన అన్ని అభ్యంతరాల కాపీలను ఇవ్వాలని కోరారు. అప్పుడు మాత్రమే తాము సరైన సమాధానం చెప్పుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రతిపాదిత "తెలంగాణ రక్షణ సేన" అనే పేరును మేము పూర్తి సదుద్దేశంతో స్వతంత్రంగా ఆలోచించి పెట్టిన పేరు అని వివరించారు. "తెలంగాణ రక్షణ సేన" అనే పేరుతో దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీ కూడా నమోదు కాలేదని.. ఇది ఏ గుర్తింపు పొందిన లేదా నమోదైన రాజకీయ పార్టీ పేరును



పోలి లేదని అన్నారు. రెండు పార్టీల పేర్ల మధ్య పోలికలను నిర్ధారించుకునేప్పుడు రాజకీయ పార్టీ యొక్క పూర్తి పేరును ఒకే సమగ్ర రూపంగా భావించాలని.. కానీ అందులోని విడి పదాలను ముక్కలు చేసి లేదా విడదీసి చూడకూడదన్నారు.

**మా పార్టీ పేరుకు ఏ పార్టీతోనూ పోలిక లేదు..**

ఎన్నికల కమిషన్ తమకు పంపిన అభ్యంతరాల్లోని “తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రాటిక్) (2024)”, “తెలంగాణ రాజ్య సమితి” (2023) అనేవి వేర్వేరు పేర్లు.. విభిన్న ఉచ్చారణ, నిర్మాణం, గుర్తింపు, నాయకత్వం, సంస్థాగత శైలి తో పాటు ప్రజల్లో వేర్వేరు గుర్తింపు కలిగిన రాజకీయ పేర్లు అని వివరించారు. ఆ పేర్లతో "తెలంగాణ రక్షణ సేన"ను దాని సమగ్ర రూపంలో పరిశీలించినప్పుడు, అది పూర్తి భిన్నంగా, స్పష్టంగా గుర్తించదగిన రాజకీయ పార్టీగా తెలుస్తోందన్నారు.. ప్రస్తుతం ఉనికిలో ఉన్న ఏ గుర్తింపు పొందిన లేదా నమోదైన రాజకీయ పార్టీతోనూ తమ పార్టీ పేరుకు పోలిక లేదన్నారు. గతంలో కూడా కేవలం ఒకే రకమైన భౌగోళిక వర్ణనాత్మక, సిద్ధాంతపరమైన పదాలు ఉన్నాయనే కారణంతో పార్టీ రిజిస్ట్రేషన్ నిరాకరించిన దాఖలాలు కూడా లేవని వివరించారు. ఒకే విధమైన పదాలతో సమాంతరంగా వేర్వేరు రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు దేశంలో వందల్లో ఉన్నాయని తెలిపారు. ఆమ్ ఆద్మీ, అఖండ్ భారత్, మక్కల్, ప్రజా సేవ, జన్ అధికార్, రాష్ట్రీయ జనతా, డెమొక్రాటిక్, సోషల్, రిపబ్లిక్ ఇండియా, శిరోమణి లాంటి పేర్లతో వందలాది పార్టీలు రిజిస్ట్రేషన్ పొంది ఉన్నాయన్న విషయం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తింపునిచ్చిన ఒకే విధమైన పేర్లు ఉన్న పార్టీల జాబితాను లేఖకు జత చేశారు. "తెలంగాణ రక్షణ సేన" పార్టీ పేరుపై వచ్చిన అన్ని అభ్యంతరాల కాపీలను, అలాగే తమకు వ్యతిరేకంగా ఉపయోగించాలనుకుంటున్న అన్ని ఆధారాలను తమకు అందజేయాలని కోరారు.

అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సమాధానం ఇవ్వడానికి తమకు తగినంత సమయం ఇచ్చాకే.. వ్యక్తిగత విచారణకు పిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆ వివరాల వెల్లడి తర్వాత తమ వాదనలను సమర్థవంతంగా వినిపించడానికి, అభ్యంతరాలకు సరైన సమాధానం ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. కేవలం సాధారణ భౌగోళిక వర్ణనాత్మక ఉనికిని బట్టి, ఊహాజనిత సంక్షిప్త రూపాల ఆధారంగా వచ్చిన అభ్యంతరాలన్నింటినీ తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. చట్టప్రకారం నిష్పాక్షికమైన, హేతుబద్ధమైన పూర్తి కారణాలతో కూడిన స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29A కింద ప్రతిపాదిత "తెలంగాణ రక్షణ సేన" పార్టీ గుర్తింపు కోసం తాము చేసుకున్న దరఖాస్తును పరిశీలించి, ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

## వియత్నాం... విధి ఆడిన ఓ వింతనాటకం

**మొదటి పేజీ తరువాయి...**

పడవలోనే చిక్కుకుపోయారు.

సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగినా, ప్రతికూల వాతావరణం వారి ప్రయత్నాలకు తీవ్ర ఆటంకంగా మారింది. గంటల తరబడి సాగిన గాలింపు అనంతరం పలువురిని ప్రాణాలతో రక్షించగా, మరెందరో మృతదేహాలను వెలికితీయాల్సి రావడంతో ఆ ప్రాంతమంతా శోకసంద్రంగా మారింది.

**కన్నీరుమున్నీరైన కుటుంబాలు ...**

ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు... బయట ఆందోళనతో ఎదురుచూస్తున్న బంధువులు... గుర్తింపు కోసం వరుసగా ఉంచిన మృతదేహాలు... ప్రతి దృశ్యం హృదయాలను కలిచివేసింది. ఈ ప్రమాదంలో చిన్నారులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. కుటుంబ సమేతంగా విహారయాత్రకు వెళ్లిన పలువురు ఒకే ఘటనలో శాశ్వతంగా విడిపోవడం ప్రపంచవ్యాప్తంగా విషాదాన్ని నింపింది.

**భద్రతా లోపాలపై దర్యాప్తు....**

ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై వియత్నాం అధికారులు సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. వాతావరణ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకున్నారా? పడవలో అనుమతించిన సంఖ్యకంటే ఎక్కువ మంది ఉన్నారా? భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేశారా? అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని అధికారులను ఆదేశించింది.

ఒక్క ప్రమాదం... ఎన్నో కుటుంబాల్లో జీవితాంతం చెరగని శోకాన్ని నింపింది. ఎన్నో ఆశయాలను మధ్యలోనే ఆపేసింది. ప్రతి ప్రయాణంలో భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాదు... ప్రతి ప్రాణాన్ని కాపాడే బాధ్యత కూడా అని వియత్నాం జల విపత్తు మరోసారి ప్రపంచానికి గట్టిగా గుర్తు చేసింది. ప్రాణాలు కోల్పోయిన వారందరికీ ఘన నివాళులు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. ఇలాంటి విషాదాలు మరెప్పుడూ పునరావృతం కాకూడదని ఆశిద్దాం.



## కిరాతకుడు రాజ్‌కుమార్ ఆచూకీపై వీడని సస్పెన్స్!

అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, అతను కారును వదిలేసి నందిగామ రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు స్పష్టమైంది. దీంతో రైల్వే స్టేషన్‌లోని దృశ్యాలను విశ్లేషిస్తున్న పోలీసులు, అతను ఆత్మహత్య చేసుకోలేదని, తప్పించుకునేందుకే రైలు మార్గాన్ని ఎంచుకున్నాడని తేల్చారు.

**పోలీసుల నిర్లక్ష్యమే కొంపముంచిందా?**

ఈ దారుణానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని బాధితుల కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గతంలో ఓ మైనర్ బాలికను వేధించిన కేసులో పోక్సో చట్టం కింద అరెస్టయిన రాజ్‌కుమార్, జైలు నుంచి విడుదలయ్యాక కక్ష పెంచుకున్నాడు. 'మీ అంతు చూస్తా' అంటూ బాధితుల కుటుంబాన్ని బెదిరించాడు. ఈ విషయంపై వారు స్థానిక పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కన్నీరుమున్నీరవుతున్నారు. "అతడే భయపడుతున్నాడు. మీరేం కంగారు పడొద్దు" అని కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై రమేశ్ తేలిగ్గా తీసిపారేసినట్లు బాధితులు వాపోతున్నారు.

వారి ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించని కారణంగానే శనివారం ఈ ఘోరం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితుడు మొదట బాలిక, ఆమె తల్లి, నానమ్మను దారుణంగా నరికి చంపి, ఆ తర్వాత తన భార్య, ఇద్దరు పిల్లలను కూడా హతమార్చాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు షాబాద్ ఎస్సై రమేశ్‌ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నిందితుడు ఏ రైలు ఎక్కాడు, ఎక్కడికి పారిపోయాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## మీ రక్తదాహం తీర్చుకోండి. కానీ.. రైతులకు మాత్రం నీళ్లివ్వండి

నెత్తురు ఇస్తేనే నీళ్లిస్తామంటే అందుకు తాము సిద్ధమని.. మీ రక్తదాహం తీర్చుకొని పొలాల జలదాహం తీర్చండన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి చేసిన రక్తం వ్యాఖ్యలపై కేటీఆర్ హైదరాబాద్‌లో మాట్లాడుతూ ఘాటుగా బదులిచ్చారు.

కేటీఆర్ మాట్లాడుతూ" నీళ్లు అడిగితే నెత్తురు చల్లుతా అంటవా.. రక్త పిశాచీ! ఇంకా తీరలేదా మీ రక్తదాహం ? 60 ఏండ్లు పీడించి తెలంగాణ నెత్తురు తాగారు కదా..సరిపోలేదా? తెలంగాణ రక్తం రుచిమరిగిన తోడేలు కాంగ్రెస్ పార్టీకి ఇంకెంత రక్తం కావాలి? తెలంగాణ పిల్లల్ని పిట్టల్ని కాల్చినట్టు కాల్చిపారేసి ఎన్ కౌంటర్ల పేరుతో నెత్తుటేళ్లు పారించిన నరహంతకులు మీరు! 1952లో ఏడుగురు యువకులను కాల్చిచంపి రక్తం కళ్ల జూశారు. 1969లో 369 మంది ముద్దుబిడ్డలపై తూటాలు కురిపించి రక్తం పారించిన ఖూనీకోర్లు మీరు" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ చేతులు తెలంగాణ బిడ్డల రక్తంతో తడిచాయని మలిదశ పోరాటంలో వేయిమందిని బలితీసుకున్నారు. కాంగ్రెస్ రక్కసి కోరలకు తెలంగాణ నెత్తుటి మరకలు అంటినై..! మీకు మా రక్తం ఎంత కావాలంటే అంత పంపిస్తాం..కానీ, రైతులకు దయచేసి నీళ్లు ఇవ్వమని కేటీఆర్ విమర్శించారు.

తాము పేగులు తెగే దాకా రాష్ట్రం కోసం కొట్లాడిన వాళ్లమని రైతుల కోసం ఎంత రక్తమైనా ధారపోయడానికి సిద్ధంగా ఉన్నామని తాము నీళ్లలో నిప్పులు పుట్టించి జలసాధన పోరాటాలు చేసిన వాళ్లమని నెత్తురు ఇస్తేనే.. నీళ్లు ఇస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతుంటే మా నెత్తురు ధారపోస్తామని కాంగ్రెస్ పార్టీనుద్దేశించి తీవ్ర పదజాలంతో విమర్శించారు.



## ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన జానకి అంత్యక్రియలు

అంతకుముందు, జానకమ్మ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఉంచారు. తమ అభిమాన గాయనిని కడసారి చూసేందుకు అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు వేలాదిగా తరలివచ్చారు. భారతీయ సంగీతానికి ఆమె చేసిన సేవలను గౌరవిస్తూ, పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు.

వయో సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న 88 ఏళ్ల జానకి, శనివారం మైసూరులోని అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన తన అద్భుత ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ సహా 20కి పైగా భాషల్లో 48,000కు పైగా పాటలు పాడి ఆమె చరిత్ర సృష్టించారు. ఆమె విశిష్ట గాత్రానికి నాలుగు జాతీయ పురస్కారాలు కూడా లభించాయి.

జానకి మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సంగీత దర్శకుడు ఇళయరాజా సహా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతికంగా దూరమైనా, తన గాత్రంతో ఎప్పటికీ జీవించే ఉంటారని అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు.

## విజయవాడ ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

వివరాల్లోకి వెళితే, ఆటోనగర్‌లోని ఓ మెకానిక్ షెడ్‌లో మరమ్మతుల కోసం ఒక బస్సును నిలిపారు. ఆ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే పక్కన పార్క్ చేసి ఉన్న మిగతా ఆరు బస్సులకు కూడా మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఏడు బస్సులు పూర్తిగా దగ్ధమవడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

ఎయిర్‌పోర్ట్ అధికారుల వివరాల ప్రకారం.. రియాద్ నుంచి ప్రయాణికులతో ఓ విమానం హైదరాబాద్‌కు బయలుదేరింది. గగనతలంలో ప్రయాణిస్తున్న ఆ విమానంలో బాంబులు ఉన్నాయని.. శంషాబాద్‌కు చేరుకోగానే పేల్చేస్తామని ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్‌కు గుర్తు తెలియని వ్యక్తి మెయిల్ పంపించాడు. రియాద్ విమానం శంషాబాద్‌లో ల్యాండింగ్ కాగానే భద్రతా సిబ్బంది తనిఖీలు చేశారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. జీహెచ్ఐఏఎల్ అధికారుల ఫిర్యాదు మేరకు ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కాళేశ్వరం పునరుద్ధరణలో కాంగ్రెస్ విఫలం

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ ఆలస్యంతో రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఆదివారం కాళేశ్వరం ప్రాజెక్టు అంశమై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. NDSA సిఫారసులను సకాలంలో అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యం చెందిందని 2024, 2025, 2026లో మూడు పూర్తి వర్కింగ్ సీజన్లు ఉన్నా పునరుద్ధరణ పనులు పూర్తి చేయలేదన్నారు. రాంచందర్ రావు లేఖలో "200 టీఎంసీల గోదావరి నీటిని వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కోల్పోయింది. NDSA ఇప్పటికే సమగ్ర పరీక్షలు, సాంకేతిక పరిశీలనలు, పునరుద్ధరణ చర్యలు సూచించినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది.జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ కేవలం సాంకేతిక మార్గదర్శకత్వానికేనని, అమలు బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిదే NDSA కమిటీపై బాధ్యత నెట్టడం ద్వారా సీఎం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారుఅన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తక్కువ నష్టం జరిగిందని, వాటిని ముందే పునరుద్ధరిస్తే ఉత్తర తెలంగాణకు నీరు అందేది. 20–25 లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణకు తాగునీరు అందించే అవకాశం కోల్పోయింది." అన్నారు. విజిలెన్స్ కమిటీ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని, విజిలెన్స్ నివేదికలో సూచించిన వారిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదిక విషయంలో ప్రభుత్వం హైకోర్టులో సమర్థంగా వాదించలేదు.బీఆర్ఎస్ పెద్దలను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. CBI విచారణకు కేవలం మూడు బ్యారేజీల అంశానికే పరిమితమైన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇచ్చారన్నారు. రూ.1.30 లక్షల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తంపై విచారణకు ఎందుకు వెనుకాడుతున్నారని.. పంప్ హౌస్‌లు, కాల్వలు, టన్నెల్లు, రిజర్వాయర్లు సహా మొత్తం ప్రాజెక్టుపై CBI విచారణ జరగాలని రాంచందర్ రావు లేఖలో పేర్కొన్నారు.

## పవన్‌కు చంద్రబాబు పరామర్శ

పవన్ కుడి భుజానికి వైద్యులు శనివారం శస్త్రచికిత్స చేశారు. దీంతో చంద్రబాబు వెళ్లి ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు వెంట మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ ఉన్నారు. పవన్‌ను పరామర్శించిన అనంతరం చంద్రబాబు మీడి యాతో మాట్లాడారు. ‘‘పవన్ కుడి భుజానికి జరిగిన ఆపరేషన్ విజయవంతమైంది. కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు సూచించాను. పవన్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి. వైద్యులు మూడు వారాలు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఆయన రెండో భుజానికీ సమస్య ఉంది. దానికి ఆపరేషన్ చేయాలా?ఫిజియో థెరపీ సరిపోతుందా? అనేది వైద్యులు పరిశీలిస్తున్నారు’’ అని చంద్రబాబు తెలిపారు. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి శనివారం సర్జరీ చేసింది. రొటేటర్ కఫ్ గాయంతో పాటు భుజానికి అవల్షన్ ఫ్రాక్చర్ ఉండటంతో ఈ శస్త్ర చికిత్స అవసరమైంది. మరికొన్ని రోజుల తర్వాత ఎడమ భుజానికీ శస్త్రచికిత్స చేయనున్నారు. ఏప్రిల్‌లో పవన్ కల్యాణ్ ముక్కుకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంలో పలు వైద్య పరీక్షలు చేశారు. అప్పుడే భుజాలకు రొటేటర్ కఫ్ గాయాలు, మజిల్ టేర్స్ తీవ్రస్థాయిలో ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వీలైనంత త్వరగా ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. దీంతో పవన్ ముంబయి వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నారు.



## గల్ఫ్‌దేశాలు గడగడ!

హర్మూజ్ తీరంలోని రెండు పట్టణాలపై అమెరికా విరుచుకుపడంతో 10 చోట్ల భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ వెల్లడించింది. కాగా టెహ్రాన్‌పై మూడో విడత దాడులు పూర్తి చేశామని యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. మొత్తం 140 టార్గెట్లను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. బుషెహర్ ప్రావిన్స్‌పై జరిపిన దాడుల్లో ఒక సైనిక స్థావరంతో సహా పలు ప్రాంతాలు దెబ్బతిన్నట్లు సమాచారం. తాజా దాడులతో ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయని ప్రభుత్వ మీడియా వర్గాలు వెల్లడించాయి.

టెహ్రాన్‌పై దాడులకు ప్రతీకారంగా కువైట్... బహ్రెయిన్, ఖతార్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై డ్రోన్ దాడులు చేపట్టినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించింది. కువైట్.. బహ్రెయిన్ లలోని యూఎస్ వైమానిక రక్షణ వ్యవస్థలు, ఆయుధ డిపో, రాడార్ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ఈ దాడులతో బహ్రెయిన్ అంతటా సైరన్‌లు మోగుతున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. దోహాలో భారీ పేలుళ్ల వినిపిస్తుండడంతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ప్రాంతీయ ఉద్రిక్తలల నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేస్తున్నట్లు గల్ఫ్ దేశాలు ప్రకటించాయి. క్షిపణి ముప్పును ఎదుర్కోవడానికి తమ గగనతల రక్షణ వ్యవస్థలు చురుగ్గా ప్రతిస్పందిస్తున్నాయని యూఏఈ వెల్లడించింది.

**అమెరికా యుద్ధ విమానాల నిర్వహణ కేంద్రంపైకి క్షిపణులు..**

ఖతార్‌లోని అల్ ఉదైద్ వైమానిక స్థావరంపై క్షిపణి దాడులు చేసినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. ఆ స్థావరంలోని యుద్ధ విమానాల నిర్వహణ కేంద్రం కమాండ్–అండ్–కంట్రోల్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసినట్లు పేర్కొంది. జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్ బేస్‌లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపైనా క్షిపణులు ప్రయోగించినట్లు తెలిపింది. ఆ బేస్‌లోని కమాండ్–అండ్–కంట్రోల్ సెంటర్‌తో పాటు MQ–9 డ్రోన్‌లు ఉన్న హ్యాంగర్లను నాశనం చేశామంది. అయితే ఘటనలపై అమెరికా.. ఖతార్ అధికారుల నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు.

**దుఖ్మ్ ఓడరేవు లక్ష్యంగా దాడులు ..**

ఒమన్‌లోని దుఖ్మ్ ఓడరేవుపై ఇరాన్ భారీ దాడులు చేసింది. ఈ దాడుల్లో అమెరికా విమాన వాహక నౌకలు ఉపయోగించే లాజిస్టిక్స్ సహాయ కేంద్రాలు, ఇంధనం నింపే కేంద్రాలు ధ్వంసమయ్యాయి. అమెరికా బాంబు దాడులకు స్పందనగా ఒమన్‌పై మూడో దశ దాడులు ప్రారంభించినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. కాగా దుఖ్మ్ భారత్‌కు కీలకమైన ఓడరేవు. ఇక్కడి నుంచి పెద్ద ఎత్తున చమురు సరఫరా అవుతుంది.

**ఏకపక్ష ఒప్పందాల శకం ముగిసింది: మహమ్మద్ ఘాలిబాఫ్**

ఏకపక్ష ఒప్పందాల శకం ముగిసిందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. మాట నిలబెట్టుకోవాలని.. లేదంటే మూల్యం చెల్లించడానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఇక అమెరికాతో ఒప్పందంలోని అయిదో పాయింట్‌ను ఫొటోను ఆయన తన ఎక్స్ పోస్టుకు జత చేశారు.

## వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి.. భారతీయుడి గల్లంతు

‘‘ వాణిజ్య నౌక జీఎఫ్ఎస్ గెలాక్సీపై ఒమన్ తీరంలో దాడిచేయడాన్ని మేము ఖండిస్తున్నాం. దీనిలో ఉన్న 11 మంది భారతీయుల్లో 10 మందిని రక్షించారు. ఒకరి జాడ గల్లంతైంది. ఒమన్‌లోని మా దౌత్య కార్యాలయం పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తోంది. గాలింపు చర్యల్లో ఒమన్ ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. ఒమన్ ప్రభుత్వం అందించిన సాయానికి ధన్యవాదాలు’’ అని భారత విదేశాంగశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

హర్మూజ్ జలసంధిలో జీఎఫ్ఎస్ గెలాక్సీ నౌకపై ఇరాన్ దాడి చేయడంతో భారీగా మంటలు వ్యాపించాయి. దీంతో సిబ్బంది ఆ నౌకను వదిలేసి ఒక చిన్న లైఫ్‌బోట్‌లో బయటపడ్డారు. నౌక ఇంజిన్ రూమ్ తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనతో హర్మూజ్ జలసంధి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారిపోయింది. ఇరాన్‌లోని మొత్తం 140 లక్ష్యాలపై అమెరికా దాడులు చేసింది.

## కరవు సమస్యను జఠిలం చేయొద్దు

సీఎంగా 31 నెలలు పూర్తయినా, కాళేశ్వరంపై రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా చేశారు. నీళ్లు ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెప్తున్నారన్న హరీశ్‌రావు మేడిగడ్డ వద్ద కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. రూ.8.50 కోట్లతో కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని, వాస్తవాలు మాట్లాడిన వారిని జైలులో పెడతానంటూ భయపెడుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలు ఆధారపడ్డాయని పేర్కొన్నారు. ఎల్లంపల్లి మీద ఆధారపడి రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం పని చేస్తోందని అన్నారు. రాజకీయాలకు పోయి కరవు సమస్యను జఠిలం చేయొద్దని సూచించారు.

ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులు : బీఆర్ఎస్ పదేళ్లలో కొత్తగా 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని, మహబూబ్‌నగర్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. కల్వకుర్తికి నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమేనని, 2023 నాటికి ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులకు పెరిగిందని వెల్లడించారు.

రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదు : సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. హిట్లర్ తనకు ఆదర్శమని ఇప్పటికే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. చెప్పేందుకు విషయం లేకనే రేవంత్ రెడ్డి బూతులకు దిగారని, జారుడుబండపై ఉన్నందునే రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదని విమర్శించారు. షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని, ప్రశ్నించిన వాళ్ల రక్తం పారిస్తానని సీఎం అంటున్నారని ఆరోపించారు.

## బీఆర్ఎస్ యాక్షన్.. కాంగ్రెస్ డైరెక్షన్!

ఈ రెండు పార్టీల పాపాలకు తెలంగాణ రైతులే బలవుతున్నారని బండి ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ఎన్డీఎస్ఏపై నెట్టడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం ఇకనైనా మానుకోవాలని బండి ఇరు పార్టీలకు సూచించారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్–2021 ప్రకారం.. బ్యారేజీల యజమాని తెలంగాణ ప్రభుత్వమేనని కేంద్ర మంత్రి స్పష్టంచేశారు. ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ కమిటీలు సలహాలు మాత్రమే ఇస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

బ్యారేజీ మరమ్మతు పనులు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని, బాధ్యత వహించాల్సింది కూడా రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇప్పటికే మూడుసార్లు నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని బండి ప్రశ్నించారు. పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని పదేపదే చెప్పినా ఎందుకు పెడచెవిన పెడుతున్నారని ఫైరయ్యారు. కాంగ్రెస్ సర్కార్ చేతగానితనాన్ని కేంద్రంపై నెట్టడం అలవాటుగా మారినట్లుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, బాధ్యులను జైల్లో వేస్తామని గతంలో ప్రకటించింది కాంగ్రెస్సేనని గుర్తుచేశారు.

**బండి సంజయ్ ప్రశ్నల వర్షం..**

అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరపకుండా రూ.9 వేల కోట్ల అవినీతిపై విచారణకే పరిమితమైంది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆ కేసులో సూత్రధారులను అరెస్ట్ చేసి జైల్లో వేయకుండా సీబీఐ దర్యాప్తు చేయాలంటూ కేంద్రంపై రుద్ది తప్పుకున్నది నిజం కాదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరంపై విజిలెన్స్ నివేదిక ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అసలు విజిలెన్స్ నివేదికను బయటపెట్టే దమ్ముందా? అని సంజయ్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాపాలను రేవంత్ రెడ్డి మోయడం వెనుక మతలబు ఏంటని కేంద్ర మంత్రి అనుమానం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
13-7-2026




# వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే..

## పటాన్‌చెరు గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా..

ఎన్నికలకు రెండున్నర సంవత్సరాలు గడువు ఉన్నప్పటికీ.. పటాన్చెరు బిఆర్ఎస్ శ్రేణులు అందించిన స్వాగతం మరిచిపోలేదని అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేసి యావత్తు తెలంగాణ మీ వైపు చూసేలా చేశారని కితాబునిచ్చారు. పటాన్చెరు అడ్డ బిఆర్ఎస్ గడ్డ అని ప్రశంసల వర్షం కురిపించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రారంభించిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై పార్టీ నాయకులు, ఆశావహులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కారణంగా ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగి ఎన్నికల ఫలితాలు మారాయని ఆరోపించారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే నాయకులు ఎస్ ఐ ఆర్ సీరియస్‌గా తీసుకోవాలని, బి ఎల్ ఏ చురుకుగా పనిచేయించాలని సూచించారు.

బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ అవగాహన సదస్సులో మాజీ మంత్రి హరీష్ రావు

ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే జిఎంఆర్.. గులాబీ శ్రేణులు..

ప్రతి ఓటు హక్కును కాపాడుకుంటాం

రెండు లక్షల సభ్యత్వంతో కెసిఆర్‌కి గిఫ్ట్ అందిస్తాం

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..



**పటాన్చెరు, జూలై 12 (సింగిడి):** అర చేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పోయిందని.. స్కామ్‌ల ప్రభుత్వం పోయి మళ్లీ సంక్షేమ పథకాల ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు విమర్శించారు. ఎస్ ఐ ఆర్ మరియు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు అంశాలపై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ నుండి పటాన్చెరు పట్టణం మీదుగా జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డిల నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, శ్రేణులు వందలాది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులతో హరీష్ రావుకు ఘన స్వాగతం పలికారు. జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలతో పటాన్చెరు పట్టణాన్ని గులాబీమయం చేశారు. అనంతరం జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలోని పార్టీ శ్రేణులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి హరీష్ రావు మాట్లాడుతూ.. ఎన్నికలకు రెండున్నర సంవత్సరాలు గడువు ఉన్నప్పటికీ.. పటాన్చెరు బిఆర్ఎస్ శ్రేణులు అందించిన స్వాగతం మరిచిపోలేదని అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేసి యావత్తు తెలంగాణ మీ వైపు చూసేలా చేశారని కితాబునిచ్చారు. పటాన్చెరు అడ్డ బిఆర్ఎస్ గడ్డ అని ప్రశంసల వర్షం కురిపించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రారంభించిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై పార్టీ నాయకులు, ఆశావహులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కారణంగా ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగి ఎన్నికల ఫలితాలు మారాయని ఆరోపించారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే నాయకులు ఎస్ ఐ ఆర్ సీరియస్‌గా తీసుకోవాలని, బి ఎల్ ఏ చురుకుగా పనిచేయించాలని సూచించారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 30 వేల కోట్ల విలువైన భూములను విక్రయించిందని ఆరోపించిన ఆయన, బిఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించకుండా.. అందాల పోటీలు, బోధి భవన్ వంటి కార్యక్రమాలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. మూసీ సుందరీకరణ, ఇతర కార్యక్రమాలకు నిధులు ఉన్నా పేదల సంక్షేమానికి నిధులు లేవని ఆరోపించారు. సిగాచి ప్రమాదంలో 54 మంది మృతి చెందినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం చేయలేదని, కంపెనీ యాజమాన్యమే పరిహారం చెల్లించిందని విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పటాన్చెరు పట్టణంలో 200 కోట్ల రూపాయలతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు. పటాన్‌చెరులో ఐటీ పార్క్ కోసం కేటాయించిన భూమిని ప్రభుత్వం విక్రయించిందని ఆరోపించారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాలను బి ఆర్ ఎస్ గెలుస్తుందని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. సీట్ల సంఖ్య పెరిగినా వాటిని కూడా బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని అన్నారు.

కాంగ్రెస్ 117 సీట్లు గెలుస్తామని చెబుతున్నప్పటికీ, తొమ్మిది సీట్లకు మించి గెలవలేదని ఎద్దేవా చేశారు. అనంతరం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ అంశంపై బూత్ లెవెల్ స్థాయి నుండి కార్యకర్తలను అప్రమత్తం చేయడంతో పాటు.. అవగాహన సదస్సులు నిర్వహిస్తూ.. ప్రతి ఓటును కాపాడుకుంటున్నామని తెలిపారు. త్వరలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ అంశంలోనూ.. రెండు లక్షల సభ్యత్వం నమోదు చేసి కెసిఆర్ కు బహుమతిగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ మాజీ చైర్మన్ బాలమల్లు, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర తాపీ మేస్త్రీల ట్రేడ్ యూనియన్ కార్యాలయం ప్రారంభించిన సీఐ రవీందర్ రెడ్డి



**జిన్నారం, జులై 12 (సింగిడి):** తాపీ మేస్త్రీలు అందరు కలిసికట్టుగా ఉండాలనే ఆలోచనతో శ్రీ వెంకటేశ్వర తాపీ మేస్త్రీల ట్రేడ్ యూనియన్ ని బొల్లారం డివిజన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర తాపీ మేస్త్రీల ట్రేడ్ యూనియన్ కోసం ఏర్పాటు చేసుకున్న కార్యాలయాన్ని బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ప్రతియొక్కరు కలిసికట్టుగా ఉండి విబేధాలు రాకుండా ఇలా యూనియన్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని సీఐ రవీందర్ అన్నారు. తాపీ మేస్త్రీల ట్రేడ్ యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర తాపీ మేస్త్రీల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా శ్రీనివాస్ రావు(వాసు) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ బి. రమణ రెడ్డి, సెక్రటరీ ఎస్. కురుమయ్య, జాయింట్ సెక్రటరీ ఆర్. సోమేశ్, ఆర్గనైజర్ ఎస్. కురుమయ్య, జాయింట్ ఆర్గనైజర్ టీ. రత్తలు, క్యాషియర్ పి. మహేష్, సలహాదారుడిగా నరసింహ ని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ రావు(వాసు) మాట్లాడుతూ ప్రతి అమావాస్యకి సెలవు పాటించాలని ఒకవేళ అ రోజు యూనియన్ కి తెలియకుండా పనిచేస్తే 6,000 రూపాయలు జరిమానా విధిస్తామని తెలిపారు. బొల్లారం డివిజన్ పరిధిలో ఉన్న ప్రతి మేస్త్రి కూడా యూనియన్ సంప్రదించి మీ బంగారు భవిష్యత్తు కి పునాది వేసుకోవాలని మనవి చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయానికి విరాళం



**జిన్నారం, జులై 12 (సింగిడి):** జిన్నారం మున్సిపాలిటీ సోలక్ పల్లి ఇమామ్ నగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న విగ్రహ ప్రతిష్ఠ లో భాగంగా నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లక్ష రూపాయలు ఇమామ్ నగర్ గ్రామ ప్రజలకు అందజేయడం జరిగింది. ఆధ్యాత్మిక సేవలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజల మీద పటాన్చెరు నియోజకవర్గం ప్రజల మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అందూర్ సత్యనారాయణ జయప్రకాష్ మన్నె రఘు రాజిరెడ్డి నారగౌడ్ జగన్ రెడ్డి శ్రీకాంత్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి యనగండ్ల నరేందర్ పాల్గొన్నారు.

# ఇర్విన్.... నయా మొహర్రం

జన సంద్రమైన ఇర్విన్, 8 రోజుల నుండి మౌలా అలీ పీర్లకు ప్రత్యేక పూజలు

కులమతాలకు అతీతంగా అలయ్, భారీ సంఖ్యలో భక్తులతో నిండిన పీర్ల చావిడి

చివరిరోజు పండుగ వాతావరణం




**ఆమనగల్లు, జూలై 12(సింగిడి):** ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా కుల మతాలకు అతీతంగా ముస్లింలు , హిందువులు కలిసి జరుపుకునే నయ మొహర్రం పండగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. మాడ్గుల మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలో 8 రోజుల నుండి మౌలా అలీ పీర్లచావిడి దగ్గర కొలువుదీరిన పీర్లు సందర్శించిన భక్తులకు పూల చాదర్లు, బొంగులు, చెక్కర, పాలతో తయారు చేసిన పానకాన్ని అలాగే ప్రసాదాలను పంచిపెట్టారు. చాదార్లను ముజావర్లకు సమర్పించి పీర్లకు అలంకరించి మొక్కులు తీర్చుకున్నారు.. అలాగే గ్రామములోని శనివారం వీదులకు బయలు దేరిన పీర్లు ఊరేగింపుగా తిప్పారు. అంతకంటే ముందు పీర్ల చావిడి ముందు అలయ్‌లో అగ్ని గుండం రాజేసి దానిచుట్టూ అలయ్, బలయ్ ఆడుతూ కాలక్షేపం చేశారు. కుల మతాలకతీతంగా గ్రామంలోని ప్రతి ఇంటి గడప చాదర్ దట్టి, తీర్థ ప్రసాదాలను తీసుకొని, పీర్లను గుమ్మం ముందు ఉంచి నీటితో పీల్లరను కాళ్ల కడిగించి ఆశీర్వాదం తీసుకున్నారు. ముజావర్ల ఆద్వర్యంలో ప్రార్ధనలు చేసారు.. భక్తులకు మొహర్రం యొక్క విశిష్టతను వివరించారు. గ్రామాల్లో ఇప్పటికి పీర్లచావిడి వద్ద ఏర్పాటు చేసిన నిప్పుల గుండంలో నడవడం ఆనవాయితీతో గుండంలో నడిచారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. ఊరేగింపు అనంతరం నిమజ్జనం చేశారు. భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించి మలీజా, మటికలతో ఫాతెహాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం రాత్రి పీర్లలు మండల కేంద్రంలోని పీర్లచావిడీ వద్ద పెద్దసంఖ్యలో భక్తులు అలావ్ చుట్టుగా చిందులు తొక్కుతూ అసోయ్‌దూలా అంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పీర్లను ఎత్తుకొని ఆటలాడారు. పీర్ల పండుగ సందర్భంగా వివిధ రకాల వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాత్రివేళ కులమతాలకు అతీతంగా అలయ్ ఆడుతూ సంబురాలు జరుపుకొన్నారు. పీర్లకు మొక్కులు తీర్చకోవడానికి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లిన భక్తులు తిరిగి స్వగ్రామానికి చేరుకోవడంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొన్నది.

## ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే జీవిత లక్ష్యం

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 12 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ లో జంట సర్కిళ్లయిన గాజులరామారం, చింతల్ సర్కిల్ నుంచి ఒక కోటి పదకొండు లక్షల (1.11 కోట్ల) రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆదివారం కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే మా బలం, అభివృద్ధే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో నాణ్యమైన రహదారుల నిర్మాణమే మా సంకల్పంగా పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో గాజులరామారం డివిజన్ తో పాటు నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం కాలనీలోని ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాన్ని సందర్శించుకున్న ఎమ్మెల్యే ను దేవాలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ అనురాగ్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, శ్రీరామ్ నగర్ కాలనీ అధ్యక్షులు మాజీద్, రమేష్, భాస్కర్ రెడ్డి, మధుబాబు, నాగరాజు, హరీష్, వెంకటేష్, అలివేలు, రుక్మిణి, జ్యోతి, అర్చన, పద్మ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' ప్రక్రియలో... యువకుడి సేవలు ప్రశంసనీయం

యువజన విభాగం సీనియర్ నాయకుడు దిలీప్



**జవహర్ నగర్, జులై 12 (సింగిడి):** సర్ ప్రక్రియలో ప్రజలను చైతన్యం చేస్తూ, పూర్తిస్థాయిలో ఓటరు నమోదు చేసుకునేలా కృషి చేస్తున్న యువకుడు విక్రమ్ సేవలు ప్రశంసనీయమని బీఆర్ఎస్ యువజన విభాగం సీనియర్ నాయకుడు దిలీప్ అన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ అరుంధతినగర్ లో యువ నాయకుడు విక్రమ్ సహకారంతో ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించడాన్ని ప్రశంసిస్తూ ఆదివారం దిలీప్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన సంక్షమ పథకాలతోనే ప్రగతి చెందిందని, ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని అన్నారు. జవహర్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ప్రతి కార్యకర్త పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య సహకారంతో రూ. 300కోట్లతో జవహర్ నగర్ అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్ పరిశీలన ప్రక్రియ నిర్వహించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూలై 12 (సింగిడి):** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని యాప్రాల్ మల్లన్న దేవాలయం సమీపంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు పరిశీలన అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్ పరిశీలన ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే గారు, బీఎల్‌వోలు, బీఎల్ఏలుతో కలిసి ఓటరు నమోదు, వివరాల ధృవీకరణ కార్యక్రమంలో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్లకుఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. ఫారాలను పూరించే సమయంలో ఓటర్లు తమ వ్యక్తిగత వివరాలను సరైన విధంగా నమోదు చేసుకునేలా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు తెలిపారు. ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు కచ్చితంగా నమోదయ్యేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సర్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు, అసిస్టెంట్ ఈఆర్వో , బీఎల్‌వోలు, బీఎల్ఏలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- కొల్లూరి భరత్
- ఆస్క్ ఆధ్వర్యంలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం
- యువ క్రీడాకారులకు ఐడి కార్డులు, క్రీడా కిట్ల పంపిణీ



**రామచంద్రపురం, జూలై 12(సింగిడి):** నేటి పోటీ ప్రపంచంలో చిన్నారులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, క్రీడల పట్ల కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్, ఆస్క్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొల్లూరి భరత్ పిలుపునిచ్చారు. ఆస్క్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడలపై ఆసక్తి ఉన్న యువత కోసం ఏర్పాటు చేసిన ఉచిత క్రీడా శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆస్క్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు ఐడెంటిటీ కార్డులను, కిట్లను ఆయన అందజేశారు. అనంతరం భరత్ మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపుతో పాటు, మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని గుర్తు చేశారు. ఆస్క్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇప్పటికే ఇంగ్లీష్, డేటా సైన్స్ వంటి విభాగాల్లో ఉచిత శిక్షణ ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తోందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు 'స్పోర్ట్స్ క్లబ్'ను ప్రారంభించామని తెలిపారు. ప్రధానంగా క్రికెట్, బ్యాడ్మింటన్, స్కేటింగ్, వాలీబాల్ క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రారంభం కానుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో మెరుగైన శిక్షణ అందించడమే తమ లక్ష్యమని భరత్ వివరించారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని, ప్రతి ఒక్కరూ జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.


## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూలై 12(సింగిడి):** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కౌకూర్‌లోని విల్లా స్ప్రింగ్లో నిర్వహించిన వనమహోత్సవం ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కాలనీవాసులు స్వచ్ఛందంగా ఇలాంటికార్యక్రమాల్లోపాల్గొనడంఅభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు నిక్సన్ నథన్, పాపిరెడ్డి, దీప, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తిరుపతిరావు, విజయ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, హనుమాన్ చారి, సతీష్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## బొడ్రాయిని దర్శించుకున్న దమ్మని శ్రవణ్ కుమార్



**కుత్బుల్లాపూర్, జూలై 12 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 287వ పెట్ బషీరాబాద్ డివిజన్లోని బొడ్రాయి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ బొడ్రాయి ఆవిష్కరణ అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి మాజీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మని శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను చాటి చెప్పే పురాతన విధి విధానాలు, పద్ధతులను మరవకూడదన్నారు. గ్రామంలోని బొడ్రాయి నిలపడమనేది మన సాంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల సంఘంలో ఐక్యమత్యం, సేవాభావం ప్రజలలో పెంపొందించడానికి దోహద పడుతుందని అందుకే ప్రతి గ్రామంలో బొడ్రాయిడ్ని నిలుపుకొని సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 286 కుత్బుల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ నాయకులు గుమ్మడి మధుసూదన్ రాజు, శ్రీకృష్ణ, సురేష్, కీర్తి రామకృష్ణ పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 12(సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజులరామారంలోని సుభాష్ చంద్రబోస్ నగర్, చంద్రగిరి నగర్ లలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్. ఐ. ఆర్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ఐఆర్ కార్యక్రమ నిర్వాహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అర్హులైన వారందరూ ఓటు హక్కును కలిగి ఉండడంలో బిఎల్ఎలు, బీ. ఎల్. ఏలు సమన్వయంగా పనిచేస్తూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు, బిఎల్ఏలు, స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
13-7-2026

# ఎడిటోరియల్

Editorial

మణికట్టు మాయాజాలం..

## సిక్సర్ల యుగంలో కళాత్మకత ఎక్కడ?

వందల కోట్ల రూపాయల లీగ్‌లు, పవర్‌హిట్టింగ్, డేటా అనలిటిక్స్, క్షణాల్లో మ్యాచ్‌ను మలిచే సిక్సర్లతో ఆధునిక క్రికెట్ పరుగులు తీస్తున్న ఈ కాలంలో ఒక ప్రాథమిక ప్రశ్న క్రీడా ప్రపంచాన్ని ఆలోచింపజేస్తోంది. క్రికెట్‌లో కళాత్మకతకు ఇంకా అదే స్థానం ఉందా? ఈ ప్రశ్నకు సమాధానం వెతికే ప్రతి ప్రయాణం మాజీ భారత కెప్టెన్ మహ్మద్ అజరుద్దీన్ వద్దకే చేరుతుంది. 1984--85లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అరంగేట్రం చేసిన అజరుద్దీన్ వరుసగా మూడు టెస్ట్ శతకాలు సాధించి ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించారు. విజ్‌డెన్ క్రికెటర్స్ ఆల్మనాక్‌లో ప్రత్యేకంగా నమోదైన ఆ ఘనత నేటికీ భారత క్రికెట్ చరిత్రలో విశిష్ట అధ్యాయంగా నిలిచింది. ఆయన మణికట్టు ఫ్లిక్స్, లేట్ కట్‌లు, టైమింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చే బ్యాటింగ్ శైలి క్రికెట్‌ను కేవలం బలప్రదర్శనగా కాకుండా ఒక కళారూపంగా నిలబెట్టింది.



### నాయకత్వం అంటే భవిష్యత్తును నిర్మించడం

ఒక గొప్ప కెప్టెన్ విజయాలను మాత్రమే కాదు, భవిష్యత్ తరాలను కూడా నిర్మిస్తాడు. అజరుద్దీన్ నాయకత్వం ఈ సూత్రాన్ని ప్రతిబింబించింది. 1994 మార్చి 27న న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ వన్డేలో సచిన్ టెండూల్కర్‌ను ఓపెనర్‌గా పంపిన నిర్ణయం భారత క్రికెట్ చరిత్రలో కీలక మలుపుగా నిలిచింది. ఆ తర్వాత సచిన్ ప్రపంచ క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన ఓపెనర్లలో ఒకరిగా ఎదిగారు. అదే కాలంలో అనిల్ కుంబ్లే, జవగల్ శ్రీనాథ్, వీవీఎస్ లక్ష్మణ్, హర్భజన్ సింగ్ వంటి ఆటగాళ్లు భారత జట్టులో తమ స్థానాన్ని బలపరుచుకున్నారు. వీరి విజయాలకు వారి ప్రతిభ, కృషి ప్రధాన కారణమైనప్పటికీ, యువ ఆటగాళ్లపై విశ్వాసం ఉంచి వారికి అవకాశాలు కల్పించే నాయకత్వ వాతావరణాన్ని అజరుద్దీన్ అందించారని అనేక మంది క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటారు. 1990లలో భారత జట్టు అంతర్జాతీయ క్రికెట్‌లో మరింత పోటీతత్వంతో కూడిన జట్టుగా ఎదగడంలో ఆయన నాయకత్వం ఒక ముఖ్యమైన అంశంగా నిలిచింది.

### వివాదాలు, చట్టం, ప్రజాజీవితం

మహత్తర కెరీర్‌లకు పరీక్షలు కూడా సహజమే. 2000లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అజరుద్దీన్‌పై జీవితకాల నిషేధం విధించింది.

అనంతరం ఆయన ఆ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాలు చేయగా, 2012లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆ నిషేధాన్ని రద్దు చేసింది. ఆ పరిణామం భారత క్రీడా పరిపాలనలో చట్టబద్ధ ప్రక్రియ, సహజ న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై విస్తృత చర్చకు దారితీసింది. అనంతరం అజరుద్దీన్ ప్రజాజీవితంలోకి ప్రవేశించి, 2009లో లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తరువాత కూడా రాజకీయాలు, క్రీడా పరిపాలన, ముఖ్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు సంబంధించిన బాధ్యతల ద్వారా ప్రజా జీవితంలో కొనసాగారు. ప్రజాస్వామ్యంలో క్రీడాకారులు ప్రజా జీవితంలో పాల్గొనడం కొత్త విషయం కాదు, వారి ప్రజా సేవను కూడా ప్రజలు అదే స్థాయిలో పరిశీలిస్తారనే విషయాన్ని అజరుద్దీన్ ప్రయాణం గుర్తు చేస్తుంది.

### వారసత్వం రికార్డుల్లో కాదు... శైలిలో ఉంది

నేటి క్రికెట్ వేగం, వాణిజ్యీకరణ, సాంకేతికత ఎంతగా పెరిగినా, ఆట యొక్క అసలు అందం నైపుణ్యం, సహనం, వ్యూహం, విశ్వాసంలోనే ఉంటుంది. అజరుద్దీన్ వారసత్వం కేవలం ఆయన సాధించిన పరుగుల్లో కాదు; భారత క్రికెట్‌కు అందించిన కళాత్మక శైలిలో, యువ ఆటగాళ్లపై ఉంచిన విశ్వాసంలో, నాయకత్వంలో, ఒత్తిడిని ఎదుర్కొన్న తీరిలో ఉంది. క్రికెట్ ఎప్పటికీ కేవలం శక్తి ప్రదర్శన కాదు, అది సమయస్ఫూర్తి, ఆలోచన, సృజనాత్మకత, వ్యక్తిత్వాల సమ్మేళనం. అందుకే నేటి తరం క్రికెట్ ఎంత వేగంగా మారుతున్నా, మణికట్టు మాయాజాలంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన అజరుద్దీన్ పేరు భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది. తరాలు మారవచ్చు, ఆధునిక క్రికెట్ వేగంలో తలమునకలవుతున్నప్పుడు కూడా, అజర్ ప్రస్థానం ఒక విషయాన్ని గుర్తు చేస్తుంది.. నిజమైన క్రికెట్ అంటే కేవలం బలం కాదు, వ్యూహం, మానవ గౌరవం, విశ్వాసం. మైదానంలో కాలర్ ఎగరేసి నడిచిన మన 'హైదరాబాదీ నవాబ్' సృష్టించిన మణికట్టు మాయాజాలం, నమ్మశక్యం కాని విశ్వాసం భారత క్రికెట్, రాజకీయ చరిత్ర పుటల్లో ఎప్పటికీ చెరిగిపోని సువర్ణాక్షరాలు.

**ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

# స్వరాల పూదోటలో రాలిన 'గానకోకిల'..

## ఎస్. జానకి అమరగాన ప్రస్థానం

తెలుగు సినీ సంగీత ప్రపంచంలో ఒక అద్భుత శకం ముగిసింది. తన అమృత గానంతో కోట్ల మంది శ్రోతలను దశాబ్దాల పాటు ఓలలాడించిన దక్షిణ భారత గానకోకిల ఎస్. జానకి (88) వృద్ధాప్య సమస్యలతో శనివారం మైసూర్ లో కన్నుమూశారు. ఆమె భౌతికంగా మనల్ని విడిచివెళ్లినా, ఆమె పాడిన వేలాది పాటలు తెలుగువారి గుండెల్లో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి.



సినిమా పాటల పూదోటలో ఆమె గొంతులో పూసిన స్వరాలు ఎన్నటికీ రాలిపోవు. భాషతో సంబంధం లేకుండా ఐదు దశాబ్దాలకు పైగా యాభై వేల పాటలతో అలరించిన ఆ మధుర గాత్రం మూగబోయింది.

### ప్రకృతిని మురిపించే... పారవశ్యాల గొంతుక

జానకి గారు పాడితే ఆ పాటలో ఒక జీవం కనిపిస్తుంది, భావోద్వేగాల ప్రవాహం వినపడుతుంది.
"నీలి మేఘాలలో గాలి కెరటాలలో..." అంటూ ఆమె గొంతు సవరించుకుంటే, ఎంతటి దిగులైనా దూదిపింజలా తేలికైపోతుంది.
అదే నోటితో "మేఘమా దేహమా మెరవకే ఈ క్షణం..." అని పాడితే గుండెల్లో సన్నని విషాదం అలముకుంటుంది.
"శివదీక్షాపరురాలనురా..." వంటి పాటల్లో ఆమె పలికించిన శృంగార, భంతి రసాలు ఆమె ప్రతిభకు అద్దం పడతాయి.
రచయిత రాసిన అక్షరానికి, సంగీత దర్శకుడు కూర్చిన బాణీకి తన గొంతుతో ప్రాణం పోసి, ఆ పాటకు నిండుదనం తీసుకురావడం జానకి గారి ప్రత్యేకత.
అందుకే ఇళయరాజా లాంటి దిగ్గజ సంగీత దర్శకులు సైతం ఆమెతో పాటలు పాడించుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించేవారు.

### మిమిక్రీ నుంచి... మహా గాయని వరకు!

జానకి గారి స్వరం ఒక అద్భుతం. ఆమె కేవలం ఒకే శైలికి పరిమితం కాలేదు. గొంతును మార్చడంలో, భావాన్ని పలకడంలో ఆమెకు ఆమే సాటి.
చిరునవ్వుల బాల్యం: గోవుల్లు తెల్లనా.. గోపయ్య నల్లనా' పాటలో రెండేళ్ల పిల్లాడి అమాయకత్వాన్ని అద్భుతంగా పలికించారు.
కౌమార ప్రాయం: 'పాప పేరు మల్లి ఊరు కొత్త దిల్లీ' అంటూ టీనేజ్ అబ్బాయిలా గొంతు మార్చి మెప్పించారు.
వృద్ధాప్య ఛాయలు: 'అలక పానుపు ఎక్కనేల చిలిపి గోరింక' పాటలో 90 ఏళ్ల బామ్మలా పాడి శ్రోతలను ఆశ్చర్యపరిచారు.
చిన్నప్పుడు సర్కస్ లో పిల్లి కూతలను అనుకరించడం దగ్గర నుంచి మొదలైన ఆమె అనుకరణ శిల్పం (మిమిక్రీ), ఆ తర్వాత సినిమా పాటల్లో వైవిధ్యాన్ని ప్రదర్శించడానికి ఎంతో దోహదపడింది.

### పల్లపట్ల నుంచి కోలీవుడ్, టాలీవుడ్ వరకు..

గుంటూరు జిల్లా రెపల్లె సమీపంలోని 'పల్లపట్ల' గ్రామంలో శిష్టా శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జన్మించిన జానకి గారి అసలు పేరు శిష్టా జానకి. చిన్నతనం నుంచే పాటలను సులువుగా ఒడిసిపట్టేసే ఆవిడ, రాజమండ్రిలో ఉన్నప్పుడు నాదస్వర విద్వాంసులు గాడవల్లి పైడిస్వామి వద్ద ఏడాది పాటు సంగీతం నేర్చుకున్నారు.
"నీకు సరిగమలు నేర్పక్కర్లేదు, నీ గొంతులోనే అవి ఉన్నాయి" అని గురువు గారే స్వయంగా ప్రశంసించి, నేరుగా త్యాగరాజ కీర్తనలు నేర్పడం విశేషం.
హిందీలో లతా మంగేష్కర్ ని తన మానస గురువుగా భావించిన జానకి, బావగారైన గరిమెళ్ల నరసింహారావు ఇంట్లో ఉంటూ లలిత సంగీత కార్యక్రమాలు చేసేవారు. ఆ సమయంలో మిమిక్రీ కళాకారుడు డాక్టర్ చంద్రశేఖర్ ప్రోత్సాహంతో ఏవీఎం స్టూడియోస్ లో స్టాఫ్ ఆర్టిస్టుగా చేరారు. 1957లో 'ఎమ్మెల్యే' సినిమా ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమై, ఘంటసాల గారితో కలిసి తన మొదటి పాట పాడారు.

### నాదస్వరంతో పోటీ పడిన 'సింగార వేలనే'

జానకి గారి కెరీర్ లో మైలురాయిగా నిలిచిన పాట 'కొంజుం సెలంగై' (తెలుగులో 'నీలీల పాడెద దేవా'). కార్రైకురుచి అరుణాచలం వాయించిన నాదస్వరానికి పోటీగా అంతటి హై–పిచ్ (పై శ్రుతి) లో పాడటం ఎవరి వల్ల సాధ్యం కాదనుకున్నప్పుడు, గాయని పి. లీలా గారు జానకి పేరును సూచించారు. ముందే రికార్డు చేసిన నాదస్వరం బిట్లను విని, దానికి ఏమాత్రం తగ్గకుండా జానకి గారు పాడిన తీరు భారతీయ సంగీత ప్రపంచాన్ని విస్మయపరిచింది.

### పురస్కారాలు – నిరాడంబరత

జానకి గారి ప్రతిభకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు వరించాయి:
జాతీయ అవార్డులు: 4 సార్లు ఉత్తమ జాతీయ గాయనిగా (సెందూరప్పూవే, ఎత్తమనూర్ అంబలతిలే, వెన్నెల్లో గోదారి అందం, ఇంజి ఇడుప్పజఘ పాటలకు) అవార్డులు అందుకున్నారు.
రాష్ట్ర ప్రభుత్వాల పురస్కారాలు: ఆంధ్రప్రదేశ్, తమిళనాడు (కలైమామణి), కేరళ, ఒడిశా ప్రభుత్వాల నుంచి మొత్తం 32 అవార్డులు వచ్చాయి.
గౌరవ డాక్టరేట్: మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.
అయితే, 2013 లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' పురస్కారాన్ని ఆమె సున్నితంగా తిరస్కరించారు. "నాకు శ్రోతల, అభిమానుల ఆదరాభిమానాలే పెద్ద అవార్డు" అంటూ తన నిరాడంబరతను చాటుకున్నారు.

వ్యక్తిగత జీవితంలో డాక్టర్ చంద్రశేఖర్ కుమారుడు వి. రామప్రసాద్ ను వివాహం చేసుకున్న జానకి గారికి మురళీకృష్ణ అనే కుమారుడు ఉన్నారు. భర్త మరణం తర్వాత కూడా సంగీతాన్నే శ్వాసగా బతికిన ఆమె, 2016 లో ఇక తాను పాడటం విరమించుకుంటున్నట్లు ప్రకటించారు.
"నా గొంతులో సంగతులు అట్టాగే పలుకుతాయి, ఎట్టా వస్తాయో నాకే తెలియదు" అని అమాయకంగా, స్వచ్ఛంగా మాట్లాడే జానకి గారు భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ప్రతి తెలుగువాడి గుండె గూటిలో ఆ కోకిల కూస్తూనే ఉంటుంది.

**(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, సెల్ 9010128884)**

# నాడు పోరాట పటిమ.. నేడు గుర్తింపుకే నిరీక్షణ!

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పుష్కర కాలం దాటుతున్న ఈ చారిత్రక సంధిగ్ధ సమయాన, స్వరాష్ట్ర సాధనకై సాగిన సుదీర్ఘ ప్రజా పోరాటంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారుల అస్తిత్వం, గుర్తింపు, ఆత్మ గౌరవం, సంక్షేమం అనే మౌలిక అంశాలు నేటికీ పరిపూర్ణంగా పరిష్కారం కాకపోవడం పట్ల సమాజంలో ఒక తీవ్రమైన ఆవేదన, అసంతృప్తి నిశ్శబ్దంగా గూడుకట్టుకొని ఉన్నాయనేది జగమెరిగిన సత్యం. నీళ్లు, నిధులు, నియామకాలు అనే త్రిసూత్ర ప్రాతిపదికన, శతాబ్దాల దోపిడీకి, దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా బలీయమైన ప్రజాశక్తిని కూడగట్టుకొని సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం, తన స్వంత బిడ్డల త్యాగాలను స్మరించు కోవడం లోనూ, వారిని సముచిత రీతిన గౌరవించు కోవడం లోనూ చూపిస్తున్న జాప్యంపై ప్రజాస్వామిక వర్గాల్లో చర్చ తీవ్రతరమవుతోంది. కోట్లాది మంది ప్రజల శ్వాసగా, ఆశగా ఎగసిపడిన మహోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు, ఖాకీల లాఠీ దెబ్బలకు ఎదురొడ్డి నిలిచిన విద్యార్థుల తెగింపు, జైలు గోడల మధ్య మగ్గిన క్రియాశీలక కార్యకర్తల నిశ్చయదారఢ్యం, తమ ఉద్యోగాలను, భవిష్యత్తును పణంగా పెట్టి రోడ్డెక్కిన ప్రభుత్వ ఉద్యోగుల సకల జనుల సమ్మె దృశ్యాలు చారిత్రక సత్యాలు. అలాగే గొంతులో తెలంగాణ ఆత్మను, బతుకును నింపుకొని పల్లెపల్లెనా చైతన్య రగిలించిన ప్రజా కళాకారుల విప్లవ గీతాలు, తమ కలాల నుంచి అక్షర శరాలను సంధించి ఉద్యమ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మేధావులు, రచయితలు, జర్నలిస్టులు, అన్నింటికీ మించి పల్లెల్లో, పట్టణాల్లో ఉద్యమ జ్యోతిని ఆర్పకుండా కాపాడిన సామాన్య శ్రామిక జనం---వీరందరి సమిష్టి రుధిర తర్పణాల, శ్వేద బిందువుల మహా సంకల్పమే నేటి భౌగోళిక తెలంగాణ ఆవిర్భావం. ఇట్టి విశిష్ట చారిత్రక నేపథ్యంలో, నాడు ఉద్యమ క్షేత్రంలో నిలిచిన అసలైన వీరులకు స్వరాష్ట్ర పాలనలో లభిస్తున్న గౌరవమెంత, సమాజం వారి పట్ల చూపవలసిన కృతజ్ఞత ఏది, వారిని గుర్తించడానికి అనుసరించాల్సిన హేతుబద్ధమైన ప్రమాణాలు ఏమిటి, అసలు ఈ దశాబ్ద కాలపు నిరీక్షణ తర్వాత ఉద్యమకారులు ఆశిస్తున్న నిజమైన ఆకాంక్షలు ఏమిటి అనే ప్రశ్నలు నేడు మరొక్కమారు సామాజిక, రాజకీయ వేదికలపై పెను సంచలనంగా మారాయి.

ఇటీవలి సార్వత్రిక ఎన్నికల సందర్భాన్ని పరిశీలిస్తే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించి కొన్ని నిర్దిష్టమైన, ఆకర్షణీయమైన హామీలను ప్రకటించి ఉన్న విషయాన్ని మనం గమనించవచ్చు. ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని నష్టపోయిన ప్రతి ఉద్యమ కారునికి నెలకు రూ. 25 వేల గౌరవ భృతిని అందజేయడం, నివసించడానికి 250 గజాల నివాస స్థలాన్ని కేటాయించడం, దాంతో పాటు సమాజంలో వారి హోదాకు తగిన ప్రభుత్వ గుర్తింపును, సమగ్ర సంక్షేమ పథకాలను వర్తింప జేస్తామని పాలకుల తరఫున వాగ్దానాలు వచ్చాయి. ఈ క్రమంలో కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, అర్హులైన నిజమైన ఉద్యమ కారులను నిష్పాక్షికంగా గుర్తించేందుకు వీలుగా సమస్త ప్రక్రియలో అత్యంత జటిలమైన, క్లిష్టమైన ప్రశ్న ఏమిటంటే---అసలు 'తెలంగాణ ఉద్యమకారుడు' అనే పదానికి సరైన నిర్వచనం ఏమిటి? నాడు ఉద్యమ మైదానంలో నిలిచిన ప్రతి ఒక్కరినీ ఏ కొలమానాలతో తూచాలి? ఏ ప్రాతిపదికన అర్హులను నిర్ధారించాలి? అనే విషయాలపై స్పష్టమైన, పారదర్శకమైన విధానం రూపకల్పన కాకపోతే ఈ ప్రక్రియ అనర్థాలకు దారితీస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

తెలంగాణ జాతీయ భావన అనేది ఏ ఒక్క రోజులోనో, ఏ ఒక్కరి పిలుపుతోనో అకస్మాత్తుగా ఉద్భవించినది కాదు. దీని వెనుక కొన్ని దశాబ్దాల సుదీర్ఘ అణచివేత, ఆ అణచివేతను బద్దలు కొట్టుకుంటూ వచ్చిన ప్రజా చైతన్య కిరణాలు ఉన్నాయి. చారిత్రకంగా చూస్తే 1952లో ముల్కీ నిబంధనల పరిరక్షణకై జరిగిన తొలిపోరాటం, 1969లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ, మల్లికార్జున్ వంటి నేతల ఆధ్వర్యంలో ఉవ్వెత్తున లేచిన తొలిదశ తెలంగాణ ఉద్యమం ఈ పోరాట విప్లవానికి గట్టి పునాదులు వేశాయి. ముఖ్యంగా 1969 ఉద్యమంలో దాదాపు 369 మంది విద్యార్థులు, యువకులు పోలీసుల తూటాలకు బలైపోయి అమరత్వానికి సరికొత్త అర్థాన్ని ఇచ్చారు. ఆనాటి పాలకుల క్రూరమైన అణచివేతకు ఆ ఉద్యమం తాత్కాలికంగా ఆగిపోయినట్లు కనిపించినప్పటికీ, తెలంగాణ ప్రజల గుండెల్లో మండుతున్న అస్తిత్వ నిప్పుకణికలు మాత్రం ఆరిపోలేదు. ఆ తర్వాత మలిదశ ఉద్యమానికి ఒక బలమైన రాజకీయ వేదికను, స్పష్టమైన గమ్యాన్ని నిర్దేశిస్తూ 2001లో కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించడం ఒక పెద్ద మలుపు. ఆ తదుపరి 2009 నవంబర్–డిసెంబర్ మాసంలో జరిగిన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వ విద్యాలయం వేదికలుగా విద్యార్థి లోకం సృష్టించిన పోరాట ప్రచండ జ్వాలలు ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియను అనివార్యం చేశాయి. 2011 సెప్టెంబర్–అక్టోబర్ నెలల్లో తెలంగాణ చరిత్రలోనే అత్యంత అపూర్వంగా, అద్భుతంగా సాగిన 42 రోజుల "సకల జనుల సమ్మె" యావత్ పరిపాలనా యంత్రాంగాన్ని శాసించి, కేంద్ర పాలకుల మెడలు వంచేలా చేసింది. మిలియన్ మార్చ్, సాగరహారం, రైల్ రోకో, వంటావార్పు, చలో అసెంబ్లీ, సడక్ బంద్ వంటి అసాధారణ ప్రజా నిరసన కార్యక్రమాలు కేవలం రాజకీయ సభలు కావు, అవి తెలంగాణ సమాజం యొక్క సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్వేచ్ఛ కోసం చేసిన బహుముఖ ఆయుధాలు.

ప్రత్యేక రాష్ట్ర సాధనకై జరిగిన ఈ మహా సంగ్రామంలో వేలాది మంది యువకులు, విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును బలిపెట్టారు. వివిధ పౌర సమాజ సంస్థల, మానవ హక్కుల వేదికల గణాంకాల ప్రకారం మలిదశ ఉద్యమంలో సుమారు 1,200 మందికి పైగా యువకులు ఆత్మబలిదానాలకు పాల్పడ్డారు. శ్రీకాంతాచారి, యాదిరెడ్డి, వేణుగోపాలాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య వంటి ఎందరో అమరుల పేర్లు వింటే నేటికీ తెలంగాణ గుండె ద్రవిస్తుంది.

ఈ అమరవీరుల త్యాగాల పునాదులపైనే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా తెలంగాణ సౌధం నిర్మితమైంది. అందువల్లనే, ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో అన్నిటికంటే ప్రథమంగా, అత్యున్నత ప్రాధాన్యతను నాటి అమరవీరుల కుటుంబాలకు అందించాలని, వారి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వమే సముచిత రీతిన సత్కరించి, వారి బాధ్యతను స్వీకరించాలని ప్రజాసంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ఈ గుర్తింపు ప్రక్రియలో ఎదురవుతున్న పెద్ద సవాలు ఏమిటంటే---ఉద్యమ సమయంలో కేవలం వేదికలపై కనిపించిన ప్రతి రాజకీయ నాయకుడిని, సభలకు జనాన్ని తరలించిన ప్రతి అనుచరుణ్ణి ఉద్యమకారుడిగా పరిగణించాలా? లేదా నిస్వార్థంగా జైలుకు వెళ్లి, తమ సర్వస్వాన్ని కోల్పోయిన వారిని గుర్తించాలా? అనే విషయంలో క్షేత్రస్థాయి పరిశీలన అత్యంత ఆవశ్యకం.

నిజమైన తెలంగాణ ఉద్యమకారుడిని గుర్తించడానికి కొన్ని శాస్త్రీయమైన, నిష్పాక్షికమైన ప్రమాణాలను ప్రభుత్వం ఖరారు చేయవలసి ఉంది. 1969 మరియు 2001 నుండి 2014 వరకు జరిగిన వివిధ పోరాటాలలో పోలీసుల అక్రమ కేసులు ఎదుర్కొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగినవారు, ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టాల కింద, ఇతర కఠిన సెక్షన్ల కింద జైలు శిక్ష అనుభవించినవారు, లాఠీచార్జీల వల్ల శాశ్వత అంగవైకల్యం పొందినవారు, విద్యార్థి జేఏసీ, ఉద్యోగ జేఏసీ, సింగరేణి, ఆర్టీసీ కార్మిక సంఘాల్లో చురుగ్గా ఉండి సస్పెన్షన్లకు, బదిలీలకు గురైన వారిని ప్రాథమిక జాబితాలోకి తీసుకోవాలి. అలాగే, వాణిజ్యపరమైన ప్రయోజనాలను



ఆశించకుండా కేవలం తెలంగాణ సిద్ధాంతాన్ని పల్లె ప్రజల నాడికి అనుగుణంగా ఒగ్గి, గద్దర్, గోరటి వెంకన్న, జయరాజ్, విమలక్కల స్ఫూర్తితో ఊరూరా తిరిగి చైతన్యపరిచిన ప్రజాకళాకారులు, గాయకులు, తమ కలాల ద్వారా ఉద్యమ భావజాలాన్ని సజీవంగా ఉంచిన జర్నలిస్టులు, మేధావుల సేవలను విస్మరించడానికి వీల్లేదు. ఈ గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా, అధికార పక్ష, ప్రతిపక్షాల పక్షపాతాలకు అతీతంగా కేవలం పారదర్శకత మాత్రమే ఏకైక ప్రాతిపదిక కావాలి.

ఈ పరిశీలన అంతా పక్కా ఆధారాలతో కూడి ఉండాలి. ఆనాటి పోలీసు రికార్డులు, కోర్టు తీర్పుల ప్రతులు, జైలు రిజిస్టర్ నమోదు వివరాలు, సమకాలీన దినపత్రికల్లో వచ్చిన వార్తా కథనాలు, ఫోటోలు, వీడియో సాక్ష్యాలు, ఉద్యమ జేఏసీల అధికారిక ధ్రువీకరణ పత్రాలు మరియు స్థానిక గ్రామ సభల ద్వారా పౌర సమాజం ఆమోదించిన సిఫార్సులు వంటి బహుళ ఆధారాలను సేకరించి, ఒక సమగ్ర స్క్రీనింగ్ కమిటీ ద్వారా వీటిని వడపోత చేయాలి. ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రాథమిక అర్హుల జాబితాను ప్రతి మండల, జిల్లా కార్యాలయాలలోనూ, డిజిటల్ వెబ్‌సైట్ల లోనూ బహిరంగంగా ప్రదర్శించి, ప్రజల నుంచి అభ్యంతరాలను, సవరణలను స్వీకరించాలి. ఆ తర్వాతే తుది జాబితాను ఖరారు చేస్తే, ఎలాంటి అర్హత లేని నకిలీ వ్యక్తులు ఈ వ్యవస్థలోకి చొరబడకుండా అడ్డుకోవచ్చు. నాడు ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారు, లేదా ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని వారు రాజకీయ సిఫార్సులతో ప్రవేశిస్తే, అది ఉద్యమ ఆత్మను అవమానించడమే అవుతుంది.

ఇక్కడ మనం లోతుగా విశ్లేషించాల్సిన ముఖ్యమైన విషయమేమిటంటే, దశాబ్ద కాలంగా నిరీక్షిస్తున్న నిజమైన ఉద్యమకారులు ప్రభుత్వం నుంచి ఆశిస్తున్నది కేవలం కొన్ని వేల రూపాయల నగదు సహాయమో, లేదా కొన్ని గజాల భూమినో మాత్రమే కాదు. వారు అన్నింటికంటే మిన్నగా కోరుకుంటున్నది సమాజం నుండి, పాలకుల నుండి లభించాల్సిన "అధికారిక గుర్తింపు మరియు ఆత్మగౌరవం". తాము రక్తం చిందించి సాధించుకున్న రాష్ట్రంలో తమ ఉనికిని గుర్తించాలనేది వారి కనీస తపన. ఇందుకోసం ప్రతి జిల్లా కేంద్రంలోనూ తెలంగాణ ఉద్యమ స్మారక భవనాలను నిర్మించి, అందులో ఆయా జిల్లాల్లో ఉద్యమాన్ని నడిపిన వీరుల జీవిత విశేషాలను నిక్షిప్తం చేయాలి. రాష్ట్ర రాజధానిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక భవ్యమైన "తెలంగాణ ఉద్యమ చారిత్రక మ్యూజియం" ఏర్పాటు చేసి, 1952 నుండి 2014 వరకు జరిగిన సమస్త పోరాటాల దృశ్య శ్రవణ ఆధారాలను, పత్రాలను భద్రపరచాలి. అంతేకాకుండా, కాబోయే తరాలకు ఈ వీరోచిత చరిత్ర తెలిసేలా పాఠశాల, కళాశాల స్థాయి పాఠ్యపుస్తకాలలో తెలంగాణ ఉద్యమ చరిత్రను ఒక ప్రత్యేక సబ్జెక్టుగా చేర్చి, నిష్పాక్షికంగా బోధించాలి.

ఈ గౌరవంతో పాటు, వృద్ధాప్యంలోనో, అనారోగ్యంతోనో బాధపడుతున్న నిరుపేద ఉద్యమకారులకు ఉచిత కార్పొరేట్ వైద్య సదుపాయాన్ని కల్పించేలా ప్రత్యేక హెల్త్ కార్డులు జారీ చేయాలి. నాటి పోరాటాల వల్ల చదువులు మధ్యలో ఆగిపోయి, ఉద్యోగాలు లేక నేటికీ కూలీ పనులు చేసుకుంటున్న నాటి విద్యార్థి నాయకులకు, వారి పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలు, ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఉద్యమకారుల త్యాగాలను కేవలం వార్షిక ఉత్సవాల రోజున ఇచ్చే ఉపన్యాసాలకో, పూలదండలకో పరిమితం చేయకుండా వారి జీవితాలకు ఆర్థిక, సామాజిక భద్రతను కల్పించినప్పుడే స్వరాష్ట్ర కల సాకారమవుతుంది.

తెలంగాణ సమాజానికి ఈ ఉద్యమం కేవలం ఒక భౌగోళిక సరిహద్దుల మార్పిడి కాదు; అది ఒక సాంస్కృతిక పునరుజ్జీవనం, అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక. ఈ అపురూపమైన ప్రజా చరిత్ర కాలగర్భంలో కలిసిపోకుండా ఉండాలంటే, నాటి ఉద్యమకారుల నోటి నుండి వచ్చిన వాస్తవ అనుభవాలను, ఆనాటి పోరాట జ్ఞాపకాలను డిజిటల్ ఆర్కైవ్స్ (ణఱస్త్రఱ్‌ష్ట్రశ్రీ్ాతీషష్ట్రఱఙవం) రూపంలో రికార్డు చేసి భద్రపరచాలి. రాష్ట్రంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలైన ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు వర్సిటీలలో "తెలంగాణ ఉద్యమ అధ్యయన పీఠాలు" (జవత్‌తీవం టశీతీ ఏవశ్రీఖఅస్త్రుఅఖ వీశీజవవఎవత్‌హ్‌బసఱఅవం) స్థాపించి, నూతన పరిశోధనలను ప్రోత్సహించాలి. ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా, క్షేత్రస్థాయిలో జరిగిన సామాజిక మార్పులపై నిరంతర అధ్యయనం జరగాలి.

నాడు తెలంగాణ జనం చూపిన అసమాన ఐక్యత, అపూర్వ త్యాగనిరతి వల్లే నేడు ఈ నేల సగర్వంగా నిలబడింది. నాడు లాఠీ దెబ్బలకు వెరవక, తుపాకీ గుళ్లకు భయపడక సింగిడిలా ఎగసిపడిన ఉద్యమకారులను ఆదరించడం, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం అనేది పాలకుల కరుణా కటాక్షం కాదు, అది ఈ సమాజం వారికి చెల్లించాల్సిన చారిత్రక రుణం. ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ కోణాలను పక్కనబెట్టి, అత్యంత పారదర్శకమైన, పటిష్టమైన విధానం ద్వారా అర్హులైన ప్రతి ఒక్క ఉద్యమకారునికి న్యాయం చేకూర్చాలి. అలా చేసినప్పుడే, అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరుతుంది, స్వరాష్ట్ర సాధన కోసం సర్వస్వాన్ని ధారపోసిన యోధులకు నిజమైన కృతజ్ఞత లభిస్తుంది. నాటి పోరాటాల పునాదులపై నిర్మితమవుతున్న నవ తెలంగాణ భవిష్యత్తు అప్పుడే మరింత ఉజ్వలంగా, కీర్తిమంతంగా భాసిల్లుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల ,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
13-7-2026

# పెండింగ్ డీఏలు విడుదల చేసి పీఆర్సీ అమలు చేయాలి

కరీంనగర్‌లో డీటీఎఫ్ 16వ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి డీటీఎఫ్ డిమాండ్




**కరీంనగర్, జూలై 12(నినాదం):** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల డీఏలను విడుదల చేసి, వెంటనే పీఆర్సీ అమలు చేయాలని డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున కరీంనగర్‌లోని కృషి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి అధ్యక్షతన నిర్వహించిన డీటీఎఫ్ 16వ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రాంమోహన్ వార్షిక నివేదికను సమర్పించారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీ బకాయిలు, గ్రాట్యుటీ, పెన్షన్ కమ్యుటేషన్, సాధారణ భవిష్య నిధి, సెలవుల నగదీకరణ, ప్రభుత్వ ఉద్యోగుల బీమా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవిత బీమా తదితర బకాయిలను విడతల వారీగా కాకుండా ఒకేసారి చెల్లించాలని అటుకుల శ్రీనివాస్ రెడ్డి కోరారు. అలాగే విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, సాధారణ భవిష్య నిధి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవిత బీమా తదితర పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి బి. శ్యాం మాట్లాడుతూ జీవో 25లో ఉన్న లోపాలను సవరించిన తర్వాతే అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు సెక్షన్ల ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం ఉండాలని సూచించారు. అలాగే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలను వెంటనే పంపిణీ చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారం తొలగించి, ప్రతి పాఠశాలకు నైపుణ్యం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని కోరారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎం. రఘుశంకర్ రెడ్డి విద్యాశాఖలో ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి, ఉప విద్యాధికారి తదితర పోస్టులను పదోన్నతుల ద్వారా తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లా కౌన్సిలర్లు, మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కీడు సోకిందని.. ఊరంతా ఖాళీ



**జమ్మికుంట, జూలై 12 (సింగిడి):** కీడు సోకిందని ఊరంతా ఖాళీ చేసిన సంఘటన కరీంనగర్ జిల్లాజమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో చోటు చేసుకుంది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 13, 14 వార్డులో గత నెల రోజుల వ్యవధిలో వరస మరణాలు సంభవించి చాలామంది మృతి చెందడంతో కీడు సోకిందని భావించి కుల పెద్ద మనుషులంతా కీడు గంటలకు వెళ్లాలని గత మూడు రోజుల క్రితం డప్పు చాటింపు వేయించారు. దీనిలో భాగంగా తెల్లవారుజామునే వార్డు ప్రజలు అందరూ కలిసి వార్డును వదిలేసి సమీప గ్రామమైన ఇల్లందకుంటకు వెళ్లి అక్కడే భోజనాలు చేసి సాయంత్రం వరకు అక్కడే ఉండి చీకటి పడ్డ తర్వాత ఇంటికి చేరుకున్నారు. గతంలో ఇదే మాదిరిగా మృతి చెందడంతో కీడువంటలకు వెళ్లడం వల్ల మరణాలు ఆగిపోవడం జరిగిందని ఆ నమ్మకంతోనే కీడు వంటలకు వెళ్లామని పలువురు కాలనీవాసులు తెలిపారు.

## 42 ఏళ్ల తర్వాత ఎలగందుల పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం

1984 పదో తరగతి విద్యార్థుల కలయికలో బాల్యస్మృతుల పునర్స్మరణ..

ప్రతి ఏడాది సమావేశాలు, సామాజిక సేవకు సంకల్పం



**కరీంనగర్, జూలై 12(సింగిడి):** కరీంనగర్ జిల్లా ఎలగందుల గ్రామానికి చెందిన 1983--84 విద్యాసంవత్సరపు పదో తరగతి (ఎస్ఎస్‌సీ) బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రేకుర్తిలోని ల్యాంప్స్ వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా జరిగింది. పాఠశాల విడిచి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకుని బాల్యస్మృతులను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2010లో తొలి సమ్మేళనం నిర్వహించి తమకు విద్యాబోధ చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. 16 ఏళ్ల అనంతరం మళ్లీ కలుసుకోవడం స్నేహబంధాలను మరింత బలోపేతం చేసిందన్నారు. ఇకపై ప్రతి ఏడాది ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధ చేసిన ఆర్. వెంకటయ్య, కొండలరావు, నారాయణరెడ్డి ఉపాధ్యాయుల సేవలను పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా స్మరించుకుని, వారి ఆశీస్సులతో జీవితంలో సాధించిన విజయాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనాల కిషన్ (ఏఎస్పీ), మామిడి రమేష్ (ఎన్‌టీపీపీ), కోటేశ్వర్ (కార్మిక శాఖ అధికారి), జి. శ్రీనివాస్ (డీఏఓ), రాచమల్ల సుగుణాకర్, ఆంజనేయులు, ఉమ్మర్ అలీ, స్వామి, ఉమాదేవి, వనజ, శాంత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధునికీకరణకు కార్యాచరణ

పాలకవర్గ సమావేశంలో 11 కీలక తీర్మానాలు..

రైతులకు మెరుగైన సేవలే లక్ష్యమని చైర్మన్ ఆకుల నర్సయ్య



**కరీంనగర్, జూలై 12(సింగిడి):** కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం చైర్మన్ ఆకుల నర్సయ్య అధ్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డు అభివృద్ధి, రైతులు, వ్యాపారులు, హమాలీలకు మెరుగైన సౌకర్యాల కల్పన, మౌలిక వసతుల విస్తరణ, ఆధునికీకరణ చర్యలపై విస్తృతంగా చర్చించి 11 కీలక అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. సమావేశంలో మార్చి, ఏప్రిల్, మే నెలల ఆదాయ--వ్యయ వివరాలను ఆమోదించారు. తెలంగాణ ప్రభుత్వం, హరేకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం కోసం ఏర్పాటు చేయనున్న కేంద్రీకృత వంటశాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండేళ్లపాటు షెడ్డు కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే మార్కెట్ యార్డులో సీసీ కెమెరాల మరమ్మతులు, మహాత్మా గాంధీ టోకు కూరగాయల మార్కెట్ పునరుద్ధరణ, పండ్ల మార్కెట్‌లో కూలిన ప్రహరీ గోడ స్థానంలో కొత్త గోడ నిర్మాణం, నూతన మరుగుదొడ్ల నిర్మాణం, కార్యాలయానికి కొత్త ఫర్నిచర్ కొనుగోలు, గోదాముల నిర్మాణానికి భూమి కేటాయింపు, నిర్వహణ పనులు, సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు, పండ్ల మార్కెట్‌లో నూతన దుకాణ సముదాయం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ తీర్మానాలను దశలవారీగా అమలు చేసి మార్కెట్ యార్డును ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు రైతులు, వ్యాపారులకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు వేగవంతం చేయాలని చైర్మన్ ఆకుల నర్సయ్య అధికారులను ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ కార్యదర్శులు ఓదెలు, సయ్యద్ హమీద్ అలీ, పాలకవర్గ సభ్యులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బోనాల శ్రీనివాస్, ఖాజా, రుద్ర రాము, మీసాల శంకర్, తపట్ల రాజు, జగ్గని కనకయ్య, రావణవేణి సంపత్, కాసవేణి భూమయ్య, మాలోతు మాలతి, శివనాధుని వెంకటేశ్వర్లు, పల్లా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందించే వరకు ఉద్యమం ఆగదు

14వ రోజుకు చేరిన సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు




**గోదావరిఖని, జూలై 12(సింగిడి):** కోల్ ఇండియాతో సమానంగా పే అప్‌గ్రేడేషన్, పెండింగ్ పీఆర్‌పీ బకాయిల విడుదలతో పాటు అధికారుల న్యాయమైన హక్కుల. తమ డిమాండ్లపై రాష్ట్రప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించే వరకు ఉద్యమాన్ని విరమించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) ఆర్జీ-1 ఏరియా ఆధ్వర్యంలో రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు ఆదివారం 14వ రోజుకు చేరుకున్నాయి... దీక్షలో ఎ. రవి (అడిషనల్ మేనేజర్, జీడీకే సీఎమ్), కట్ట శ్రీధర్ (ఆర్ అండ్ డీ, ఆర్జీ-1 జీఎం కార్యాలయం), రవీందర్ (సీనియర్ పర్సనల్ ఆఫీసర్, జీడీకే-11 ఇంక్లైన్), జె. శ్రీనివాస్ (సీనియర్ పర్సనల్ ఆఫీసర్, సింగరేణి ఏరియా ఆస్పత్రి) పాల్గొన్నారు.

# ఓటరు నమోదు, సవరణకు బీఆర్ఎస్ ప్రత్యేక సహాయ కేంద్రాలు

జూలై 24లోపు ప్రతి అర్హుడి ఓటు హక్కు భద్రపరచుకోవాలి

మాజీ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, జులై 12(సింగిడి):** ఓటరు నమోదు, సవరణల ప్రక్రియను వేగవంతం చేయడానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. నగరంలోని కిసాన్‌నగర్, చింతకుంట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు సవరణ సహాయ కేంద్రాలను మాజీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ఓటరు నమోదు, సవరణ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రజలకు సహకారం అందించడమే ఈ కేంద్రాల ఉద్దేశమని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం, బూత్ స్థాయి అధికారుల సమన్వయ లోపంతో నగరంలో ఇప్పటివరకు కేవలం 14 శాతం మాత్రమే సవరణ ప్రక్రియ పూర్తైందన్నారు. జూలై 24లోపు మిగిలిన ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండగా, ఆన్‌లైన్ సేవల్లో సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నగరంలో 10 ప్రత్యేక సహాయ కేంద్రాల ద్వారా ఉచితంగా ఆఫ్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ, సవరణ సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ కుమార్, మాజీ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కార్పొరేటర్లు ఎడ్ల సరిత అశోక్, కంసాల శ్రీనివాస్, మేచినేని అశోక్‌రావు, ఐలెందర్ యాదవ్, సుంకి శాల సంపత్‌రావు, నాయకులు నేతి రవివర్మ, మిడిదొడ్డి నవీన్, పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, కమల్ గౌడ్‌తో పాటు వివిధ డివిజన్లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్ అండ్ బి శాఖను దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి, జులై 12(సింగిడి):** రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖను అన్ని రంగాల్లో నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా ,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 76 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నార్కట్‌పల్లి--మునుగోడు సేతుబంధు (సీఆర్ఐ) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెరుగైన రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు, సాగునీరు, వ్యవసాయం, తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎక్కువ స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోనే ధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్గొండ జిల్లా అని అన్నారు. నార్కట్‌పల్లి--మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి నార్కట్‌పల్లి ప్రాంతాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. నార్కెట్ పల్లి మండలంలో 600 కోట్లతో హ్యాం రోడ్లను,4000 కోట్లతో రాష్ట్రంలో అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2028లో ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్పల్లి మండల ప్రజలకు తాగునీరు, సాగు నీరు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్బి చంద్రశేఖర్,సేతు బందు సిఆర్ఐఎఫ్ చీఫ్ వసంత నాయక్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత శారీరక దృఢత్వంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ఐరన్ డిస్ట్రిక్ట్ స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ స్టూడియో జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూలై 12 (సింగిడి):** నేటి యువత శారీరక దృఢత్వంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి డివిజన్‌లోని మారుతీనగర్‌లో ఎల్‌కే హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరన్ డిస్ట్రిక్ట్ స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ స్టూడియో జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఆరోగ్యం, ఫిట్నెస్ కి ప్రాధాన్య ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఫిట్‌నెస్ కేంద్రాలు యువతకు మరింత ఉపయోగకరంగా ఉంటాయని, ఇటువంటి సంస్థలు సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కేంద్రం ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు నిఖిల్ భరత్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చిన్న యాదవ్, ప్రభాకర్ గౌడ్, కేబుల్ రమేష్, గౌస్, ఇమ్రాన్, తులసి సురేష్, పిట్టల శ్రీనివాస్, విజయ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, మణిరత్నం, జంగరాజు, ఉపేందర్, శ్రీకాంత్, వైశాలి, కవిత, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కంటి చూపునకు భరోసా

- పేదోడి కళ్లల్లో వెలుగులు నింపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**ఆమనగల్లు, జూలై 12(సింగిడి):** తలకొండపల్లిలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో 7,000 మందికి పైగా హాజరుకాగా, 4,300 మందికి పరీక్షలు నిర్వహించారు. సుమారు 3,000 మందికి కంటి అద్దాలు, 153 మందికి ఉచితంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు చేశారు. ఈ సేవా కార్యక్రమం పేదలకు కొత్త జీవితాన్ని ఇచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సెప్టెంబర్‌లో కడ్తల్‌లో 6వ శిబిరం నిర్వహిస్తామని రాఘవేందర్ రెడ్డి ప్రకటించారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిచే ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం అందరికి విజయవంతంగా సేవలు అందించి ముగింపు కార్యక్రమం పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని .ప్రజల ప్రేమ, నమ్మకం, ఆశీర్వాదాలే ఈ క్యాంప్ విజయానికి నాకు అతిపెద్ద భరోసా అన్నారు. శిబిరానికి వేలాది మంది ప్రజలు విశ్వాసంతో వచ్చిన క్షణాలు జీవితంలో మరచిపోలేని అనుభూతి, ప్రతి పేద కుటుంబంలో వెలుగు నింపాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. కంటిచూపు పొందిన ప్రతి ఒక్కరి ఆనందమే నాకు లభించిన గొప్ప బహుమతి,నాపై నమ్మకం ఉంచి ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన తలకొండపల్లి మండల ప్రజలకు, వైద్య బృందానికి, సేవా కార్యక్రమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసేవే నా ధ్యేయం మీ ఆశీర్వాదాలతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి గత పది రోజులుగా హాజరై విజయవంతం కావడానికి సహకరించిన మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు, నాయకులకు,కార్యకర్తలకు శ్రేయోభిలాషులందరికీ, మీడియా మిత్రులకు, శంకర నేత్రాలయ వైద్య బృందానికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. శంకర నేత్రాలయ వైద్యులు డా. అలెగ్జాండర్, పల్లవి, సలీల్ గారితో పాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి,శ్రీరాములు, రఘు, యాదయ్య, మల్లేష్ ,విజయ్, శ్రీపతి, శేఖర్, శ్రీను,శివ కాకి, భాస్కర్, మహేష్, సాయి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో నవాబ్‌పేట విద్యార్థుల సత్తా




**వికారాబాద్, జూలై 12(సింగిడి):** చెన్నైలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026 పోటీల్లో వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి ట్రోఫీలు సాధించారు. ఈ పోటీలు కారాటే ఫౌండేషన్ మలేషయా ఆధ్వర్యంలో ప్రపంచ కరాటే కాన్ఫెడరేషన్ అనుబంధంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశంలోని 10 కి పైగా రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొనగా, మలేషియాతో పాటు మరో నాలుగు దేశాలకు చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుంచిఎస్ ఎస్ కె ఐ జట్టు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచింది. ఇందులో వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకున్నారు. చిట్టిగిద్ద గ్రామానికి చెందిన బి. సిద్ధీక్ష కటా విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ట్రోఫీని అందుకుంది. అదే గ్రామానికి చెందిన ఎం. శివసాయి 15 ఏళ్ల బాలుర కటా విభాగంలో ప్రథమ స్థానం సాధించి ట్రోఫీని కైవసం చేసుకున్నాడు. అలాగే పులుమామిడి గ్రామానికి చెందిన జె. మనీష్ గౌడ్ కుమిటే విభాగంలో ప్రతిభను చాటి ట్రోఫీని గెలుచుకున్నాడు. విద్యార్థుల ఈ విజయంపై మాస్టర్ మహేష్, గ్రాండ్ మాస్టర్ అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎన్యుమరేషన్... ఫారాల పంపిణీ స్వీకరణ వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచన

**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 12 (సింగిడి):** ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు. ఆదివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని కూకట్పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరుగుతున్న సర్ ప్రక్రియను జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యవేక్షించాలి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లు ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వడంలోనూ అదే విధంగా పూరించిన ఫారాలను తీసుకోవడంలోనూ పూర్తి బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఫారాలు పూరించడంలో ఓటర్ల సందేహాలను నివృత్తి పరుస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. సర్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే తీసుకున్న ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సూపర్వైజర్లకు అందించాలని బిఎల్ఓ లను ఆదేశించారు అంతకుముందు కూకట్పల్లిలోని 371, 372, 373, 374 పోలింగ్ స్టేషన్లలో నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ మరియు డిజిటలైజేషన్ ప్రక్రియలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ఓటర్ల తో నేరుగా మాట్లాడుతూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాలను ఏ విధంగా పూరించాలనే అంశంపై అవగాహన కల్పించారు.



సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
13-7-2026

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడి వివాహ వేడుకలు



**అల్వాల్, జూలై12 (సింగిడి):**కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు (అల్వాల్ సర్కిల్ ) శేఖర్ సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవ వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి నిమ్మ కృష్ణ గౌడ్ మల్లెల శివ రాజసింహారెడ్డి నాగేశ్వరరావు మహిళా నాయకురాళ్ళు వీనస్ మేరీ భబిత లావణ్య సరోజ పెద్ద ఎత్తున హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## సిఆర్పిఎఫ్ క్యాంపస్‌లో... అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్

### సిఆర్పిఎఫ్ డిఐజిపి డాక్టర్ బి. వీర్రాజు




**జవహర్ నగర్, జూలై 12 (సింగిడి):** సిఆర్పిఎఫ్ క్యాంపస్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కు ఎంపికైందని నిరుద్యోగ యువతీ యువకులకు చక్కటి అవకాశం అని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిఆర్పిఎఫ్ డిఐజిపి డాక్టర్ బి. వీర్రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఇంటర్ మధ్యలో చదువు ను ఆపేసిన వారికి సువర్ణ అవకాశమని దూరవిద్య ద్వారా చదువును కొనసాగించవచ్చు అని తెలిపారు. బిఎ, బీకాం, బీఎస్సీ తదితర డిగ్రీ కోర్సులు ఏర్పాటు చేశారన్నారు. స్టడీ సెంటర్ కు కోఆర్డినేటర్ గా సిఆర్పిఎఫ్ వైస్ ప్రిన్సిపల్ హరిశంకర్ ను నియమించారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 31 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు సిఆర్పిఎఫ్ గ్రూప్ సెంటర్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారిని సంప్రదించాలని కోరారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

### ఆమనగల్ బ్లాక్ అధ్యక్ష కార్యదర్శులు దరువుల శంకర్



**ఆమనగాల్లు, మే 12(సింగిడి):** జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమనగల్ టిడబ్ల్యూజే బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టులకు ఇవ్వవలసిన అక్రిడేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం నాన్చివేస్తుందని అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు . జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులలో కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలోనే పనిచేస్తున్నాయని గతంలో కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం హెల్త్ కార్డులు ఉపయోగపడేదని ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రిలో జర్నలిస్టులకు వైద్యం అందడం లేదని వారన్నారు. జర్నలిస్టులకు ఇవ్వవలసిన ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు క్లారిటీ ఇవ్వలేదని వెంటనే జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం చొరవ చూపి వారికి న్యాయమైన సమస్యలపై పరిష్కారం చూపాలని సందర్భంగా వారు తెలిపారు. జర్నలిస్టులందరి సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 13న సోమవారం నాడు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆమనగల్లు బ్లాక్ స్థాయిలోని జర్నలిస్టులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పేదింటి వివాహానికి సహాయం



**ఆమనగల్లు, జులై 12(సింగిడి):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తండాలో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సభావట్ శారద-శ్రీను నాయక్ దంపతుల కుమార్తె సంధ్య వివాహం కోసం కౌన్సిలర్, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము బియ్యం అందజేశారు. పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో నీటి సంరక్షణపై ప్రత్యేక అవగాహన, ప్రతిజ్ఞ



**ఆమనగల్లు, జూలై 12(సింగిడి):** ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి, చైర్పర్సన్ యన్. పత్య నాయక్ ఆధ్వర్యంలో 'జల్ సంచాయ్ జన్ భాగీదారి' కార్యక్రమం నిర్వహించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టడం, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి వృథాను అరికట్టడంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. నీటి పొదుపును ప్రజా ఉద్యమంగా మార్చాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, వార్డ్ ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

### ఓజీ ఫిట్‌నెస్ స్టూడియో ఫిట్ కోదాడగా తీర్చిదిద్దాలి

### ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణకు వ్యాయామం ఎంతో అవసరం

### ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**కోదాడ ,జూలై 12(సింగిడి):** పట్టణంలో యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, క్రమశిక్షణ, ఏకాగ్రత, నిరంతర సాధనే విజయానికి పునాది అని కోదాడ ఎమ్మెల్యే నలమాడ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడలోని ఈషా ఇన్‌స్పైర్ భవనంలో ప్రారంభమైన ఓజీ ఫిట్‌నెస్ స్టూడియోను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణకు వ్యాయామం ఎంతో అవసరమని, యువతతో పాటు మహిళలు, ఉద్యోగులు కూడా ప్రతిరోజూ కొంత సమయం శారీరక దృఢత్వానికి కేటాయించాలని సూచించారు. ఆరోగ్యకరమైన శరీరం, దృఢమైన మనసు ఉంటేనే సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. స్టూడియో నిర్వాహకులు కోదాడ ను ఫిట్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అత్యాధునిక సదుపాయాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. వ్యాయామం కేవలం శరీరాకృతికే కాకుండా ఆత్మవిశ్వాసం, మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణను పెంపొందిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకుని ఫిట్‌నెస్‌ను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జిమ్ సెంటర్ లు యువత భవిష్యత్తు ను తీర్చి దిద్దేవిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు వైస్ చైర్మన్ మల్లీశ్వరి, టిపీసీసీ డెలిగేట్ లక్ష్మీ నారాయణ రెడ్డి, కౌన్సిలర్ లు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి కాంగ్రెస్ నాయకులు సామినేని రమేష్ స్టూడియో నిర్వాహకులు, ఆలేటి రాంబాబు,డాక్టర్ సురేష్, నవీన్, ఖాజా హుస్సేన్,, ఫిట్‌నెస్ ట్రైనర్లు,, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొట్లాడి సాధించిన తెలంగాణలో.... కంపుతో జనజీవనం అస్తవ్యస్తం








- డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని... పాదయాత్రలతో ప్రజా చైతన్యం
- పిఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య

**జవహర్ నగర్, జూలై 12 (సింగిడి):** కొట్లాడి తెచ్చిన తెలంగాణలో డంపింగ్ యార్డ్ ప్రాంతాల ప్రజలు కంపు భరించలేక జనజీవనం హస్తవ్యస్తమవుతుందని గాలి నీరు నేల పూర్తిగా విష తుల్యమవుతున్నా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం డంపింగ్ పై నోరు మెదప పోవడం సిగ్గుచేటని పిఓడబ్ల్యు జాతీయ నాయకురాలు సంధ్య దుయ్యబట్టారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక సాధన కమిటీ పిలుపులో భాగంగా న్యూ డెమోక్రసీ నాయకురాలు పోరాట కమిటీ కో- కన్వీనర్ అనురాధ ఆధ్వర్యంలో ఆదివారం జవహర్ నగర్ లోని గిరిప్రసాద్ నగర్ లో పాదయాత్రల తో ప్రజా చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంధ్య హాజరై మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ప్రాంతాల్లోని 100 బస్తీల ప్రజల అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించి డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలతో కాలనీలో ఇంటింటికి తిరుగుతూ డంపింగ్ భూతంపై ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ఈనెల 26న శాస్త్రవేత్తలతో జరిగే భారీ ప్రజా అవగాహన సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్షావలి, లలిత యాదవ్, అంబికా, స్వరూప, సరిత జ్యోతి, మీరా, అరుణక్క, శ్రీదేవి, సావిత్రి, సుబ్రహ్మణ్యం పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటరు సవరణ ప్రక్రియపై కార్యకర్తలు ప్రత్యేకదృష్టి సారించాలి

### బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి

**వేములపల్లి, జులై 12: (సింగిడి):** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అన్నపరెడ్డిగూడెం, బుగ్గబావిగూడెం, వేములపల్లి గ్రామాలలో సాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు నమోదు కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించారు. స్థానిక పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయా పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ, మార్పులు చేర్పుల ప్రక్రియను నిశితంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోలి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో గ్రామాలలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన నవ యువతీ యువకుల పేర్లను ఓటరు జాబితాలో చేర్పించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కొత్త ఓటు నమోదుకు సంబంధించిన 'సర్' ఫారాల భర్తీ ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఉంటే, కార్యకర్తలు వారికి సరైన దిశానిర్దేశం చేసి ఓటు హక్కు వచ్చేలా చురుగ్గా పనిచేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ఏ ఒక్క అర్హుడూ ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి బూత్ పరిధిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ ప్రెసిడెంట్ పెదమాం భరత్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు జవ్వాజి సత్యనారాయణ, నాయకులు పెదమాం వెంకన్న, నిమ్మల జాన్ రెడ్డి, పగిడిపల్లి సోమయ్య, కోట్ల శంకర్ రెడ్డి, శంకర్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.



## పద్మశాలిపురంలో భక్తి పారవశ్యం..

### అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించిన మహిళలు!



**రాజేంద్రనగర్,జులై 12 (సింగిడి):**రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నూతన ధ్వజస్తంభ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణలో భాగంగా నూతనంగా ప్రతిష్ఠించిన ధ్వజస్తంభానికి అర్చకులు వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం మహిళలు నిష్ఠతో తయారు చేసిన సంప్రదాయ బోనాలను తలపై ఎత్తుకుని ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయంలో మంగళహారతులు, తీర్థప్రసాద వితరణతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ మహోత్సవానికి మైలార్‌దేవ్‌పల్లి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### ఆన్లైన్ మోసాలు.. మైనర్ డ్రైవింగ్ పట్ల....

## అవగాహన కలిగి ఉండాలి

### జవహర్ నగర్ ఎస్‌హెచ్‌ఓ సైదులు





**జవహర్ నగర్, జూలై 12 (సింగిడి):** సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ మోసాలు సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ సైదులు ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఆదివారం డిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ఏఆర్ సిబ్బందితో కలిసి జవహర్ నగర్ లోని రిజిస్ట్రేషన్ కాలనీలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో మూడు గంజాయి హాట్స్పాట్లను గుర్తించినట్లు, తనిఖీల్లో భాగంగా మూడు వాహనాలను అదుపులోకి తీసుకున్నామని ఒక బుజింగ్ కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరము వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాలలో అత్యంత జాగ్రత్త అవసరమన్నారు . మైనర్లకు తమ వాహనాలను ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని తెలిపారు. సమాజంలో డ్రగ్స్ సంస్కృతి విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. కాలనీలో భద్రతా పరమైన చర్యల కోసం కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలను అదుపులోకి తీసుకొని రావచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయానికి రూ.1.01 లక్షల విరాళం



**చేవెళ్ల, జులై 12(సింగిడి):** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దెల చింటూ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అన్న, చేవెళ్ల మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ మధ్యల శ్రీనివాస్ ఉదారత చాటుకున్నారు. చేవెళ్ల శ్రీ మల్లన్న దేవాలయ నిర్మాణ పనుల కోసం రూ. 1,01,166/- విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మధ్యల శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమాజ సేవతో పాటు దైవ సేవ ప్రతి ఒక్కరి బాధ్యతని, మల్లన్న ఆశీస్సులతో ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. భారీ విరాళం అందించిన శ్రీనివాస్‌ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. అలాగే జన్మదినం జరుపుకుంటున్న మద్దెల చింటూకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆశీర్వదించారు.

అతివ Athiva
Singidi
సోమవారం
13-7-2026

# బొప్పాయి పైనాపిల్.. ఏది బెస్ట్..?



వేసవిలో వేడి, జీర్ణక్రియ మందగించడం వల్ల కడుపు ఉబ్బరం సాధారణ సమస్యగా మారుతుంది. సమ్మర్‌లో చాలా మందిలో వచ్చే ఉదర సంబంధిత సమస్యలలో ప్రధానమైనది బ్లోటింగ్ (కడుపు ఉబ్బరం). దీనిని తగ్గించడంలో బొప్పాయి , పైనాపిల్ రెండూ అద్భుతంగా పనిచేస్తాయి. అయితే, వీటిలో ఏది ఎక్కువ ప్రభావవంతమైనదో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే..





**బొప్పాయి** : బొప్పాయిలో పాపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తీసుకునే మాంసాహారం లేదా ఇతర ప్రోటీన్లను త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. బొప్పాయిలో ఫైబర్ (పీచు పదార్థం) మరియు నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది పేగుల కదలికను మెరుగుపరిచి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. క్రమం తప్పకుండా బొప్పాయి తినడం వల్ల జీర్ణక్రియ క్రమబద్ధీకరించబడుతుంది.

అనాసపండు (Pineapple): అనాసపండులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ మిశ్రమం ఉంటుంది. ఇది కేవలం జీర్ణక్రియకే కాకుం డా, పొట్టలో కలిగే అసౌకర్యాన్ని, వాపును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అనాసపండు తిన్న వెంటనే జీర్ణ ప్రక్రియ వేగవంతమవుతుంది. కాబట్టి భారీ భోజనం తర్వాత వచ్చే ఉబ్బరానికి ఇది తక్షణ పరిష్కారం.

**ఏది ఎప్పుడు ఎంచుకోవాలి?:**

భోజనం చేసిన తర్వాత కడుపు భారంగా, ఉబ్బరంగా అనిపిస్తే అనాసపండు ముక్కలను తీసుకోవడం ఉత్తమం. ఇది ఆహారాన్ని త్వరగా విచ్ఛిన్నం చేస్తుంది. లేక మీకు నిరంతరం గ్యాస్ లేదా జీర్ణ సమస్యలు ఉంటే, ప్రతిరోజూ ఉదయం బొప్పాయిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థను దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా ఉంచుతుంది.

వేసవిలో ఈ రెండు పండ్లు కూడా మేలు చేస్తాయి. అయితే, వీటిని ఖాళీ కడుపుతో లేదా భోజనం చేసిన కాసేపటి తర్వాత తీసుకోవడం వల్ల గరిష్ఠ ప్రయోజనాలు పొందవచ్చు. అధికంగా చక్కెర కలిపిన జ్యూస్‌ల కంటే నేరుగా పండు ముక్కలను తినడం వల్ల అందులోని ఎంజైమ్‌లు, పీచు పదార్థం పూర్తిస్థాయిలో మన శరీరానికి అందుతాయి.

రాత్రిపూట ఎందుకు

# ఆకలి వేస్తుంది..?

## నమ్మలేని నిజాలు..

కొంతమంది పగటిపూట బాగా తింటారు.. కానీ వారికి తరచుగా రాత్రిపూట ఆకలి వేస్తుంది. ఉదాహరణకు, వారు తెల్లవారుజామున 2 లేదా 3 గంటలకు మేల్కొంటే, వారికి ఏదైనా తినాలనిపించవచ్చు.. కానీ ఇలా ఎందుకు జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇది కేవలం ఒక అలవాటా, లేక దీని వెనుక ఏదైనా ఆరోగ్య సమస్య ఉందా? అనే సందేహాలు తరచూ కలుగుతుంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కొన్నిసార్లు రాత్రిపూట ఆకలి వేయడం సాధారణమే, కానీ ప్రతిరోజూ అలా జరగడం మంచిది కాదు. రాత్రిపూట ఆకలి వేయడం వెనుక గల కారణాల గురించి ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..



ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్ అయిన డాక్టర్ దీపక్ కుమార్ సుమన్, రాత్రిపూట ఆకలిగా అనిపించడం అంటే శరీరానికి రాత్రిపూట కూడా శక్తి అవసరమని అర్థం అని వివరిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో, మెదడు శరీరానికి ఆకలి సంకేతాలను పంపుతుంది. ఏదో ఒక కారణం చేత రాత్రి ఆలస్యంగా మేల్కొని ఉండే వ్యక్తులకు ఇది తరచుగా జరుగుతుంది.

**ఇది అనారోగ్యానికి సంకేతం కావచ్చునా?**

కొన్ని సందర్భాల్లో, రాత్రిపూట తరచుగా ఆకలి వేయడం ఒక లక్షణం కావచ్చు. వైద్యపరంగా దీనిని 'నైట్ ఈటింగ్ సిండ్రోమ్' అని పిలుస్తారు. ఈ సిండ్రోమ్‌లో, ఒక వ్యక్తికి రాత్రిపూట ఆకలి పెరిగి, తినడానికి తరచుగా నిద్రలేస్తారు. అయితే, ఈ సిండ్రోమ్ ప్రతిరోజూ సంభవిస్తేనే వస్తుంది. వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఇలా జరగడం సాధారణం.

**రాత్రి ఆలస్యంగా మేల్కొని ఉండటానికి.. ఆకలికి మధ్య సంబంధం ఏమిటి?**

రాత్రిపూట ఆలస్యంగా మేల్కొని ఉండే వారికి తరచుగా తగినంత నిద్ర ఉండదని డాక్టర్ దీపక్ వివరిస్తున్నారు. దీనివల్ల శరీరంలోని గ్రెలిన్ అనే హార్మోన్ సరిగ్గా పనిచేయదు. నిద్రలేమి ఈ హార్మోన్‌ను పెంచుతుంది.. దీనివల్ల రాత్రిపూట తరచుగా ఆకలి బాధలు కలుగుతాయి. ఈ ధోరణి కొనసాగితే, అది సాధారణం కాదు. ఇది ఊబకాయం నుండి కాలేయ వ్యాధుల వరకు దేనికైనా దారితీయవచ్చు.

# పడిగాపులు కాస్తున్న రైతన్న..!!

## పట్టించుకోని అధికారులు..! రోడ్డెక్కి అన్నదాత నిరసన.!



**నాగర్ కర్నూల్ (సింగిడి):** ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను మార్కెట్ కు తీసుకువస్తే వారం రోజులుగా ఎర్రటి ఎండలో రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్న రేపు మాపు కొంటాం అంటూ అధికారులు చెబుతున్నారే తప్ప కొనడం లేదని ప్రజా పాలనలో ఇదేమి దౌర్భాగ్యం అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పి.ఎసి.ఎస్. ద్వారా నేరుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రశీ నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ యార్డులో కొనసాగుతుంది. రైతు సోదరులు ఈసారి అధికంగా మొక్కజొన్న పంట వేయడంతో పంట దిగుబడి అధికంగా వచ్చింది. దీంతో మార్కెట్ యార్డుకు ధాన్యం భారీ మొత్తంలో రావడం తో మార్కెట్ యార్డ్ ఆవరణ మొత్తం మొక్కలతో నిండిపోయింది. గత వారం రోజులుగా రైతులు రాత్రింబవళ్లు మార్కెట్ యార్డులోనే పడిగాపులు కాస్తున్నారు మార్క్ ఫెడ్ డిఎం. వచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి వెళ్లిన అధికారులు మాత్రం తమకు (గన్ని బ్యాగ్స్) సంచులు ఇవ్వడం లేదని (మ్యాచర్) తేమను కూడా చూడడం లేదని మధ్య దళారులు కొంతమంది తమ ధాన్యాన్ని రాత్రుళ్ళు లారీల్లో నింపి తరలిస్తున్నారని రైతుల ధాన్యాన్ని గత వారం రోజులుగా కొనడం లేదని వర్షం వస్తే మొక్కజొన్నలు ఎందుకు పనికి రాకుండా పోతాయని తాము పండించిన పంట నాశనమైతుందని ఆగ్రహించిన రైతన్నలు ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన రహదారిపై ధర్నా





కార్యక్రమం చేపట్టారు దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో. పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులకు నచ్చజెప్పడంతో నిరసన కార్యక్రమాన్ని విరమింపజేసిన రైతులు మార్కెట్ యార్డ్ కు తరలి వెళ్లారు. చుట్టుపక్కల ఉన్న మండలాలలో కొనుగోలు కేంద్రాలు ఉన్నప్పటికీ పక్క జిల్లా రైతులు కూడా తమ ధాన్యాన్ని నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డ్ కు తీసుకురావడంతో మార్కెట్ యార్డ్ అంతా రద్దీగా మారిందని రైతులు తాము పండించిన మొక్కలు పొలాల వద్ద ఆరబెట్టుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ నేనేపల్లి రమణారావు సూచించారు ప్రస్తుతం మార్కెట్ యార్డులో సరుకులు పోసుకునేందుకు స్థలం కూడా లేదని యాడ్లో ఉన్న మొక్కలు పూర్తిగా తరలించే వరకు కొత్త సరుకు వచ్చే గురువారం వరకు లేదా తాము మళ్లీ ప్రకటన చేసే వరకు తీసుకురావద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు సహకరించాలని చైర్మన్ కోరారు. వర్షం వచ్చిన మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి సూచనల మేరకు తగు చర్యలు చేపట్టనున్నామని తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి


# బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ఏప్రిల్ 17... బెంజమిన్ ఫ్రాంక్లిన్ వర్ధంతి

బెంజమిన్ ఫ్రాంక్లిన్ (జనవరి 17, 1706 – ఏప్రిల్ 17, 1790) అమెరికా విప్లవంలో పాల్గొని అమెరికా దేశాన్ని, రాజ్యాంగాన్ని స్థాపించిన విప్లవకారుల్లో ఒకడు. ఆయన బహుకళా ప్రావీణ్యుడు, గొప్ప రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి. ఆయన కనిపెట్టిన వాటిలో "ఛత్వా రపు కళ్ళద్దాలు", "ఓడోమీటర్ (ప్రయాణించిన దూరాన్ని సూచిం చేది)" మొదలగునవి చాలనే ఉన్నాయి. అగ్నిమాపక విభాగం, తపాలా సేవ, ఆసుపత్రి, లైబ్రరీ, అకాడమీ స్థాపనలో ఫ్రాంక్లిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఫ్రాంక్లిన్ "మొదటి అమెరికన్" అనే బిరుదుని కూడా పొందాడు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ 1706 జనవరి 17 ఆదివారం





మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో జన్మించాడు. పిడుగులు పడి ఎన్నో విలువైన కట్టడాలు కూలిపోతూ ఉండడాన్ని చూసిన ఆయన, పిడుగుల బారి నుండి కట్టడాలను కాపాడటం కోసం "లైట్నింగ్ కండక్టర్" లను తొలిసారిగా 1752లో రూపొందించాడు. సముద్రం మీద కూడా ఎన్నో రకాల పరిశోధనలు చేసి సముద్రంలో చమురు వేస్తే దాని అలజడి తగ్గుతుందని కనుగొన్నాడు. ఆయన రూపొందించిన స్టౌవ్ లు, బై ఫోకల్ కంటి అద్దాలు ఇప్పటికీ వాడబడుతూ ఉన్నాయి. ఆమ్లీకృతంగా ఉన్న భూములలో సున్నం కలిపి తటస్థం చేయవచ్చని సూచించాడు. గాలి, వెలుతురు లేని చొట్ల అంటు వ్యాధులు త్వరగా ప్రబలుతాయని కూడా హెచ్చరించాడు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ తండ్రి బెన్ బోధకుడిగా మారాలని కోరుకున్నాడు. ఎనిమిదేళ్ళ వయసులో అతన్ని వ్యాకరణ పాఠశాలకు పంపాడు. పది సంవత్సరాల వయస్సు వరకు కొత్త పాఠశాలలోనే ఉన్నాడు. తన పాఠశాల రోజుల నుండి, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఒక నావికుడు కావాలను కున్నాడు. అతని తండ్రి అంగీకరించ లేదు.

బెన్‌ను తన అన్నయ్య ప్రింటింగ్ షాపులో నేర్చుకోవడానికి పంపాడు. బెన్ ఫిలడెల్ఫియా, తర్వాత ఇంగ్లాం డ్‌లో ఈ అభ్యాసాన్ని కొనసాగించాడు. చివరికి ఫిలడెల్ఫియాలో తన సొంత ముద్రణ వ్యాపారాన్ని స్థాపించాడు.

రాజకీయాలతో సంబంధం పెట్టు కునే ముందు, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఫిలడెల్ఫియాలో ఒక ప్రింటింగ్ షాపును కలిగి, 1747 లో ప్రింటింగ్ నుండి రిటైర్ అయ్యాక, ఫిలడెల్ఫియా యొక్క పోస్ట్ మాస్టర్, బ్రిటిష్ నార్త్ అమెరికా కో–డిప్యూటీ పోస్ట్ మాస్టర్ గా కూడా పనిచేశాడు. 1775 లో, అతను యునైటెడ్ స్టేట్స్ మొదటి పోస్ట్ మాస్టర్ జనరల్ అయ్యాడు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ సుదీర్ఘ ఆవిష్కరణల జాబితాలో బైఫోకల్స్, మెరుపు రాడ్, గ్లాస్ అర్మోనికా, ఒక లైబ్రరీ కుర్చీ, ఈత రెక్కలు, దీర్ఘకాల పరికరం, ఫ్రాంక్లిన్ స్టవ్, కాథెటర్ తదితరులు ఉన్నాయి. 1741 లో, బెన్ ఫ్రాంక్లిన్ స్టవ్ అనే ఇనుప కొలిమిని కనుగొన్నాడు. బెన్ వయసు పెరిగేకొద్దీ అతని దృష్టి క్షీణించింది. అతను చదవడానికి ఇష్టపడ్డాడు. రెండు జతల గ్లాసుల మధ్య మారడం అలసి పోయాడు. ఒకటి విషయాలు దగ్గరగా చూడటానికి అతనికి సహాయ పడింది, మరొకటి దూరంగా చూడటానికి. అందువల్ల అతను రెండు జతల నుండి కటకములను సగానికి కట్ చేసి, ఆపై ప్రతి లెన్స్‌లో సగం ఒకే చట్రంలో ఉంచి, బైఫోకాల్స్‌ను కనుగొన్నాడు.

తన జీవిత కాలంలో, బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనేక రచనలు చేశాడు. బాగా తెలిసిన వాటిలో పూర్ రిచర్డ్ యొక్క అల్మానాక్ , రిచర్డ్ సాండర్స్ అనే మారు పేరుతో రాసిన వార్షిక ప్రచురణ తదితరాలు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం, అమెరికన్ ఫిలాసఫికల్ సొసైటీ, పెన్సిల్వేనియా హాస్పిటల్ మరియు ఫ్రాంక్లిన్ మరియు మార్షల్ కాలేజీని స్థాపించారు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తన జీవిత కాలంలో అనేక అంతర్జాతీయ ప్రయాణాలు చేశాడు. 1776–84: ఫ్రాన్స్‌కు అమెరికన్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఫ్రాన్స్‌తో కూటమి ఒప్పందంపై చర్చలు జరిపారు.

**ఫ్రాంక్లిన్ సుభాషితాలలో....**

మరణానంతరం కూడా గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. తృప్తి పేదవాడ్ని ధనవం తుడిగా చేస్తుంది. అసంతృప్తి గొప్పవాణ్ణి పేదవాడిగా మారుస్తుంది.

కోపంతో మొదలుపెట్టిన పని తప్పనిసరిగా అవమానాల పాలౌ తుంది. ఖాళీ సమయం కావాలను కుంటే సమయాన్ని సరిగ్గా వినియో గించుకోవాలి. కారణం లేకుండా ఎవరికి కోపం రాదు. అయితే ఎప్పు డోగాని సరైన కారణం ఉండదు. సహనం కలవాడు ఏదైనా సాధించగ లడు. మంచి యుద్ధం, చెడ్డ శాంతి అనేది ఎప్పుడూ ఉండదు...

ఆయనకు జీవిత కాలంలో ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ లో అతను సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అమెరికా స్వాతంత్ర్యం కోసం కృషి చేసి, 1766 జూలై 4న స్వాతంత్ర్య ప్రకటన చేస్తూ సంతకాలు చేసిన వారిలో ఫ్రాంక్లిన్ కూడా ఉన్నాడు. 1777 లో రాజ్యాంగాన్ని రూపొందిం చేటప్పుడు ఇతను కూడా ఎంతగానో సహకరించాడు. శాస్త్రవేత్తగా, రాజకీయ వేత్తగా పరిణితి చెందిన ఆయన 1770 ఏప్రిల్ 17న మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

నినాదం మార్కెట్

## లాభాల్లో ప్రారంభమై నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. యుద్ధం త్వరలో ముగియొచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా బ్యాంక్, ఆటో షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. అమెరికా–ఇరాన్ చర్చల పురోగతిపై ఉన్న అనిశ్చితి కూడా ప్రభావం చూపింది. సెనట?స్క్స్ ఇంట్రాడే గరిష్ఠాల నుంచి వెయ్యి పాయింట్ల మేర పతనమైంది.

సెన్సెక్స్ ఉదయం 78,677.56 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,111.24) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,730.32 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత యూటర్న్ తీసుకున్న సూచీ.. 77,674.93 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 122.56 పాయింట్ల నష్టంతో 77,988.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 34.55 పాయింట్ల నష్టంతో 24,196.75 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఇన్ఫోసిస్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 96.30 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4808 డాలర్ల వద్ద ట్రేడవుతోంది

## ధరలు పెంచిన HUL.. లిరిల్, డవ్, పియర్స్ సబ్బులు ప్రియం

ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సబ్బుల ధరలను పెంచేసింది. ముడి సరకు ధరలు, ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో ధరల పెంపు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా లిరిల్, పియర్స్, డవ్ వంటి సబ్బుల ధరలు 100 గ్రాములకు రూ.2–3 చొప్పున పెరిగాయి. అంటే సుమారు 3–5 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ధరల సవరణతో లిరిల్ 100 గ్రాముల బార్ రూ.41కు చేరింది. పియర్స్ రూ.42, డవ్ సీరమ్ సోప్ రూ.60, డవ్ పింక్ సోప్ రూ.70కి పెంచింది. సబ్బులతో పాటు సర్ఫ్, రెడ్ లేబుల్ వంటి ఇతర ఉత్పత్తులూ ఈ జాబితాలో ఉన్నాయి. గతేడాది జీఎస్టీ రేట్ల సవరణతో ఉత్పత్తుల ధరలు తగ్గించిన హెచ్‌యూఎల్.. ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరలను పెంచేసింది. ముఖ్యంగా సబ్బుల తయారీలో కీలక ముడి పదార్థమైన పామ్ ఫ్యాటీ యాసిడ్ డిస్టిలేట్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హెచ్‌యూఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. సరఫరా కొరత, పామాయిల్ ధరల్లో ఒడుదొడుకుల కారణంగా ఇటీవల కాలంలో పీఎఫ్ఏడీ ధరలు విపరీతంగా పెరిగాయి. అదే సమయంలో పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు రసాయన ముడి పదార్థాల ధరలు పెరిగాయి. దీనికితోడు సప్లయ్ చైన్ అంతరాయాలు, రవాణా ఖర్చులు, ఇంధన ఖర్చులు కూడా పెరిగాయని హెచ్‌యూఎల్ పేర్కొంది. కమొడిటీ ధరలు, క్రూడ్, పామాయిల్, ప్లాస్టిక్ ధరల పెరుగుదలతో ఎంపిక చేసిన ఉత్పత్తుల ధరలు పెంచామని, వినియోగదారులపై అధిక భారం పడకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు హెచ్‌యూఎల్ ప్రతినిధి పేర్కొన్నారు.

అనిల్ అంబానీ పిటిషన్

# కొట్టివేసిన సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** వ్యాపారవేత్త అనిల్ అంబానీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అనిల్ అంబానీ, రిలయన్స్ కమ్యూనికేషన్‌కు చెందిన మోసపూరిత ఖాతాల విషయంలో చర్యలకు బాంబే హైకోర్టు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తన నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే, బ్యాంకులిచ్చిన షోకాజ్ నోటీసులపై హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ వద్ద తన వాదనలు వినిపించుకోవడానికి అనిల్ అంబానీకి అనుమతినిచ్చింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని హైకోర్టుకు సూచించింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్ తన, రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఖాతాలు మోసపూరితమైనవని ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ అనిల్ అంబానీ తొలుత బాంబే హైకోర్టు సింగిల్ బెంచ్ ముందు సవాల్ చేశారు. దీంతో వాటిపై స్టే విధించడంతో పాటు భవిష్యత్‌లోనూ చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇచ్చింది. మోసపూరిత ఖాతాలుగా గుర్తించే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను పాటించలేదని ధర్మాసనం పేర్కొంది. ఈక్రమంలో మూడు బ్యాంకులు, ఆడిట్ సంస్థ బీడీఓ ఇడియా ఎల్ఎల్‌పీ ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లాయి. దీంతో డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేస్తూ తదుపరి చర్యలకు అనుమతిచ్చింది. ఈ క్రమంలోనే అనిల్ అంబానీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడా ఎదురుదెబ్బ తగిలింది.

## ట్రేడ్ డీల్‌కు ముందు.. అమెరికా వాణిజ్య ప్రతినిధితో భారత రాయబారి భేటీ

**వాషింగ్టన్: భారత్–అమెరికా మధ్య మరోసారి వాణిజ్య చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్‌తో.. అగ్రరాజ్యానికి భారత రాయబారి అయిన వినయ్ మోహన్ క్వాత్రా తాజాగా భేటీ అయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అంశాలపై వీరివురూ చర్చలు జరిపారు.**



ఈ విషయాన్ని క్వాత్రా ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ద్వైపాక్షిక సహకారంపై ఇరుదేశాలకు ఉన్న అవకాశాలపై మేం చర్చించాం. దీంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న కీలక పరిణామాల పైనా మాట్లాడుకున్నాం" అని భారత రాయబారి వెల్లడించారు. ఈ భేటీలో అమెరికా మాజీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ రాబర్ట్ ఓబ్రెయిన్ కూడా పాల్గొన్నారు. ట్రేడ్ డీల్ (ఇతీఖఇవ ఇమఖశ్రీ) కోసం భారత బృందం వచ్చేవారం వాషింగ్టన్‌కు వెళ్లనున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించు కుంది. ఇక, గత నెలలో భారత్‌పై సెక్షన్ 301 కింద అమెరికా ప్రారంభించిన దర్యాప్తును విరమించుకునే అంశం పైనా వీరు చర్చించినట్లు సమాచారం.

భారత్–అమెరికా ఫిబ్రవరిలో విడుదల చేసిన సంయుక్త ప్రకటన ప్రకారం, భారత్‌పై టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడానికి అంగీకారం కుదిరింది. అయితే ట్రంప్ విధించిన ఈ ప్రతీకార టారిఫ్‌లు చెల్లవంటూ ఆ దేశ సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో టారిఫ్ పరంగా మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పులపై చర్చలు జరిపి, తదుపరి కార్యాచర ణను చేపట్టేందుకు భారత్, అమెరికా ముఖ్య సంధానకర్తలు ఏప్రిల్ 20 నుంచి మూడు రోజుల పాటు వాషింగ్టన్‌లో చర్చలు జరపనున్నారు.

ఇదిలాఉండగా.. భారత్‌పై ప్రకటించిన సెక్షన్ 301 దర్యాప్తును విరమించుకోవాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌కు కేంద్రం ఇప్పటికే విజ్ఞప్తి చేసింది. అమెరికా తయారీ రంగంపై తీవ్ర ప్రభావం చూపే 'సహేతుకం కాని విదేశీ ధోరణుల'ను అవలంబిస్తున్నాయా? అనే కోణంలో భారత్ సహా 15 దేశాలపై అగ్రరాజ్యం ఈ దర్యాప్తు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయా దేశాలు అసమంజస వాణిజ్య విధానాలను అనుసరిస్తున్నాయని తేలితే వాటిపై టారిఫ్‌లు, జరిమానాలు విధించనున్నట్లు అమెరికా గతంలో వెల్లడించింది.

మల్లారంలో శానిటేషన్

## పనులు వేగవంతం



**మల్లూర్ (సింగిడి):** మల్లారం గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య, ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది శానిటేషన్ పనులను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని రహదారులు, కాలువలు, పబ్లిక్ ప్రదేశాలను శుభ్రపరచడంతో పాటు చెత్త తొలగింపు కార్యక్రమాలను సమర్థవంతంగా కొనసాగిస్తున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం లక్ష్యంగా చేపట్టిన ఈ చర్యలకు గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. సర్పంచ్ మేకల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ ఆరోగ్యం కోసం పరిశుభ్రత అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ శానిటేషన్ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, కారబరు శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్టాండ్‌లో బంగారు ఆభరణాల మాయం!

6 తులాల నగలు ఎత్తుకెళ్లిన దుండగులు

**చేవెళ్ల (సింగిడి):** చేవెళ్ల బస్టాండ్‌లో అప్రమత్తత లోపంతో బంగారు ఆభరణాలు మాయమైన ఘటన కలకలం రేపింది. ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామానికి చెందిన గంటెల్లి వెంకటయ్య (60) ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాలు ప్రకారం.. ఈ నెల 17న ఉదయం తన రెండో కుమారుడి భార్యకు చెందిన సుమారు 6 తులాల బంగారు ఆభరణాలను వెంకటయ్య తీసుకుని బయలుదేరాడు. నగలను పెట్టెలో పెట్టి, కవర్‌లో ఉంచి తన ప్యాంట్ ఎడమ జేబులో భద్రపరిచాడు. శంకర్‌పల్లి నుంచి చేవెళ్లకు మనవడి మోటార్‌సైకిల్‌పై చేరుకుని ఉదయం 10:30 గంటల సమయంలో నగలు జేబులో ఉన్నట్లు నిర్ధారించుకున్నాడు.అయితే కొద్దిసేపటికే బస్టాండ్‌కు వెళ్లి షాద్‌నగర్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కాడు. బస్సులో ఎక్కిన తర్వాత జేబు పరిశీలించగా 6 తులాల బంగారం కనిపించకుండా పోయింది. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసి ఉంటారని అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

కోహెడలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం


### గోల్డెన్ అవర్, సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన



**కోహెడ,(సింగిడి):** రహదారి భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా కోహెడ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర సమయంలో అందించాల్సిన ప్రథమ చికిత్స, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై స్థానిక ప్రజలకు వివరించారు. డాక్టర్ దయాకర్ ప్రమాద బాధితులకు సీపీఆర్ (జూ=) ఎలా చేయాలో ప్రదర్శన ద్వారా చూపించి అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందిస్తే ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమానికి కోహెడ ఎస్సై అభిలాష్ హాజరై ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయండి..

ఉద్యోగ సంఘాల డిమాండ్..నల్ల బ్యాడ్జీల నిరసన



**చేగుంట, (సింగిడి):** ఉపాధ్యాయ కార్మికుల సమస్యల పరిష్కార కోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం జేఏసీ పిలుపు మేరకు శుక్రవారంనాడు చేగుంట తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, సిపిఎస్ ను రద్దుచేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలని, నినాదాలు, చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి కి వినతిపత్రం, అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల, అధ్యక్షులు తిరుపతి రెడ్డి, జగన్ లాల్, మనోహర్ రావు, నరసింహారావు, బాల పోచయ్య, పాటు ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామపంచాయతీ, కార్యదర్శులు, తదితరులు, పాల్గొన్నారు.

### తీన్మార్ మల్లన్నకు వనపర్తిలో పాలాభిషేకం



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధిగా నిలవడానికి ఉన్న ఇద్దరు కంటే ఎక్కువ పిల్లల నిబంధనను (ముగ్గురు పిల్లల నిబంధన) ఎత్తివేయడంలో తీన్మార్ మల్లన్న చేసిన కృషి ఎంతోకీలకమని టిఆర్పి పార్టీ నాయకులు పేర్కొన్నారు. బీసీ కులగణన లెక్కలనువెలికితీసే విషయంలో కూడా మల్లన్న కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈసేవలను గుర్తిస్తూ శుక్రవారం వనపర్తి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికారపార్టీ ఆధ్వర్యంలో మల్లన్న ఫోటోకు పాలాభిషేకం నిర్వహించారు. జిల్లాతెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు డి.విజయ్ యాదవ్ సమక్షంలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్పి పార్టీ తెలంగాణలోసామాజిక న్యాయం కోసం పోరాడుతున్న రాజకీయ పార్టీ అని వారన్నారు. ఈ పార్టీప్రధానంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల కోసం పనిచేస్తుందనితెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం దీని ముఖ్యలక్ష్యం అని వారన్నారు. సమాన అవకాశాలు కల్పించాలనే సిద్ధాంతంతో పార్టీముందుకు సాగుతుందని వారు తెలిపారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంపైప్రత్యేక దృష్టి పెట్టిందని వారు తెలిపారు. పారదర్శక పాలన కోసం టిఆర్పిపార్టీ కట్టుబడి ఉంటుందని వారన్నారు. గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతఇస్తుందని వారు తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషిచేస్తుందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం పార్టీ ముఖ్య విధానమనిఅన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే టిఆర్పిలక్ష్యమని, సామాజిక న్యాయం కోసం మల్లన్న చేసిన పోరాటం ప్రజలకు దారిదీపంలానిలుస్తుందని అన్నారు. బీసీ వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం కృషి చేస్తూప్రజల విశ్వాసాన్ని సంపాదించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి పూజారి స్వామి, నియోజకవర్గ నాయకులు శివ, మణికంఠ,తరుణ్, వెంకటేష్, సోపి, స్వామి, విష్ణు, రామకృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా మాదిగలకు 11% రిజర్వేషన్లు కల్పించాలి

సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు న్యాయం చేయాలి
మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ
ఎమర్పిస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి,(సింగిడి):** ప్రధానమంత్రికి కృతజ్ఞతలుజిల్లా కేంద్రమైన సంగారెడ్డి లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంజీరా హోటల్లో జరిగిన ప్రెస్‌మీట్‌లో లిమైసగళ్ళలి లిబుచ్చేంద్ర మాదిగ లిఎమ్మార్పీఎస్‌లిజిల్లా అధ్యక్షులు సంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ఏకైక కులం మాదిగలు మాత్రమే అని గత 12 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న ప్రకటన సత్యమని కుల గణన రిపోర్ట్ రుజువు చేసిందని, మా జనాభా 10% నుండి 11% ఉందని, ఎస్సీ వర్గీకరణలో కూడా మాకు అంతే వాటా కేటాయించాలని మంద కృష్ణ మాదిగ గతంలో లేవనెత్తిన ప్రశ్నలు సంపూర్ణ న్యాయమని కుల గణన రిపోర్ట్ తో స్పష్టం అయిందని అన్నారు.
ప్రభుత్వం చేపట్టిన కుల గణన నివేదికలో మాదిగల జనాభా 10.3 % గా తేలిందని దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణలో 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చే సమయంలోనే 9% రిజర్వేషన్ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. అయినా రేవంత్ రెడ్డి ఆనాడు న్యాయం చేయలేకపోయారు.ఇప్పుడు వచ్చిన కుల గణన రిపోర్ట్ ద్వారా మాదిగల జనాభా శాతం గణంకాలతో సహా బుజువైందని,ఇప్పుడైనా రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు తెచ్చుకొని న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు.సందర్భం వచ్చినప్పుడు న్యాయం చేస్తామని మాట్లాడిన ముఖ్యమంత్రి ఆ సందర్భం ఇప్పుడు వచ్చిందని గుర్తించాలని అన్నారు.
మంద కృష్ణ మాదిగ జనాభా ప్రకారం మాదిగలకు 11% శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ముఖ్యమంత్రి మెప్పు కోసం కొంత జాతి ద్రోహులు మాదిగ మేధావుల ముసుగులో 9% రిజర్వేషన్లను స్వాగతించి తీరని అన్యాయం చేశారని అన్నారు.అలాంటి ద్రోహులకు కుల గణన రిపోర్ట్ చెంప పెట్టు లాంటిదని అన్నారు.మాదిగల జనాభా శాతానికి కన్న తక్కువ శాతం రిజర్వేషన్లు రావడాన్ని స్వాగతించిన ద్రోహులు ఇప్పుడు మాదిగ ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.కీలక ఘట్టంలో జాతికి వెన్నుపోటు పొడిచి తీరని ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించే మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.ద్రోహం ఎప్పటికైనా ఓడిపోతుందని సత్యమే ఎప్పటికైనా గెలిచి తీరుతుందని అన్నారు.జాతికి ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించి మాట్లాడే అర్హత ఇకపై లేదని అన్నారు.
ఇక ప్రభుత్వం బహిరంగపరిచిన కుల గణన రిపోర్ట్ లో జనాభాలో మాదిగలు ప్రథమ స్థానంలో ఉన్నట్లుగానే దినసరి కూలీ పని చేసుకునే వారిలో, అలాగే భూమి లేని నిరుపేదలు అత్యధికంగా ఉన్న వారిలో కూడా మాదిగలే ప్రథమ స్థానంలో ఉన్నారు.ఇది మాదిగల పేదరికాన్ని, సామాజిక వెనుకబాటుతనాన్ని సూచిస్తుందని అన్నారు.గత 80 ఏళ్ల కాలంలో మాదిగలలో ఉన్న పేదరికాన్ని తొలగించడానికి ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పని చేయలేదని అన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలలో ఉన్న పేదరికాన్ని తొలగించడానికి తగిన సంక్షేమ పథకాల్ని ప్రవేశ పెట్టాలని, ప్రభుత్వ భూములను మాదిగలకు పంచాలని డిమాండ్ చేశారు.అన్ని రకాల ప్రభుత్వరంగ నియామకాల్లో 11% వాటా మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.అత్యధిక జనాభా కలిగిన మాదిగలు శాసనమండలిలో, లోక్ సభలో, రాజ్యసభలో, నామినేటెడ్ పోస్టుల్లో ఒక్కరు కూడా లేరని, ఈ అన్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని అన్నారు.తెలంగాణాలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో బలమైన నిర్మాణాత్మక శక్తిగా ఎదగడానికి మరింత సంఘటితం కావాలని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాలను రెండు సంవత్సరాల పాటు నిర్వహించడానికి నిర్ణయం తీసుకుంది , అందుకోసం ప్రధానమంత్రి చైర్మన్ గా 126 మందితో కమిటీ ఏర్పాటు చేసింది, ఆ కమిటీలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను సభ్యుడిగా నియమించడం అభినందనీయమని, అందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఇది మాదిగలకు ఇచ్చిన గుర్తింపు, గౌరవంగా భావిస్తామని అన్నారు.ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. దేశంలో మొదటిగా మహాత్ముడిగా నిలిచిన పూలే సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద గీత మాదిగ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, గంధ గల వీరయ్య ఎమ్మెస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు, ముక్కు గట్ల కవిత మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు,వెలమల ప్రమోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నల్లెల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, బూడిద నవాజ్ మాదిగ ఎంఎస్పీ సీనియర్ నాయకులు, బంద రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, జంగం నవీన్ మాదిగ అందోల్ నియోజకవర్గం,మల్లాల నరసింహులు మాదిగ ఎమ్మార్పీఎస్ నారాయణఖేడ్ నియోజకవర్గం, కందుకూరు యేసయ్య మాదిగ, రవి కుమార్ మాదిగ, రాంబాబు మాదిగ, రమేష్ మాదిగ, ఏర్పుల పెంటయ్య మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు జనాభా ప్రాతిపదికన 11శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

### ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్





**మల్కాజిగిరి,(సింగిడి):** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న 15 శాతం ఎస్సీ రిజర్వే షన్లలో వర్గీకరణ ప్రకారం మాదిగల జనాభా ప్రాతిపదికన కనీసం 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకులు డిమాండ్ చేశారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అధ్యక్షతన విలేఖ రుల సమావే శంను నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్పీ మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గతం నుంచే మాదిగల జనాభా 10--11 శాతం మధ్యలో ఉంటుందని, ఇటీవల నిర్వహించిన కుల గణన నివేదికతో ఆ విషయం మరింత స్పష్టమైందని, ఈ గణన ఇంకా పూర్తిస్థా యిలో శాస్త్రీయంగా జరగలేదని, పూర్తిస్థాయి పారదర్శక సర్వే నిర్వహిస్తే మాదిగల జనాభా ఇంకా పెరిగే అవకాశముందన్నారు. ప్రస్తుతం కేటాయించిన 9 శాతం రిజర్వేషన్లను కొంతమంది మేధావులు స్వాగతించడం దురదృష్టకరం, వారి స్వార్థం కోసం చేసింది గా, ఇది మాదిగ జాతి హక్కులను దెబ్బతీసే చర్యగా అభిప్రాయపడడం జాతి ప్రయోజనాలను పక్కనబెట్టి పాలకుల మెప్పు కోసం పనిచేసిన వారిని మాదిగ సమాజం ఎప్ప టికీ అంగీకరిం చదని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీక రణ చట్టం అమలు దశలోనే మందకృష్ణ మాదిగ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కేటాయించా లని విజ్ఞప్తి చేసిన విషయం గుర్తు చేశారు. మాదిగలకు జరిగిన చారిత్రక అన్యా యాన్ని సరిదిద్దా ల్సిన బాధ్యత ప్రస్తుతం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పైనే ఉందని తెలిపారు. మాదిగ సమాజంలో ఉన్న పేదరికం, నిరుద్యోగం, విద్యా వెనుకబాటు వంటి సమస్యలను పరిష్కరిం చడానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలని, విద్య, ఉపాధి అవకాశాలను విస్తరించాలని ఎమ్మార్పీఎస్ డిమాం డ్ చేశారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి మరింత సంఘటితం కావాలని, సామాజిక న్యాయం సాధనకోసం బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల అత్యున్నత కమిటీలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి స్థానం కల్పించినందుకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి యావత్తు మాదిగ జాతి తరఫున కృతజ్ఞత లు తెలిపారు. ఇది మాదిగ జాతికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపుగా, మాదిగలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్ర మంలో సీనియర్ నాయకులూ కోరపాక అంజి మాదిగ, వి హెచ్ పి ఎస్ నాయకులు ఎన్ వినయ్ ఎంజేఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, ఎల్ల సంతోష్, రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కవిత మృతి

గ్రామ నాయకుల సంతాపం



**కోదాడ/అనంతగిరి, (సింగిడి):** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామానికి చెందిన ఇనపనుర్తి కవిత అనారోగ్యంతో గురువారం మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది.కవిత పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం ఆమె తల్లి స్వగ్రామమైన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌కు తరలించారు.కవిత మృతి పట్ల గ్రామ సర్పంచ్ గోపతి లలితమ్మ, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామినేని పూర్ణచంద్రరావు, నాయకులు చిత్తలూరి సుధాకర్, గోపతి లక్ష్మణ్, నల్లమాద హరీష్, మీసాల బిక్షం తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో కుల, మత భేదాలు లేకుండా ఎవరి ఇంట్లోనైనా మరణం సంభవించినప్పుడు గ్రామ నాయకులు ముందుకు వచ్చి ఆర్థికంగా అండగా నిలుస్తుండటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

### చింతకానిలో భూసేకరణ గ్రామసభ




**కాటారం, (సింగిడి):** మండలంలోని చింతకాని జీపీ కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భాగంగా పోలారం సిస్టర్స్ కింద చేపట్టనున్న మెయిన్ కెనాల్స్, మైనర్లు. డిస్ట్రిబ్యూటరీల కోసం శుక్రవారం భూసేకరణ గ్రామసభ నిర్వహించారు. పలువురు రైతులకు చెందిన 17 ఎకరాల 10 గుంటల భూమి సేకరణ కోసం ఎస్టీసీ, రెవెన్యూ అధికారులు గ్రామసభ ఏర్పాటు చేయగా భూములు కోల్పోతున్న రైతులు అధికారులతో తమ అభిప్రాయాలు తెలిపారు. బహిరంగ మార్కెట్ ధరల ప్రకారం ఎకరాకు రూ.20 లక్షలు పరిహారం ఇవ్వాలని, అలాగైతే భూములిస్తామని రైతులు చెప్పారు. రైతులు వెల్లడించిన విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అధికారులు అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ రేవెల్లి పద్మసమ్మయ్య, ఉప సర్పంచ్ కాటారపు రాకేష్, రెవెన్యూ నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, ఎస్ఓసీ నాయబ్ తహసీల్దార్ కృష్ణ, జీపీ కార్యదర్శి నాగరాజు, ఇరిగేషన్ అధికారులు, సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ కేసులు మల్కాజిగిరి కోర్టుకు మార్చాలి

### జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ సాయినాథ్ గౌడ్

**జవహర్ నగర్,(సింగిడి):** జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయ్యే క్రిమినల్ కేసులను మేడ్చల్ కోర్టు బదులు సమీపంలోని మల్కాజిగిరి జిల్లా కోర్టుకు మార్చాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ, న్యాయవాది దుర్గం సాయినాథ్ గౌడ్ కోరారు. ఈ మేరకు జవహర్ నగర్ ఇన్ స్పెక్టర్ సైదులుకు వినతిపత్రం సమర్పించారు. ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని న్యాయవ్యవస్థ ఈ అంశంపై తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. జవహర్‌నగర్ ప్రాంతం పరిపాలనపరంగా కాప్రా మండల పరిధిలోకి వస్తుండగా, సివిల్, ఫ్యామిలీ కేసులు మల్కాజిగిరి కోర్టు పరిధిలోనే పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. అయితే క్రిమినల్ కేసులను మాత్రం దూరంలో ఉన్న మేడ్చల్ కోర్టుకు కేటాయించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తరువాత జిల్లాలు, మండలాలు విస్తరించినట్లే న్యాయస్థానాలు, పోలీస్ స్టేషన్ల పరిధుల్లో మార్పులు చోటుచేసుకున్నప్పటికీ, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ కోర్టు పరిధిలో మార్పులు చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రతి సంవత్సరం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సుమారు 1500 నుంచి 2000 వరకు కేసులు నమోదవుతున్నాయని, ఒక్కో కేసులో పలువురు సాక్షులు ఉండటంతో వారిని మేడ్చల్ కోర్టుకు తీసుకెళ్లడం కష్టసాధ్యమవుతుందన్నారు. మేడ్చల్ కోర్టు జవహర్‌నగర్ నుంచి 30 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉండటం వల్ల సాక్షులు, ఫిర్యాదుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మేడ్చల్ కోర్టుకు వెళ్లేందుకు ప్రత్యక్ష బస్సు సౌకర్యం లేకపోవడం, రెండు, మూడు బస్సులు మారాల్సి రావడం వల్ల ఆలస్యాలు జరుగుతున్నాయని, దీంతో వారెంట్లు జారీ కావడం, కేసులు డిస్మిస్ అవుతున్న ఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంతాలు అల్వాల్,




కుషాయిగూడ, కీసర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉండగా, వాటికి సంబంధించిన కేసులు మల్కాజిగిరి కోర్టులోనే విచారణ జరిగేదని గుర్తుచేశారు. అప్పట్లో కోర్టు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలకు సౌకర్యంగా ఉండేదని చెప్పారు. ప్రస్తుతం జవహర్‌నగర్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్కాజిగిరి కోర్టుకు ఈ పోలీస్ స్టేషన్ పరిధిని మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారులతో చర్చించి న్యాయవ్యవస్థకు నివేదిక ఇవ్వాలని కోరారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..

-ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి: ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ గజరావు భూపాల్





**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరిబాధ్యత అని నియమాలు పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం అని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజి) డాక్టర్ గజరావు భూపాల్ అన్నారు.రహదారి పైకి వచ్చేప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను పాటించి క్షేమంగా ఇంటికి చేరుకునేలాఅవగాహన కల్పించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' కార్యక్రమంఅని చెప్పారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్'కార్యక్రమంలో భాగంగా కొత్తకోట పట్టణంలోని ఏటీఆర్ ఫంక్షన్ హాల్ లో రోడ్డుభద్రత నియమాల పైపోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఐజి గజరావు భూపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటుజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నారాయ ణ పేట ఎస్పీ వినీత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సమావేశానికి హాజరైన డ్రైవర్లకు, విద్యార్థులకు, ప్రజలకు జిల్లావైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆసుపత్రికితరలించడానికి ముందు మొదటి క్షణాల్లో (గోల్డెన్ అవర్) స్పందిం చాల్సినతీరుపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సి పి ఆర్ చేయడం పైన కూడా అవగాహనకల్పిం చారు. అదేవిధంగా ఈ ఫంక్షన్ హాల్ లో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఉచితకంటి పరీక్ష శిబిరాన్ని ముఖ్య అతిథులు సందర్శించి పరిశీలించారు. ప్రతిఒక్కరిని ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా ఐజి డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ దేశంలోజరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక 50 శాతం మృత్యువాత పడుతున్న వారు ద్విచక్ర వాహనాల పై ప్రయాణిం చేవారే అని తెలిపారు. కాబట్టి ద్విచక్రవాహనాల పై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్లలో ప్రయాణించేట ప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగాపెట్టుకోవాలని తెలి పారు. దాదాపు దేశంలో జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువశాతం మరణిస్తున్న వారిలో 18 నుంచి 40 ఏళ్లలోపు వారేనని, యుక్త వయసుగలవారు రోడ్డు ప్రమాదాల్లో మరణించకుండా కాపాడుకోవడం ఎంతో ముఖ్యమనితెలిపారు. జిల్లాలో అత్యధిక దూరం ప్రయాణించే వారు తప్పనిసరిగా బైక్లపైప్రయాణిం చకుండా ఇతర మార్గాలని ఎంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనాప్రమాదాలు అత్యధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి తగు చర్యలనుతీసుకోవాలని ఐజి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూరహదారి భద్రత నియమాలను పాటించడం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ రహదారిపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించడంతోపాటు, కారులో ప్రయాణించే వారు అయితేసీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. జిల్లాలో గత నాలుగునెలల్లో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇప్పటికే 20 కి పైగా మనుషులుదుర్మరణం చెందారని ఇది అత్యంత బాధాకరమని తెలిపారు. రాంగ్ రూట్లోప్రయాణిం చడం సరైన పద్ధతి కాదని, సరైన మార్గంలో ప్రయాణించి క్రమశిక్షణగానడుచుకోవాలని అన్నారు. ఏవైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆసుపత్రికి తరలించే ముందు మొదటి క్షణాల్లో క్షతగాత్రులకు చేయాల్సిన సహాయంపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అలా చేసిన వారికి ప్రభుత్వం కూడా నగదుబహుమతి అందిస్తుందని తెలిపారు. ఎస్పీ వినీత్ మాట్లాడుతూ దేశంలో సంవత్సరానికి 5 లక్షల రోడ్డు ప్రమాదాలుజరిగితే అందులో 1.2 లక్షల మంది మృతి చెందుతున్నార న్నారు. ప్రమాదం జరిగినవెంటనే గోల్డెన్ హవర్లో క్షతగాత్రులకు చేయాల్సిన సహాయం చేస్తే మృతులసంఖ్య చాలా వరకు తగ్గుతుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు గోల్డెన్అవర్ లో చేయాల్సిన సహాయంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీలు బాలాజీ నాయక్, వెంకటేశ్వర్లు, కొత్తకోట మున్సిపల్‌చైర్ పర్సన్ అరుణ, వైస్ చైర్పర్సన్ పల్లవి, వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ ప్రశాంత్, ఇతర పోలీసు అధికారులు, డ్రైవర్లు, విద్యార్థులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ



**కోహెడ, (సింగిడి):** మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సూరు రాములు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోహెడ సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ మాజీ చైర్మన్ చుక్క అశోక్, ఆలయ కార్యదర్శి చుక్క శంకర్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, ఉప సర్పంచ్ వెంకటేష్, కోహెడ వార్డు సభ్యుడు కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీనాథ్ మహర్షి తదితరులు పాల్గొన్నారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## అమరవీరుల దినోత్సవన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్..



**పాలేరు, (సింగిడి):** నేలకొండపల్లి మండల కేంద్రంలో మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని నేలకొండపల్లి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మాదాసు. వెంకన్న మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్స వన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొని మాదిగ అమరవీరులకు గురించి వారి త్యాగాలను కొనియాడారు .మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి చేసి ఎస్ వర్గీకరణ సాధించి పెట్టిన ఘనత మందకృష్ణ మాది కి దక్కుతుందని. కృష్ణ మాదిగ ఒక్క మాదిగల కోసమే కాకుండా సమాజంలో ఉండబడి అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేశారు గుండె జబ్బుల పిల్లల కోసం చేసిన పోరాటపరితంగా ఆరోగ్యశ్రీ ఆవిర్భా ఇచ్చిందని ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని. వికలాంగుల కోసం వారి పెన్షన్ల పెంపుకై వితం తువులు ఒంటరి మహిళలు పెన్షన్ల పెంపు సమాజంలో ఉండబడే అన్ని వర్గాల కోసం కృషి చేసిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఎక్స్ వంగూరి ఆనందరావు మాదిగఅందుకే ఎక్స్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పగిడికత్తుల వీదయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల సురేష్ మాదిగ విహెచ్పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు కట్టుకోల వెంకటేశ్వర్లు గౌడ్పగిడి కత్తుల నాగేశ్వరావు కేవీపీస్ పాలేరు డివిజన్ నాయకులు పొట్ట పెంజర. నాగయ్య ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వడ్డమూడి ప్రసాద్ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కిట్టు శీను మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోలిక పొంగు వీరబాబు మాదిగ పైనపల్లి గ్రామ అధ్యక్షులు కుక్కల సుధాకర్ మాదిగ బుద్ధారం గ్రామ అధ్యక్షులు కొండేటి శ్రీను మాదిగ సూదుల ఉపేందర్ఆర్ఎంపీ డాక్టర్ ఎమ్మెస్ ఎఫ్ మండల నాయకులు జస్వంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు గుండెపోగు క్రాంతి కుమార్ మాదిగతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**కమలాపూర్, (సింగిడి):** మండలంలోని దేశరాజపల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ను ఆదివారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటంఝాన్సీ రాణి రవీందర్ ,సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార్,లు ప్రారం భించారు. మండలంలోని దేశరాజు పల్లి గ్రామాన్ని ప్రభుత్వం పైలెట్ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి 160 ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. మంజూరైన లబ్దిదా రులు ఇందిరమ్మ ఇండ్లను దాదాపు పూర్తి చేసుకున్నారని వాటిలో పూర్తయిన ఇండ్లను ప్రారంభించామని తెలిపారు. దింతో గ్రామ రూపురే ఖలేమారిపోయాయ న్నారు. పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్లలబ్దిదారులు గృహప్రవేశాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశరాజు పల్లిగ్రామం ఇప్పు డు కాంగ్రెస్ పాలనలో ప్రణవ్ బాబు చొరవతో ఇందిరమ్మపల్లిగా మారిపోయిం దన్నారు. కార్యక్రమంలోమార్కెట్ కమిటీ డైరెక్టర్లుసముద్రాల కృష్ణ ,జనగాని శివకృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి ,సముద్రాల రమేష్, రాజకుమార్,ఇజ్జిగిరి దేవేందర్, ధనాకర్,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల కోతుల సమస్యకు పరిష్కారం

### 200 కోతులను పట్టించిన సర్పంచ్ సుజాత..

**పాలేరు, (సింగిడి):** గత 15 ఏళ్ల నుంచి కోతుల తో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు ప్రస్తుత సర్పంచ్ కోతుల ను పట్టించి సమస్య కు పరిష్కారం చూపారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని సుర్దేపల్లి లో కోతుల వలన మొక్కజొన్న, చెరుకు ఇతర పంటలను ధ్వంసం చేయటం. ఇళ్లలో మామిడి చెట్లతోపాటు ఇతర తినే పండ్లు ను తెంపి వేయటం, ఇళ్లలో చొరబడి అన్నం కోసం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ గరిడేపల్లి సుజాత ఆదివారం కోతుల ను పట్టించారు. ఏపీ లోని తిరుపతి కి చెందిన కోతుల పట్టే ప్రత్యేక బృందం కోతుల వేట ను సాగించారు. ప్రత్యేకంగా చేయించిన బోను



లో కోతుల ను పట్టారు. మొత్తం 200 కోతుల ను పట్టించి. ఇల్లందు అటవీ ప్రాంతం కు తరలించారు. గ్రామంలో కోతుల సమస్య లేకుండా పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు 15 ఏళ్ల పడుతున్న ఇబ్బందిని పరిష్కారం చేసిన సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి రామారావు తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లెలమడుగులో ఉచిత మెగా వైద్య శిబిరం

ఊజలతో కిటకిటలాడిన పాఠశాల ప్రాంగణం..
మీమ్స్ హాస్పిటల్, భద్రాచలం సేవా కార్యక్రమానికి విశేష స్పందన....
ఆరోగ్యమే మహాభాగ్యం: డాక్టర్ మోహన్ రావు

**అశ్వాపురం, (సింగిడి):** అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం భద్రాచలం పట్ట ణానికి చెందిన మీమ్స్ హాస్పిటల్, భద్రా చలం ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ రావు సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరానికి ప్రజలు అధిక సం ఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ కార్య క్రమ ప్రారంభోత్సవంలో డాక్టర్ మోహన రావుతోపాటు మల్లెలమడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు, మాజీ ఎంపీపీ కొల్లుమ ల్లారెడ్డి,





మొండికుంట ఉపసర్పంచ్ శివారెడ్డి, రిటైర్డ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ కాసరబాద శ్రీనివాస్, గ్రామ పెద్దలు ఆవుల రవి, రాగం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ "ఆరోగ్యమే మహా భాగ్యం" అని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వ హిస్తున్నా మని, భవిష్యత్తులో కూడా ప్రాంతాల వారీగా



ఇలాంటి శిబిరాలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వ హించి, తగిన మందులను ఉచితంగా అందిస్తు న్నామని చెప్పారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైద్యులు సరైన సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితం

# నాగరాజుపల్లిలో రైతు మోటారు దొంగతనం

### పైప్ కోసి బావిలోని మోటారు ఎత్తుకెళ్లిన దుండగులు
### సాగు పనులు స్థంభనం, అధికారుల జోక్యం కోరిన రైతు

**నల్లబెల్లి, (సింగిడి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మామిండ్ల వీరయ్యపల్లి గ్రామానికి చెందిన రైతు గోనె రాజిరెడ్డి (తండ్రి: కేశవరెడ్డి)కు చెందిన వ్యవసాయ మోటారు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. బాధితుడికి నాగరాజుపల్లిశివారులోసాగుభూమి ఉంది ప్రతి రోజులాగే ఆదివారం తెల్లవారుజామున రైతు తన పొలానికి వెళ్లి బావిలో అమర్చిన సబ్‌మర్సి బుల్ మోటారును ఆన్ చేసి పంటలకు నీరు పారించేందుకు బావి వద్దకు వెళ్లి చూడగా మో టారు కనిపించకపోవడంతో ఆశ్చర్యానికి గుర య్యాడు. సమగ్రంగా పరిశీలించగా మోటారు కు,అనుసంధానించినపైపును కత్తిరించి, విద్యుత్‌కేబుళ్లను వేరు చేసి పూర్తిగా మోటారును ఎత్తుకెళ్లినట్టు గుర్తించాడు. రైతు ఆవేదన ఈ దొంగతనం వల్లసాగు పనులు పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతురాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశా డు. ప్రస్తుతం పంటలు నీటిపై ఆధారపడి ఉన్న



సమయంలో మోటారు లేకపోవడంతో నీరందిం చలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చు లతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ ఘటన మరింత భారమైందని తెలిపారు. కొత్త మోటారు ఏర్పాటు చేయడానికి గణనీయమైన వ్యయం అవుతుందని చెప్పారు. ఇటీవల కాలంలోమండల పరిధిలో వ్యవసాయ మోటార్లు, విద్యుత్ కేబుళ్లు, పైపులు లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు పెరుగుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. రాత్రి వేళల్లో అను మానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్లు గమనిం చినప్పటికీ తగిన గస్తీ లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు,జరుగుతున్నాయని అంటు న్నారు. పోలీసుల దర్యాప్తు,ఈ ఘటనపై బాధి తుడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సమా చారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరిస్తున్నట్లు తెలిసింది. పాత నేరస్తుల వివరాలను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అధికారుల జోక్యం అవసరం వ్యవ సాయానికి ప్రాణాధారమైన మోటార్ల దొంగ తనాలను అరికట్టేందుకు ప్రత్యేక రాత్రి గస్తీ ఏర్పాటు చేయాలని, మండలంలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నా రు. బాధిత రైతుకు తక్షణ ఆర్థిక సహాయం అందించి న్యాయం చేయాలని ఉన్నతా ధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# చేవెళ్లలో ఆటోమొబైల్ గోదాంలో అగ్నిప్రమాదం
### దాదాపు కోట్ల నష్టం





**చేవెళ్ల (సింగిడి):** ఆటోమొబైల్ గోదాంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని దాదాపు 3 కోట్లు ఆస్తి నష్టం జరిగిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదివా రం చేవెళ్ల మున్సిపల్ పట్టణ



కేంద్రంలోని శంక ర్పల్లి రోడ్డులో గల రిషిత ఆటోమొబైల్స్ అండ్ సప్లయర్ అనే గోదాంలో షార్ట్ సర్కట్ వలన మం టలు చెలరేగాయి. ఈ యొక్క గోదాంలో హీరో హోండాకు సంబంధించిన స్పేర్ పార్ట్స్ ఉన్నాయి. ఇక్కడి నుంచే రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ఆటో మొబైల్స్‌కు సప్లై చేయడం జరుగు తుంది. దాదాపు రెండు కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా. ఫైర్ ఇంజన్ తో మంటను ఆరుకుతున్నారు. రాత్రి జరిగింది కాబట్టి ఎవ్వరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

తురుమలగూడెం పంచాయతీలో

## వీధి దీపాల ఏర్పాటు

### గ్రామ ప్రజలకు ఉపశమనం: సర్పంచ్ జాను ఉపసర్పంచ్ హర్ష నాయక్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం



**అశ్వాపురం, (సింగిడి):** గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తురుమలగూడెం పంచాయతీలో ప్రధాన వీధుల్లో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేశారు. సర్పంచ్ జాను మరియు ఉపసర్పంచ్ హర్ష నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో హర్షం నింపింది. గత కొన్ని రోజులుగా గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తిస్తూ పాలకవర్గం అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. రాత్రివేళల్లో చీకటి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రధాన వీధులు, అంతర్గత రహదారుల వద్ద వీధి లైట్లను అమర్చారు. దీంతో రాత్రి సమయంలో ప్రయాణించే ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యం కలిగింది. ఈ సంద ర్భంగా సర్పంచ్ జాను మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి దశల వారీగా అభివృద్ధి పనులను కొనసాగిస్తామని చెప్పారు. ఉపసర్పంచ్ హర్ష నాయక్ కూడా గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, వార్డు సభ్యులు భూక్యా కాళిదాస్ తదితరులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. గ్రామ ప్రజలు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## దేవుని ఎర్రవల్లిలో ఉచిత మంచినీటి సరఫర



**చేవెళ్ల (సింగిడి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత శుద్ధి చేసిన మంచినీటి (ఫిల్టర్ వాటర్) సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, భూత్ అధ్యక్షులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.



## రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి



**కమలాపూర్ (సింగిడి):** మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరుయువకులు మృతిచెందినట్లు గ్రామ స్తులు, పోలీసులు తెలిపారు. వారు తెలిపినవివరాల ప్రకారం మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన బండ వినయ్, వట్టెములనాగరాజు అనే ఇద్దరు యువకులు ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళుతూఇదే మండలం లక్ష్మీపూర్ గ్రామం సమీపంలో హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారిపైవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దింతో ఇద్దరు యువకులు రోడ్డిపైపడడంతో ఇద్దరి తలలకు తీవ్ర గాయలు కాగా ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందినట్లు వారు తెలిపారు.

# తెలుగు భాషకు ఖండవల్లి ఎనలేని సేవ



తెలుగునాట తెలుగు భాష నేర్చు కోవ డానికి అవకాశాలు మృగ్యమైన కాలంలో మాతృభాషపై మమకారం తో విద్యార్థులకు తెలుగు భాష నేర్చు కునే అవకాశం కల్పించడానికి ఆచా ర్య ఖండవల్లి లక్ష్మీ రంజనం చేసిన కృషి అనన్య సామాన్యం. సానుకూల దృక్పథంతో, అంది వచ్చిన అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని, మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనాకాలం లో తెలుగు సాహిత్యానికి, చరిత్రకు ఖండవల్లి లక్ష్మీరంజనం విశేష సేవలు అందించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆచార్యుడిగా పని చేసిన ఆయన విద్యార్థుల హృదయా ల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు భాషకు ప్రముఖ స్థానం లభిం చడం వెనుక ఆయన విశేష కృషి దాగి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రథ మంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లోస్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్రరచయితల సంఘానికి 1957 లో అధ్యక్షులై అనేక గ్రంథా లనుము ద్రించారు. ఇంగ్లీషు, తెలుగు భాషల లో శరవేగంగా రాసేవారు. మద్రాసు మెయి ల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు.

ఖండవల్లి లక్ష్మీరంజనం (మార్చి 1, 1908– జూన్18, 1986) సుప్రసిద్ధ సాహిత్యవేత్త, పరిశోధకులు. ఆయన తూర్పుగోదావరిజిల్లా పెదపూడి గ్రామంలోని మాతా మహులైన కోరాడ నరసింహులు ఇంటిలో మార్చి 1,1908న జన్మించారు. సూర్యనారా యణ, సీతమ్మ తల్లిదండ్రులు. తండ్రి ఉద్యోగరీత్యా వరంగల్లుకు రావడంతో ఆయన మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలో, హనుమ కొండ లోను పూర్తయ్యాయి. తరువాత ఉన్న త విద్యకై హైదరాబాదు చేరుకుని 1924 లో నిజాంకళాశాలలో బీఏ సంస్కృతం చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యా రు. 1928లోనిజాం కళాశాలలో తెలు గు, సంస్కృతం, ప్రాచీన భారతచరి త్రలలోబి. ఎ. పట్టా పొందారు.

తరువాత సిటీ కళాశాలలో అధ్యా పకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలోఎం. ఎ. పరీక్షలో మద్రా సు ప్రెసిడెన్సీలో సర్వ ప్రథము లుగా ఉత్తీర్ణులయ్యారు. ఖండవల్లి 1936 నుంచే సాహిత్యసేవ ప్రారం భిం చారు. 'తెలుగుదుక్కి' శీర్షికతో వ్యా సాలు ప్రచురించారు. త్రివేణి లాంటి ఆంగ్ల పత్రికల్లో ఆధునిక కవిత్వం గురించి అనేక వ్యాసాలు రాశారు.

1936లోఎంఏ (తెలుగు సంస్కృ తం)లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు లెక్చరర్ గా చేరారు. రాయ ప్రోలు సుబ్బారావు పదవీ విరమణ చేశాక ఆచార్య (ప్రొఫెసర్) పీఠాన్ని అధిష్టించారు.

**ఖండవల్లికి విద్యార్థి దశ నుంచే ఆది రాజు వీరభద్రరావు లాంటి పరిశోధ కులతో, గోలకొండ పత్రికా సంపాద కులు సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజా సాహిత్య సేవకులతో, లోకనం ది నారాయణ లాంటి సాహిత్య పోషకులతో పరిచయం ఏర్పడింది.**

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరు వాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయ నంలో డిగ్రీ తరగతులు (బీఓఎల్) మొదలయ్యాయి. 1957 నుంచి ఓరి యం టల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభ మయ్యా యి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదసాదా విద్యార్థులు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కళాశాలల ఉపన్యాస కులు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశా లను స్థాపించారు. 1960లో హైదరా బాదులో వేద పాఠశాలను ప్రారంభిం చి, తాను కూడా తరగ తులు తీసుకు నేవారు. ఉస్మానియాలో ఆయన కాలంలో తెలుగుశాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యా ర్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి. హెచ్. డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది.

ఆయన రాసిన పుస్తకాల్లో ఆంధ్రుల చరిత్ర– సంస్కృతి, ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము, తెనుగుదుక్కి, లక్ష్మీరంజనం వ్యాసావళి, ఆంధ్రదేశ చరిత్ర భూగోళ సర్వస్వము మూడు సంపుటాలు, కాసె సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్రము, శ్రీనాథుని హర విలాసము (పరిష్కరణ గ్రంథాలు) ప్రసిద్ధాలు. ఆయన ఆంధ్ర మహా భారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగుశాఖ పక్షాన ప్రకటించారు.

వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారం భించి బాల బాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు.

కొమర్రాజు లక్ష్మణరావు... విజ్ఞాన సర్వ స్వం ముద్రించడంలో ఖండవల్లి విశి ష్టమైన కృషిచేశారు. ఆయన 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము' అనే చక్కని రచనచేశారు. సోదరుడు ఖండ వల్లి బాలేందు శేఖరంతో కలసి తెలు గులోను, ఇంగ్లీషులోను రచించిన 'ఆంధ్రుల చరిత్ర–సంస్కృతి' అమూల్యమైన గ్రంథం.

హైదరాబాద్‌లోని శ్రీకృష్ణదేవరాయ గాంధ్ర భాషా నిలయం కార్యదర్శిగా రెండేళ్లపాటు పనిచేశారు. పుస్తకాల సేకరణ, చందాల కోసం తెలంగాణ అంతటా పర్యటించారు. వర్ధంతు లు, జయంతులు ఎన్నో జరిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ సభ్యులు గా పనిచేసి దాని విస్తరణకు విశేష కృషి చేశారు. 'నిజాం రాష్ట్ర గ్రంథాలయ సంఘం'కార్యదర్శిగా కూడా పనిచే శారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులుగా 1964లో విశ్రాంతి తీసుకున్నాక, మరో 22 సం వత్సరాలు సాహిత్య సేవచేసి, 1986, జూన్18న హైదరాబాద్‌లో మరణిం చారు. ఆయన స్థాపించిన ఆంధ్ర ప్రాచ్యకళాశాల ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వ ప్రాచ్య కళాశా లగా అభివృద్ధి చెందింది. ఖండవల్లి శత జయంతి, కళాశాల స్వర్ణోత్స వాలు 2008లో హైదరాబాదులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను ప్రచురించారు.

**–రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
13-7-2026

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**కమలాపూర్ (సింగిడి):** విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని కాజిపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సి ఎం కప్ మండల స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కబడ్డీ మర్రిపల్లి గూడెం మొదటి స్థానం, కానిపర్తి రెండవ స్థానం, ఖో ఖో మొదటి స్థానం కమలాపూర్, రెండవ స్థానంగూడూరు లు నిలిచాయి. ఈ సందర్భంగా ఏ సి పి మాట్లాడుతూ విద్యార్థులు ఇంతటితోనే ఆగిపోకుండా జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో కూడా గెలుపొంది మండలానికి మంచి పేరుప్రతిష్టలు, వారి కుటుంబానికి కూడా మంచి పేరు తేవాలన్నారు. క్రీడలలో రాణించడం వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అదేవిధంగాప్రభుత్వ ఉద్యోగాలలో సైతం లబ్ధి పొందవచ్చని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, ప్రతిఒక్కరూ ఏదో ఒక క్రీడలో నిష్ణాతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న ప్రతిఒక్కరిని, దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి జి బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటమ్ ఝాన్సీరవీందర్, కమలాపూర్ గూడూరు సర్పంచ్‌లు పబ్బు సతీష్, బండివనజ కళాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎస్సై మధు, ఎం జె పి ప్రిన్సిపాల్ ఉరవిందర్, కవిత, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, చైతన్య, పి డికృష్ణమూర్తి, పి ఈ టి లు రాజు, కిరణ్, నాగరాజు, స్వప్న, సంగీత, విష్ణు ప్రియ, లక్ష్మి, పలు గ్రామాల క్రీడాకారులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన హర్షద్ గఫూర్



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** వనపర్తి పట్టణంలోని 3వ వార్డుకుచెందిన మైనారిటీ నాయకుడు హర్షద్ అహ్మద్, 17వ వార్డుకు చెందిన గఫూర్‌లు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నిరంజన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఈసందర్భంగా హర్షద్ అహ్మద్, గఫూర్ లు మాట్లాడుతూ సమాచార లోపంవల్ల గతంలోకాంగ్రెస్ పార్టీలో చేరామని, నేడు సొంత గూటికి చేరుకున్నందుకు సంతోషంగాఉందని చెప్పారు. నిరంజన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, గంధం బాలపీరు, జహంగీర్, గులాం ఖాదర్ ఖాన్, మక్బూల్, ఇమ్రాన్, నీలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కల్పించే గ్రామస్థాయి సమావేశం





**మధిర, (సింగిడి):** భారత వరి పరిశోధనా సంస్థ, హైదరాబాద్, ఎస్‌బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న నేరుగా విత్తిన వరి (డిఎస్ఆర్) ప్రాజెక్టు కింద, రైతులకు అవగాహన కల్పించే గ్రామస్థాయి సమావేశం ఖమ్మం జిల్లా, మధిర మండలం, మడుపల్లి, చిలుకూరు గ్రామంలో కెవికె వైరా సహకారంతో నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్‌బిఐ–డిఎస్ఆర్ ప్రాజెక్టుకు చెందిన రీసెర్చ్ అసోసియేట్ డా. ఎస్ కవి రాజు నేరుగా విత్తిన వరి సాగులో భూమి తయారీ, విత్తన మోతాదు, కలుపు నియంత్రణ, పోషకాల నిర్వహణ, నీటి యాజమాన్యం, యాంత్రికరణ ప్రాధాన్యత, ఖర్చు తగ్గించే శాస్త్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. డిఎస్ఆర్ విధానంతో సాగు వ్యయాలు తగ్గి, నీటి వినియోగం తగ్గడంతో పాటు, దిగుబడులు నిలకడగా ఉండి రైతుల నికర ఆదాయం పెరుగుతుందని ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మడుపల్లి, చిలుకూరు గ్రామాలలో ఎక్కువగా వరిని ఎక్కువగా నాటు వేసే పద్ధతిలో సాగు చేస్తున్నారని, దానివల్ల కూలీ కొరత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, ఈ వెదజల్లే పద్ధతిలో వారిని సాగు చేసుకోవడం ద్వారా రైతులకు అధిక లాభాలు రావచ్చని చెప్పారు. సిద్ధార్థ (ప్రాజెక్టు వైపి) కూడా పాల్గొని, ప్రాజెక్టు అమలు విధానం, రైతులకు అందిస్తున్న క్షేత్రస్థాయి సాంకేతిక సహాయం పై వివరించారు. ఎస్బిఐ ఫౌండేషన్ సిఎస్ఆర్ ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న శిక్షణలు, ఇన్పుట్ మద్దతుతో వరి సాగు మరింత సుస్థిరంగా మారుతుందని నిర్వాహకులు తెలిపారు.

మూగజీవుల పట్ల
## కరుణతో వ్యవహరించాలి
వరంగల్ జెడీ డా. ఎం. బాలకృష్ణ



**నర్సంపేట (సింగిడి):** వీధుల్లో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు, గేదెలు, పక్షులు వంటి మూగ జీవుల పట్ల కరుణతో వ్యవహరించాలని వరంగల్ జెడీ డా. ఎం. బాలకృష్ణ అన్నారు. జంతు సంరక్షణ పక్షోత్సవాలలో బాగంగా జంతు హింస నివారణ సంఘం వరంగల్ జిల్లా తరుపున ఖానాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పశువుల హాస్పిటల్ వరకు విద్యార్థిని, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెట ర్నరీ ఆసుపత్రి వద్ద వెటర్నరీ వైద్యాధికారి డా. శ్రీలక్ష్మి కుక్కలకు ఉచితంగా రేబీస్ టీకాలు వేశారు. ముఖ్యఅతిధిగా హజరైన వరంగల్ జెడీ డా. ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ భూమిపై అవతరించిన జీవులు ఆహారం అన్వేషణలో వాటిని అనుసరించి నేర్చుకున్న మానవుడు కాలక్ర మేణ నాగరికత అలవర్చుకుని నగరీకరణవైపు అడుగులువేసాడు. ఈ క్రమంలో మానవుడు ప్రకృతి అందులో నివసించే జంతుజాలం క్రమేణా అంత రించడానికి కారణమవుతున్నాడన్నారు కొండలు, సరస్సులు, నదులు, సముద్రాలు, అడవులు చివరికి హిమఖండాలను కూడా నాశనం చేస్తూ ప్రకృతి వైపరీత్యాలకు కారణం అవుతున్నాడు. జీవించే ఆవాసాలు కోల్పోయి వేలసంఖ్యలో జీవజాలం కనుమరుగయ్యాయన్నారు. ప్రకృతిలో జీవిస్తూ ప్రకృతిని సంరక్షించే జీవజాలం అంతరించడంతో ప్రకృతి తన సమతుల్యత కోల్పోయి అనేక వైపరిత్యాలకు దారితీస్తున్నది. మానవ తప్పిదాలకు జంతుజాలం కూడ వేగంగా తమ ఉనికిని కోల్పోతున్నాయన్నారు. భూమిపై జీవించే జీవరాశులకు హాని తలపెట్టిన నేరమవుతుందన్నారు. జీవుల సంరక్షణ లక్ష్యంగా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఖానాపురం గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ పక్షులు నివసించే ఆవాసాలైన వృక్షాలను నరకరాదని వాటికి అందుబాటులో నీటి తొట్టీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సంపేట ఏడీ డా. బీఎన్‌రెడ్డి, భాంజీపేట డా. ఎం. వింధ్య, మేడపల్లి డా. బి సురేష్, ఉప్పరపెల్లి డా. రాధిక, ఖానాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి కుమారస్వామి, ఖానాపురం పంచాయతీ కార్యదర్శి సుప్రజా, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు, వెటర్నరీ స్టాఫ్ ఎండీ. ఇసాక్, సాయి విశ్వనాథ్, మజీద్, అన్వేష్, మండల గోపాల మిత్రులు లక్ష్మీనారాయణ, నరసింహచారి, ఉపాధ్యాయులు, రైతులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలన్నింటిలో
# అత్యధిక స్థానాలు గెలుస్తాం
## రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకుపోతాం
### మధిర శాసనసభ్యుని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**మధిర, (సింగిడి):** రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ అన్నింటిలోనూ అత్యధిక స్థానాలు గెలుస్తామని, అభివృద్ధిని ముందుకు తీసుకుపోతామని, ఎమ్మెల్యేలు అందరూ మునిసిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని, నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశామని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, మా క్యాబినెట్ అంతా ఉమ్మడి కుటుంబం లాగా పనిచేస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు మా అందరి లక్ష్యం అని వివరించడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పడం జరిగింది. ప్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2017 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం అని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి దేశంలో లేరు కాబట్టి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నాకు కొన్ని సూచనలు చేశారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారు ఆ విషయాలను ముఖ్యమంత్రిని వివరించాను. ప్రజాభవన్‌లో మంత్రుల భేటీ పై కొందరు పిచ్చి భ్రమంలో ఉండి, పిచ్చి రాతలు రాస్తున్నారని, మంత్రులు డిప్యూటీ సీఎం కలవకపోతే రాసే వారితో ను, చూపించే వారితో కలుస్తారా అని ప్రశ్నించారు?

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇల్లందులపాడు సీనియర్ నేతలు



**మధిర (సింగిడి):** బుధవారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఇల్లందులపాడు సీనియర్ నేతలు చావా సత్యం, వారి అల్లుడు సూర్యదేవర శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో చేరడమైనది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెరుకూరి నాగార్జున, సామినేని రామనాథం, మిరియాల రమణ, సూర్యదేవర కోటేశ్వరరావు, డేవిడ్, కర్లపూడి వాసు, కరివేద సుధాకర్, తన్నీరు రామకృష్ణ, బి వి ఆర్, తదితరులు పాల్గొన్నారు.

మధిర మున్సిపాలిటీ పరిధిలో
## సీఎం కప్పు పోటీలు

**మధిర, (సింగిడి):** మధిర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మధిర, మడుపల్లి, అంబారుపేట, ఇల్లందులపాడు గ్రామాలకు చెందిన క్రీడాకారులకు ఈనెల 29వ తారీఖున సీఎం కప్పు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఆధార్ కార్డు జిరాక్స్ రిజిస్ట్రేషన్ ఫామ్ తో ఉదయం9 గంటలకు టివిఎం స్కూల్లో హాజరుకావలెను మధిర మున్సిపాలిటీ పరిధిలో సీఎం కప్పు పోటీలు నిర్వహించి సెలెక్ట్ అయిన క్రీడాకారులను సీఎం కప్ మధుర నియోజకవర్గస్థాయికి సెలెక్ట్ చేయబడును. మధిర మండల క్లస్టర్ స్థాయి పోటీలు ఈనెల 31 వ తారీఖున మధిర ఇండోర్ స్టేడియం నందు నిర్వహించబడు నని మధిర మున్సిపల్ కమిషనర్ మరియు మధిరమండల విద్యాశాఖ అధికారి తెలియజేయడం జరిగింది.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
## మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు



**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందించారు. అనంతరం ఇరువురు సమావేశమై, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను చర్చించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, ఏసిపి





**ఆర్మూర్, (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారుల ఆదేశాలమేరకు ఆర్మూర్ డివిజన్‌పరిధిలో నేటినుండి ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం జిల్లాఅదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశా లలో ఏర్పాటుచేసిన మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను కేంద్రాలను, బాల్కొండ నియోజక వర్గంలోని భీంగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆయా మున్సిపాలిటీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. అధి కారులు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేం ద్రాలను, ఓటర్లు ఓటు వేసే కేంద్రాలను క్షుణంగా సందర్శించి పరిశీలించారు. మున్సిపల్ ఎన్నిక లలో ఆర్‌ఓఆర్లను, ఎన్నికల అధికారులను నియ మించడం జరిగిందని, వారి పనితీరును సైతం పరిశీలించి, నామినేషన్ కేంద్రాల వద్ద, ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన వసతులను, అక్కడి వాతావరణం ను సైతం జిల్లా అదనపు కలెక్టర్, ఆర్మూర్ ఏసిపి, ఆర్మూర్ సీఐ సత్యనారాయణగౌడ్, భీంగల్ సీఐ. సత్యనారాయణలు సైతం సందర్శించి పరిశీలించారు. ఆర్మూర్ భీంగల్ మున్సిపల్‌లో నామినేషన్ దరఖా స్తుల స్వీకరణను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. మొదటిరోజు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రారం భమైన నేపథ్యంలో బోధన్‌లో, ఆర్మూర్ పట్ట ణంలో, భీంగల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన కేంద్రాలను సందర్శించి పరి శీలించడం జరిగిందన్నారు. ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, 31న స్క్రూటీ నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు ఎన్నికల నిబంధనల మేరకు ముగ్గురు లేదా ఐదుగురిని మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగు తుందన్నారు. అంతేకాకుండా నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ కేంద్రాలకు 100మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల, నామినేషన్ స్వీకరణల వద్ద, అన్ని వార్డుల వద్ద ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు ఉపయోగించుకునేలా, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా మున్సిపల్ ఎన్నికల కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బలగా లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా, స్క్రూటీల సందర్భంగా, ఓటింగ్‌రోజున, కౌంటింగ్ రోజున ప్రశాంతంగా ఓటింగ్ కౌంటింగ్ జరిగేలా ఆయా మున్సిపల్ పరిధిలోని ప్రజలు, నాయకులు అధికారులకు సహకరించాలన్నారు. ఓటర్లకు ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద, కౌంటింగ్ వద్ద ఎలాంటి ఇబ్బందులు ఓటర్లకు, అధికారులకు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. వీరివెంట అధికారులు, పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య



**మిర్యాలగూడ (సింగిడి):** అక్రమ సంబంధానికి అడ్డుగాఉన్నాడని భార్య ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన దారుణ సంఘటన మిర్యాలగూడ డివిజన్ మాడ్గులపల్లి మండలం సీత్యతండ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సీత్యతండ గ్రామపంచాయతీకి చెందిన రమావత్ రవి(32) వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రవి భార్య రమావత్ లక్ష్మి వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో విషయం తెలిసిన భర్త రవి పలుమార్లు మందలించాడు. అయినప్పటికీ భార్య ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలోనే తల్లిదండ్రుల వద్ద ఉన్న తన భార్య దగ్గరకు వెళ్లగా మంగళవారం భార్యభర్తల మధ్య గొడవ జరిగి రవి రాత్రి తిరిగి సీత్యతండకు రావడం జరిగింది. దీనిని మనసులో పెట్టుకున్న రవి భార్య లక్ష్మి తన అక్రమ సంబంధానికి ఎప్పుడు అడ్డుగానే ఉంటాడని భావనతో ప్రియుడుతో కలిసి అర్ధరాత్రి సీత్యతండ గ్రామంలోని తన నివాసంలో నిద్రిస్తున్న భర్తను ప్రియుడితో కలిసి హతమార్చింది. అనంతరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పోలీసుల ముందు లొంగిపోయింది. మృతుడి తండ్రి రమావత్ లక్ష్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి రమావత్ ప్రేమ్ కుమార్, రమావత్ రాంబాబు ఇద్దరు కుమారులు న్నారు. అక్రమ సంబంధం పెట్టుకొని ప్రియుడితో కలిసి అభంశుభం తెలియని రమావత్ రవిని దారుణంగా హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని తండ వాసులు డిమాండ్ చేశారు. మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ రాయరపు ఉమాదేవి వెంకన్న, ఉప సర్పంచ్ సైదా నాయక్, మాజీ సర్పంచ్ రమావత్ సుధాకర్, వాంకుడోతు శ్రీనునాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సల్కునూరు, వేములపల్లి, మాజీ చైర్మన్లు గడ్డం స్వరధరెడ్డి, జెరిపోతుల రాములు గౌడ్, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, సహకార సంఘం సీఈఓ ఆకిటి నరేష్, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

# వన్యప్రాణులకు ఎలాంటి హాని చేయకూడదు
## జిల్లా కలెక్టర్ కె. హరిత




**కొమురం భీం (సింగిడి):** జిల్లాలోని వన్యప్రాణులకు ఎలాంటి హాని చేయకూడదని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం జిల్లా కేం ద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, పశుసంవర్ధక శాఖల అధికారులతో వన్యప్రాణి చట్టంపై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమానికి ఎస్పీ నితికా పంత్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివి జన్ అటవీ అధికారి అప్పయ్య లతో కలిసి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్యప్రాణులకు ఎలాంటిహాని తలపెట్టకుం డా పటిష్టమైనచర్యలు తీసుకోవాలన్నారు. పశువులు, జంతువులు పశుగ్రాసం కొరకు అడవి మధ్యలోకి వెళ్లడంవలన వన్య ప్రాణుల దాడికి గురవుతున్నాయని, వాటి పశుగ్రాసం కొరకు అటవీశాఖ, గ్రామీణ అభివృద్ధి, పశు సంవర్ధకశాఖల ఆధ్వర్యంలో అటవీ భూమిలో పశుగ్రాసం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ కు విద్యుత్ తీగలను అమర్చడం ద్వారా అటవీ జంతు వులే కాకుండా రైతులు మృతి చెందిన సంద ర్భాలున్నాయని, ఈ ప్రమాదాలను నివారించాలన్నారు. జిల్లాలోని భూభాగంలో 54 శాతం అడవి విస్తరించి ఉందని, ఈ ప్రాంతాన్ని రక్షించుకోవడం బాధ్యతగా తీసు కోవాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వైల్డ్ లైఫ్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తామనీ, వన్యప్రాణి వేట, స్మగ్లింగ్ జరగ కుండాఅటవీ శాఖ, పోలీస్‌శాఖల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వన్యప్రాణి చట్టంపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, ఉద్యానవన అధికారి నదీమ్, పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ జాడే ఉత్తం, తహసిల్దార్లు, అటవీ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## జటావాత్ కమ్లి చిరస్మరణ్య



**మహేశ్వరం, (సింగిడి):** తల్లితనానికి నిలువెత్తు ప్రతీకగా గిరిజన గడ్డపై చెరిగిపోని జ్ఞాపకంగిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహత్తర మహిళ జటావాత్ కమ్లి అని మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ కొనియాడారు. బుధవారం కమ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రద్ధాంజలి సభలో వారు మాట్లాడుతూ... జటావాత్ కమ్లి జీవితం ఒక వ్యక్తిగత గాథ కాదు, గిరిజన సమాజానికి స్ఫూర్తినిచ్చే ఉద్యమ చరిత్ర అని పేర్కొన్నారు. తల్లితనం అంటే కేవలం కుటుంబ పరిమితుల్లో ముడిపడి ఉండేది కాదని, అది ఒక సంస్కృతి, ఒక త్యాగం, ఒక నిరంతర పోరాటమని తెలిపారు. అలాంటి తల్లితనానికి ప్రతిరూపంగా నిలిచిన మహిళే జటావాత్ కమ్లి అని స్పష్టం చేశారు. పల్లె గడ్డపై పుట్టి, అడవుల నడుమ పెరిగిన కమ్లి... కష్టాలను తన శక్తిగా మార్చుకుని జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కొందని గుర్తు చేశారు. ఆకలి, పేదరికం, అన్యాయం వంటి ఎన్నో సమస్యలు ఎదురైనా ఆమె ఎప్పుడూ వెనకడుగు వేయలేదని, అదే ఆమె వ్యక్తిత్వానికి అసలైన ఆభరణమని వక్తలు పేర్కొన్నారు. తన కుటుంబానికే కాదు, మొత్తం గిరిజన సమాజానికే తల్లిగా నిలిచి సేవ చేసిన అరుదైన మహిళ కమ్లి అని కొనియాడారు. పిల్లల చదువు, మహిళల గౌరవం, గిరిజనుల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిన సేవే ఆమెను ప్రత్యేకంగా నిలిపిందని తెలిపారు. ఎవరు సహాయం కోరినా "నాది కాదు... మనదే" అని స్పందించే విశాల హృదయం కమ్లి సొంతమని అన్నారు. జటావాత్ కమ్లి జీవితం ప్రతి ఒక్కరికీ ఒక పాఠమని, త్యాగం అంటే ఏమిటో, సేవ అంటే ఎలా ఉండాలో, తల్లితనం ఎంత గొప్పదో మౌనంగా బోధించిందని సభలో పాల్గొన్నవారు భావోద్వేగంగా చెప్పారు. కాలం ఎంత ముందుకు సాగినా, తరాలు మారినా జటావాత్ కమ్లి పేరు గిరిజన గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆమె చూపిన సేవా మార్గం నేటి యువతకు దిశానిర్దేశంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కమ్లి లేరు...కానీ ఆమె ఆలోచనలు, ఆశయాలు, సేవా స్ఫూర్తి మాత్రం ఎప్పటికీ మన మధ్యే ఉంటాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు, స్నేహితులు అభిమానులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబానగర్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం




**ఆర్మూర్, (సింగిడి):** ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ శ్రీరామ్ సుమలత అరవింద్ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బాబానగర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కళాశాల కరస్పాండెంట్ వెంకట కిషన్, ప్రిన్సిపల్ సురేఖ, గ్రామ వీడిసి అధ్యక్షుడు రవీందర్, గ్రామ సర్పంచ్, ప్రోగ్రాం కోఆ-ర్డినేటర్‌లు కలిసి ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీరామ్ సుమలత అరవింద, వీడీసీ అధ్యక్షుడు రవీందర్, మాట్లాడుతూ, గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేయడం చాలా అభినంద నీయమని అన్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ, వీడీసీ తరఫున ముందుండి అన్ని విధాలుగా సహాయ సహకరిస్తామని ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంజీవ్ కుమార్, మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మొదటి రోజు కళాశాల వాలంటీర్‌లు యుపిఎస్ పాఠశాలలో పెరిగిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు.

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
13-7-2026

## దస్తగిరిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం, ఎస్సీ/ఎస్టీ చట్టంపై విస్తృత అవగాహన గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ





**నల్లబెల్లి, (సింగిడి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని దస్తగిరిపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ అధ్యక్షత వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పౌరహక్కులు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం గురించి వివరంగా చర్చిస్తూ, సామాజిక వివక్ష, అన్యాయాలకు గురైన వారికి ప్రభు త్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు, సహాయ చర్యలు ఏమిటో వివరించారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పింఛన్లు, భూ సమస్యలు, విద్యుత్ సరఫరా, సాగునీటి ఇబ్బందులు వంటి అంశాలపై ప్రజలు తమ వినతులను సమర్పించారు. సంబంధిత శాఖల అధికారులు ఒక్కొక్క సమస్యపై స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శాఖల మధ్య సమన్వయంతో గ్రామాభివృద్ధి కార్యక్రమా లను వేగవంతం చేయాలని తహసీల్దార్ సూచించారు. గ్రామ సర్పంచ్ పులి రమేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు చట్టాలపై అవగాహనతో ఉండి తమ హక్కులనువినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, ఎస్ఐ లక్ష్మా రెడ్డి, ఎంపీవో రవి, ఎంఈఓ అనురాధ, ఎంఏఓ రజిత, ఏఈ (ఎలక్ట్రిసిటీ) మధుకర్, డాక్టర్ ఆచార్య, ఏపీఎం సుధాకర్, వీఏఎస్ డాక్టర్ వేణు, ఏపీఓ, ఏఈ (ఇరిగేషన్) భవాని, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పౌరహక్కుల దినోత్సవం ద్వారా గ్రామంలో చట్టపరమైన అవగాహన పెరిగిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

### రైతు భరోసా జాప్యంపై
## బీఆర్ఎస్ ఆగ్రహం
### నిధులు వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డిమాండ్



**అశ్వాపురం,(సింగిడి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. యాసంగి వరి నాట్లు పూర్తై రోజులు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా విడుదలలో జాప్యం చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం రైతుబంధు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. మొదట డిసెంబర్, తరువాత సంక్రాంతి, ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధు చెల్లింపులను వాయిదా వేస్తూ ప్రభుత్వం మాట తప్పుతోందని ఆరోపించారు. రైతుబంధు చెల్లింపులు నిలిచిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంచాయతీ ఎన్నికల సమయంలో రైతుల ఓట్ల కోసం ఒక్కసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి, అనంతరం సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనుక రైతుబంధు చెల్లించాలనే ఉద్దేశం లేదని ఆరోపించారు. రైతుబం ధును కేవలం ఎన్నికల ఎరగా ఉపయోగిస్తున్నారని రైతులు, తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, అలాగే రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### అమెర్ధ గ్రామసభలో ప్రజా సమస్యలపై
## సుదీర్ఘ చర్చ మంచినీరు
### పారిశుద్ధ్యం, బెల్ట్ షాపులపై చర్యల డిమాండ్



**అశ్వాపురం, (సింగిడి)** అశ్వాపురం మండలం పరిధిలోని అమెర్ధ గ్రామపంచాయతీలో శుక్రవారం నాడు సర్పంచ్ కోర్స కృష్ణ అధ్యక్షతన సాధారణ గ్రామసభ నిర్వహించబడింది. ఈ గ్రామసభలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ముందుగా గ్రామపంచాయతీ నివేదికను పంచాయతీ కార్యదర్శి సైదులు చదివి వినిపించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన వివరాలను గ్రామస్తులకు తెలియజేశారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న మంచినీటి సమస్య, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. గ్రామస్తులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఆసరా పెన్షన్లు, కొత్తగా నిర్మిం చుకున్న ఇళ్లకు ఇంటి పన్నుల విధింపు వంటి అంశాలపై తమ సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కొరసావారిగూడెం యువకులు గ్రామంలో బెల్ట్ షాపులు ఇష్టానుసార ధరలకు మద్యం విక్రయిస్తున్నారని, వాటిని తక్షణమే నివారించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వాటిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం అవసరమని వారు పేర్కొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కోసం స్థల పరిశీలన



**కోదాడ,(సింగిడి)** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేయటానికి శుక్రవారం స్థల పరిశీలన చేశారు. గ్రామ సర్పంచ్ లాజర్ ఉపసర్పంచ్ జగన్ రహదారి వెంట ఉన్న 300 గజాల స్థలాన్ని గ్రామపంచాయతీలో పాలకవర్గంతో సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసి ఇవ్వ నుట్లు తెలిపారు. త్వరగా తీర్మానం అందజేస్తే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పనులు ప్రారంభమయ్యేలా చూస్తామనిమండల వైద్యాధికారి ఫిరోజ్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారి ఉపేందర్, ఏఎన్ఎం పద్మావతి, మాజీ సర్పంచ్ రఘు ,వీరయ్య గౌడ్ ,మురళి, ఆరోగ్య సిబ్బంది స్వాతీ ,ముత్యాల రాణి ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

-ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి.
-మొయినాబాద్ మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం.







**చేవెళ్ల (సింగిడి)** పట్టణ గ్రామీణ ప్రాంతాలు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ళ నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్, మున్సిపల్ చైర్ పర్సన్ సోనియా, వైస్ చైర్మన్ రాజు, అన్ని పార్టీల కౌన్సిలర్స్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు నర్సింహారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీం భరత్ మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనితా రెడ్డి, మాజీ జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ లు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యమవుతుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని, గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి కొంటూ పడిందని, అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కూర్చున్న రెండు సంవత్సరాల, ఇల్లు లేని నిరుపేదలకు, ఇందిరమ్మ 500 వంట గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం రేషన్ కార్డు, సన్నం బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. నాటికి నేటికి పేదలకు అండ దండ కాంగ్రెస్ ప్రభుత్వమేనని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ కుమార్ యాదవ్ , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , షాబాద్ దర్శన్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి సత్య నారాయణ , చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మొయినాబాద్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాంపల్లి చౌరస్తా వద్ద చిన్నారి న్యాయం కోసం నిరశన
**నేరస్తులకు కఠిన శిక్షపడే వరకు మా పోరాటం ఆగదు**




**కీసర, (సింగిడి)** కీసర, నాగారం డివిజన్, రాంపల్లి చౌరస్తా వద్ద అన్నం రాజు రజక సేవా సంఘం నాగారం డివిజన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో రజక సంఘం కుటుంబం పై జరిగిన దాడిలో రెండు నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు, నేరస్తులకు కఠిన శిక్ష పడే వరకు ఈ నిరసన పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నం రాజు రజక సేవా సంఘం కార్యకర్తలు, నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ వేడుకల్లో విద్యార్థులకు భరోసా
### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి






**నల్లబెల్లి, (సింగిడి)** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ విద్య జీవితంలో మార్గదర్శక శక్తి అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యలో వెనుకబడకూడదని, అవసరమైనప్పుడు ఆర్థికంగా తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

విద్యతోనే సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమ వుతుందని, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మలి దశ ఉద్యమం ప్రారంభమైన సంవత్సరం పాఠశాల స్థాపన సంవత్సరం ఒకటేనని పేర్కొంటూ, ఆ కాలంలో జరిగిన సంఘటనలను విద్యార్థులకు వివరించారు. తెలంగాణ సాధనలో ప్రజల పోరాటస్ఫూర్తి, యువ త పాత్ర గురించి చెప్పి, లక్ష్యసాధనకు అంకిత భావం ఎంత ముఖ్యమో తెలియజేశారు. తన విద్యాభ్యాసం, ప్రజా జీవన ప్రయాణాన్ని కూడా పంచుకుంటూ కష్టపడితే విజయమే ఫలితమని అన్నారు. పాఠశాల యాజమాన్యం గత 25 సంవత్సరాలుగా అందిస్తున్న విద్యా సేవలను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోనాణ్యమైన విద్య అందించడం గొప్ప విషయమని కొనియాడారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, భారత రాష్ట్ర సమితి గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## పంచాయతీరాజ్ చట్టంపై వార్డు సభ్యులకు ద్విదశల శిక్షణ విజయవంతం
### సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎంపీడీవో ముత్యాలరావు





**అశ్వాపురం, (సింగిడి)** అశ్వాపురం మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది. తెలంగాణ పంచాయతీ రాజ్ యాక్ట్, 2018 పై వార్డు సభ్యులకు రెండు విడతల వారీగా ఎంపీడీవో సమగ్ర అవగాహన కల్పించారు. పంచాయతీరాజ్ చట్టంలోని అధికారాలు, బాధ్య తలు, గ్రామ సభల నిర్వహణ, నిధుల వినియోగం, పారదర్శకత వంటి ముఖ్య అంశాలపై వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా రెండవ బ్యాచ్‌కు చెందిన వార్డు సభ్యులకు ఎండీవో చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని అధికా రులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, చట్టబద్ధంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యు.డి.సి పద్మా వతి, సంబంధిత శాఖల అధికారులు, మండల సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శిక్షణ ద్వారా తమ హక్కులు, బాధ్యతలపై స్పష్టత ఏర్పడిందని, గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని సభ్యులు హామీ ఇచ్చారు.



### ఎంపీడీవో సమక్షంలో బదిలీపై వెళ్తున్న
## పంచాయతీ కార్యదర్శులకు వీడ్కోలు సన్మానం

**అశ్వాపురం, (సింగిడి)**అశ్వాపురం మండలంలో నాలుగేళ్లుగా గ్రామపంచాయతీలకు సేవలు అందిం చిన అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి డి. మల్లేశం, మొండికుంట గ్రామపం చాయతీ కార్యదర్శి ఏ. ప్రవీణ్ 317 జీఓ ప్రకారం బదిలీపై తమ స్వస్థల జిల్లాలకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో ఎంపీడీవో ముత్యాలరావు, యూడీసీ పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది సమక్షంలో వారికి ఘన సన్మా నం నిర్వహించారు. మండలంలోని గ్రామాల అభి వృద్ధి, పరిపాలనలో వారు చూపిన కృషిని అధికా రులు ప్రశంసించారు. సేవా కాలంలో ప్రజల సమ స్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేశారని, ప్రభు త్వ పథకాల అమలులో సమర్థంగా వ్యవహరించా రని పేర్కొన్నారు. వారి భవిష్యత్ సేవలు మరింత సఫలీకృతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

### దేవునిఎర్రవల్లి వార్డులో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్..

**చేవెళ్ళ (సింగిడి)** చేవెళ్ల మున్సిపల్ పరిధి దేవునిఎర్రవల్లి 3వ వార్డులో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ కరికె మీనాక్షిసత్యనారాయణ సొంత నిధులతో శుక్రవారం పాత బోరుకు మరమ్మతులు చేయించి స్విచ్ ఆన్ చేసి నీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కౌన్సిలర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్ర మంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



### కౌకూర్‌లో క్యాబ్ డ్రైవర్ అదృశ్యం
**పీఎస్ లో ఫిర్యాదు చేసిన తండ్రి.**



**జవహర్‌నగర్, (సింగిడి)**క్యాబ్ డ్రైవర్ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్లో తోట సాంబమూర్తి, కుమారుడు తోట హరీష్ కుటుంబం కౌకూరు పరిధిలోని భరత్ నగర్ లో నివాసం ఉంటున్నారు. హరీష్ కుమార్ (25) క్యాబ్ డ్రైవర్ గా జీవనోపాధి పొందుతున్నాడు. ఈనెల 26వ తేదీన హరీష్ కుమార్ ఉదయం 9 గంటలకు తన కారును తీసుకొని ఇంటి నుండి బయటకి బయలుదేరి వెళ్లి మధ్యాహ్నం 12:30 గంటలకు తన తండ్రి తో ఫోన్లో మాట్లాడిన తర్వాత సాయంత్రం తిరిగి ఇంటికి రాలేదు. ఈ మేరకు అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## లక్కవరంలో ఏఎల్ఎంఎస్సీ నూతన కమిటీ ఎన్నిక

**కోదాడ, (సింగిడి)** అనంతగిరి మండలం లక్కవరం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో శు క్రవారం నూతన ఆరోగ్య లక్ష్మీ కమిటీ ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి చైర్మన్ గా,11 మంది సభ్యులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు నాణ్యమైనవి అందజేయాలని, బాలింతలకు సరి అయిన భోజనాన్ని అందించాలని సూచించారు.



### డ్రైవర్లకు కంటి పరీక్షలు
## చేయించిన ఎస్సై దివ్య



**భీమదేవరపల్లి (సింగిడి)**తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి సూచనల మేరకు, వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల ప్రకారం, హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ దివ్య గొల్లిపెల్లి రహదారి భద్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రత కోసం ప్రవేశపెట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం రెండో విడతలో ఐదవ రోజు కార్యక్రమంగా, వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతకు సంబంధించిన సూచనలు తెలియజేశారు. అనంతరం వారిని ముల్కనూర్‌లోని శరత్ మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా కంటి పరీక్షలు చేయించారు. డ్రైవర్లకు కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, స్పష్టమైన చూపుతో వాహనం నడిపితే ప్రమాదాలను తగ్గించవచ్చని పోలీసులు వివరించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొని పోలీసుల చర్యను అభినందించారు.

### బ్రహ్మ ముహూర్తాన
## నగర సంకీర్తన.

-సమాజంలో ఆధ్యాత్మిక పురోగతిని పెంపొందించుకోవడానికి సంకీర్తన ఊరేగింపు.



**చేవెళ్ల (సింగిడి):** ప్రజలకు ఆధ్యాత్మిక పురోగతి సమాజంలో భక్తిని పెంపొందించడానికి, బ్రహ్మ ముహూర్తాన భగవంతుని నామస్మరణలతో నగర సంకీర్తన (ఊరేగింపు) నిర్వహిస్తున్నామని భక్తులు అత్తెల్లి అనంతరెడ్డి, నరోత్తం రెడ్డి బోజిరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, శుద్ధ ఏకాదశి నగర సంకీర్తన భాగంగా ప్రతినెల తెల్లవారుజా మున భక్తులు, గుంపులుగా ఉదయం 5:30 గంటలకు చేవెళ్ల పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి పురవీ ధుల లో తిరుగుతూ వాయిద్యాలతో, నామస్మరణతో పవి త్రమైన కీర్తనలు పాడుతూ నగర వీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూ, మళ్ళీ ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకుంటామని అన్నారు. ఏకాదశి రోజున చేసే ఈ సంకీర్తన ఆధ్యాత్మిక పరివర్తనకు, మనశ్శాంతికి, పాప విముక్తికి దోహదప డుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో భక్తులు, గవ్వల మల్లేష్ రమణ రెడ్డి శేఖర్ రెడ్డి పాగా వెంకటేష్ మధుకర్ రెడ్డి పాలగుట్ట బాలయ్య చాకలి శ్రీనివాస్ అవుసుల దామోదర్ గ్రామస్తులు,పెద్దలు పాల్గొన్నారు.

### కాలనీవాసుల ఫిర్యాదుకు స్పందించిన చైర్పర్సన్.. పాడైన రహదారికి మరమ్మతులు

**అమరచింత, (సింగిడి)** మున్సిపాలిటీ కేం ద్రంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో మిషన్ భగీరథ పైపుల వల్ల సిసి రహదారి గుంతల మయమైంది. కాలనీవాసులు ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణరవి యాదవ్ వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ స్పందించారు. శుక్రవారం కాలనీలో సిమెంటు కంకరతో గుంతలను మూసి వేశారు. కొనసాగుతున్న పనినిపరిశీలించారు. సమస్యను వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టిన చైర్పర్సన్‌వైస్ చైర్మన్ లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను పరిష్క రించడంపట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జింకరవి, ఎస్ఎం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

### టిప్పర్ లారీ క్యాబిన్లో మంటలు తప్పిన ప్రమాదం.

**చేవెళ్ల (సింగిడి)** గ్రావెల్ లోడుతో వస్తున్న టిప్పర్ లారీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన షాబాద్ పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం దాదాపు 11:50 సమయంలో షాద్ నగర్ నుండి షాబాద్ వైపు కు గ్రావెల్ లోడ్ తో ఒక లారీ వెళుతుండగా, లారీ అంతరం గేట్ దగ్గరకు చేరుకోగానే అకస్మాత్తుగా ఇంజిన్ లో మంటలు చెలరేంగాయి, వెంటనే డ్రైవర్ లారీని రోడ్డు పక్కన ఆపి వాహనం నుండి దిగిపోయాడు. అగ్నిమాపక దళం వచ్చి మంటలను అదుపు చేసింది, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

సినిమా సింగిడి
Cinma Singidi

సోమవారం
13-7-2026

singidinews@gmail.com

సూర్య బర్త్ డే కానుకగా
# 'విశ్వనాథ్ అండ్ సన్స్'
ఫ్యాన్స్‌కు అదిరిపోయే ట్రీట్



కోలీవుడ్ స్టార్ సూర్య హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో రాబోతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'విశ్వనాథ్ అండ్ సన్స్'. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఆగస్టు 14న థియేటర్స్ లోకి రాబోతుంది. ఈనేపథ్యంలో.. ఇటీవల విడుదలైన ఫస్ట్ పాట ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. సూర్య అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న రెండో పాటకు సంబంధించిన ఓ క్రేజీ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో సూర్య స్వయంగా పాడిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సెకండ్ సింగిల్‌ను ఆయన పుట్టినరోజు సందర్భంగా జూలై 23న విడుదల చేసి, ఫ్యాన్స్‌కు గ్రేట్ బర్త్‌డే ట్రీట్ ఇవ్వాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. ఈ పాటకు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్‌కుమార్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా, కెన్ కరుణాస్ లిరిక్స్ రాశారు. హీరో సూర్య తనదైన శైలిలో పాడిన ఈ క్రేజీ సాంగ్ సినిమా మొత్తానికే హైలైట్‌గా నిలవబోతుందని టాక్. ఇక ఈ సినిమాలో సూర్య సరసన యంగ్ బ్యూటీ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ నటి రవీనా టాండన్, సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు


# ఆ కథలకే ప్రాధాన్యం ఇస్తా..

## నాగదుర్గ ఆసక్తికర కామెంట్స్

తన అద్భుతమైన ఎనర్జిటిక్ మాస్ స్టెప్పులతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సాధించి, డిజిటల్ ప్లాట్‌ఫామ్ పై కొత్త ఊపు తీసుకొచ్చిన ఫేమస్ ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ. రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన నాగదుర్గ.. వెండితెర పై కనిపించేందుకు సిద్ధమయ్యారు.

బలగం ఫేమ్ ప్రియదర్శి హీరోగా నటిస్తున్న ఇదుపు కాయితం సినిమాతో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నారు. శ్రీలత అనే తెలంగాణ గ్రామీణ యువతి పాత్రలో కనిపించబోతున్నారు. అలాగే తమిళంలో 'లవ్ ఓ లవ్' చిత్రంతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. వరుసగా సినిమా అవకాశాలు వస్తుండటంతో, నాగదుర్గ ఇకపై ఫోక్ సాంగ్స్‌కు పూర్తిగా దూరం కాబోతున్నారని, కేవలం చిత్రాలపైనే దృష్టి పెట్టబోతున్నారనే పుకార్లు సోషల్ మీడియాలో జోరుగా షికారు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఫోక్ సాంగ్స్ మాత్రమే తన అసలైన గుర్తింపు అని నాగదుర్గ స్పష్టం చేశారు.

ఫోక్ సాంగ్స్ వల్లే తనకు ఈ రోజు ఇంతటి ఆదరణ, గుర్తింపు లభించాయని చెప్పారు. ఇక పాటలకు దూరం కావడం అనే వార్తలపై మాట్లాడుతూ.. తాను ఏదో ప్రమోషన్ల కోసం ఫోక్ సాంగ్స్ చేయడం లేదని అన్నారు. తాను ఇండస్ట్రీకి వచ్చిన దారి అదేనని, ఈ స్థాయికి తీసుకొచ్చిన జానపద వేదికను తాను జీవితంలో మర్చిపోలేనని ఎమోషనల్ అయ్యారు. అందుకే హీరోయిన్ అయినప్పటికీ, భవిష్యత్తులో అవకాశం దొరికినప్పుడల్లా మంచి ఫోక్ సాంగ్స్ చేస్తూనే ఉంటానని క్లారిటీ ఇచ్చారు. అలాగే సినిమాల్లో తన పాత్రల ఎంపిక గురించి కూడా నాగదుర్గ సంచలన వ్యాఖ్యలు చేశారు. మూవీస్‌లో కేవలం పాటల కోసం మాత్రమే తనను హీరోయిన్‌గా పెట్టి, డ్యాన్స్ చేయించి పంపించేసే గ్లామర్ పాత్రలు తాను చేయనని, అలాంటివి తనకు అస్సలు నచ్చవని తేల్చి చెప్పారు. కథలో హీరోయిన్ పాత్రకు బలమైన ప్రాధాన్యత ఉండాలని, ఒక నటిగా తనలోని నటనను, ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉన్న పాత్రలనే ఎంచుకుంటానని అన్నారు. థియేటర్ల నుంచి బయటకు వచ్చాక కూడా ప్రేక్షకులు తన నటనను గుర్తుంచుకునేలా ఉండే కథలకే తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని నాగదుర్గ స్పష్టం చేశారు.



Nagadurga

ఓటీటీలోకి రాబోతున్న
# 'మా ఇంటి బంగారం'..
స్ట్రీమింగ్ తేదీ ఖరారు

టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత చాలా కాలం తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను ఎంతగానో అలరించి, ఏకంగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. ఈ సినిమా సాధించిన ఘన విజయంతో సమంత ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.
టాలెంటెడ్ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వంలో వచ్చిన ఈ పక్కా ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా విపరీతంగా ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఈ సినిమా హక్కులను ప్రముఖ సంస్థ జియో హాట్‌స్టార్ సొంతం చేసుకోగా.. జూలై 17 నుంచి స్ట్రీమింగ్ అందుబాటులోకి రాబోతున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. "ఒక్కొక్కడిని కొడతాం చూడు ప్రేమతో అబ్బా" అనే ఈ మాస్ అండ్ ఫన్నీ డైలాగ్ నెటిజన్లను, సమంత అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.





Disha Patani

ఆస్కార్ విన్నర్ డైరెక్షన్‌లో
# దిశా పటానీ..
హాలీవుడ్ ఎంట్రీపై ఆసక్తికర కామెంట్స్

బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ గ్లామర్, యాక్షన్, డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్‌ను రాబట్టుకున్నారు. ఇటీవల 'వెల్‌కమ్ టు ది జంగిల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె భారీ విజయాన్ని అందుకున్నారు. దీంతో ఫుల్ జోష్‌లో ఉన్న దిశా హాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో రాబోతున్న 'హాలీగార్డ్స్ సాగా:ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' చిత్రంతో హాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఈ భారీ చిత్రంలో కెవిన్ స్పేసీతో పాటు డాల్ఫ్ లండ్‌గ్రెన్, టైరెస్ గిబ్సన్, బ్రియానా హిల్డెబ్రాండ్, ఎరిక్ రాబర్ట్స్ వంటి అంతర్జాతీయ నటీనటులు కీలక పాత్రలో కనిపించబోతున్నారు. అతీంద్రియ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీని ఆస్కార్ విన్నర్ స్పేసీ తెరకెక్కిస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దిశా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "హాలీవుడ్‌లో ఆడిషన్స్ ప్రక్రియ చాలా పక్కాగా, పద్ధతిగా ఉంటుంది. మనం ఏ ఏజెన్సీతో కాంట్రాక్ట్ సైన్ చేశాం అనేదానిపై కూడా మనకు వచ్చే అవకాశాలు ఆధారపడి ఉంటాయి. అక్కడ ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను నిరూపించుకోవడం తప్పనిసరి.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737